
# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, జూన్ 7, 2025 | సంపుటి - 20 | సంచిక 248 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


# ఆర్బీఐ సంచలన నిర్ణయం



## కీలక వడ్డీరేట్లు మరోమారు తగ్గింపు

**రెపోరేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గింపు**

**గృహ,వాహన రుణాలపై తగ్గనున్న వడ్డీలు..ఇఎంఐలు**

ముంబై : ఆర్బీఐ సంచలన నిర్ణయం తీసుకుంది. వరుసగా మూడోసారి వడ్డీరేట్లను తగ్గించింది. రెపోరేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. దీనివల్ల రెపో రేటు 6 శాతం నుంచి 5.50 శాతానికి దిగొచ్చింది. ఆర్బీఐ తీసుకున్న నిర్ణయంతో గృహ రుణాల వడ్డీరేట్లు 7.5 శాతం తగ్గనున్నాయి. అలాగే బ్యాంకు ఈఎంఐలు తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.దేశ ఆర్థిక వృద్ధిని పెంపొందించడం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. మిగతా 2లో

# నైపుణ్యాలను అందించడంలో





- **గడచిన ఏడాది కాలంలో 4,100 మందికి ఉద్యోగాలు**
- **ఈ ఏడాది భారీ లక్ష్యం నిర్ధేశించుకోవాలి**
- **ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

హైదరాబాద్ :

ఈ విద్యా సంవత్సరంలో కనీసం 6 వేల మంది నిరుద్యోగులకు ఆధునాతన సాంకేతిక శిక్షణ అందించి ప్లేస్ మెంట్స్ కల్పించేలా భారీ లక్ష్యం నిర్దేశించుకోవాలని తెలంగాణా అకాడెమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి (టాస్క్) అధికారులను ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. శుక్రవారం నాడు ఆయన 'టాస్క్' చేపడు తున్న కార్యక్రమాలపై సచివాల యంలో సమీక్ష నిర్వహించారు. గడచిన ఏడాది కాలంలో 4100 మంది ఉద్యోగాలు పొందడంలో టాస్క్ క్రియాశీలకంగా వ్యవహరించడం పట్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేసారు. నిరుద్యోగులకు, విద్యార్థులకు నైపుణ్యాలను అందించడంలో టాస్క్ గణనీయమైన పురోగతి సాధించిందని ఆయన తెలిపారు. ఇండస్ట్రీ అవసరాలకు తగిన విధంగా ఆయా స్కిల్స్ లో శిక్షణ అందించి ఉద్యోగాలు పొందడంలో సాయం చేస్తోందని చెప్పారు. గడచిన ఏడాది కాలంలో టాస్క్ సంస్థ రికార్డు స్థాయిలో 1,37,677 మంది విద్యార్థులు, 2791 మంది ఫ్యాకల్టీ సభ్యులకు వివిధ సాంకేతిక, నైపుణ్య అంశాల్లో శిక్షణ అందించిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు.

మిగతా 2లో



## చీనాబ్ రైల్వే వంతెనకు పచ్చజెండా

రైలు బోగీలో ప్రయాణించిన మోడీ తదితరులు

ఈఫిల్ టవర్‌కన్నా ఎత్తయిన వంతెనగా ప్రసిద్ధి

శ్రీనగర్-వైష్ణోదేవి మధ్య నేటి నుంచి రాకపోకలు

**ప్రపంచంలోనే ఎత్తైన చినాబ్ రైల్వే వంతెనను ప్రధాని మోడీ అట్టహాసంగా ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ తరవాత తొలిసారిగా ప్రధాని మోడీ కాశ్మీర్‌కు వెళ్లారు.శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జమ్ము కశ్మీర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ కేంద్రం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి చీనాబ్ రైలు వంతెనను ప్రధాని ప్రారంభించారు.**

శ్రీనగర్ : జెండా ఊపి రైల్వే వంతెనపై రాకపోకలను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైల్వే బ్రిడ్జిపై పరుగులు తీసిన కోచ్‌లో ప్రధాని ప్రయాణించారు. ఆయన వెంట కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా కూడా ఉన్నారు. భారత దేశం మరో అద్భుత కట్టడానికి కేరాఫ్ అడ్రస్ గా మారింది. చీనాబ్ నదిపై ప్రపంచం లోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరిగింది. చీనాబ్ రైల్వే బ్రిడ్జిగా పిలువబడుతున్న ఈ బ్రిడ్జి శుక్రవారం ఉదయం ప్రారంభం అయింది. భారత ప్రధాని ప్రారంభించారు. అనంతరం ఉదమ్ పూర్.. శ్రీనగర్.. బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు..ఈ చినాబ్ రైల్వే వంతెన ఈఫిల్ టవర్ కంటే ఎత్తుగా ఉంటుంది. మిగతా 2లో

## కాళేశ్వరం నిర్ణయం మొత్తం కెసిఆర్‌దే

జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణలో ఈటెల వెల్లడి

**కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలి**
**తాత్సారం చేస్తే వదిలే ప్రసకక్తి లేదు**
**కంఠంపై తుపాకి పెట్టినా నిజాలే చెబుతా**
**తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టుకు మహారాష్ట్ర ఒప్పుకోలే**
**కేబినేట్ ఆమోదం తరవాత త్రీమెన్ కమిటీ వేశారు**



హైదరాబాద్ : కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలని.. రిపోర్ట్ విషయంలో తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. కాళేశ్వరం విచారణ అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. కంఠంపై తుపాకీ పెట్టినా ఈటెల నిజమే మాట్లాడుతారని స్పష్టం చేశారు. ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు డిజైన్లు, నిర్మాణంతో సంబంధం ఉందా అని కమిషన్ అడిగిందని.. 2లో

## ఇక పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇండ్లు

**పేదలు ఉన్న చోటే జి+3 పద్ధతిలో ఇండ్ల నిర్మాణం**

**గిరిజనులకు ప్రత్యేకంగా 22 వేల ఇండ్లు**

**పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



హైదరాబాద్ :

పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ గ్రామీణ ప్రాంతాలలో ఒక కొలిక్కి తీసుకువచ్చిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాలలో కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై దృష్టి సారించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ పట్టణాల్లోని మురికి వాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడుతున్నారని ముఖ్యంగా హైదరాబాద్ కు దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. 2లో



### ఎన్నో ప్రతేకతలు ఉన్న చీనాబ్ రైలు వంతెన

**విపరీతమైన గాలులు..భకంపాలను తట్టుకునేలా నిర్మాణం**

**భారత్ సహా అనేక విదేశీ కంపెనీల కలయికతో బ్రిడ్జి పూర్తి**

**ఈఫిల్ టవర్ కన్నా, కుతుబు మినార్‌కన్నా అత్యంత ఎత్తు**

శ్రీనగర్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నాడు జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించిన సందర్భంగా ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు మార్గాన్ని ప్రారంభించారు. ఇది ఎన్నో ప్రత్యేకతలను సంతరించుకుంది. 2లో

## జీ7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం


**కెనడా ప్రధాని మార్క్ కార్నే మోడీకి ఫోన్**

**కలసి పనిచేద్దామని ఇరు దేశాల నేతలనిర్ణయం**



2

## నీట్- 2025 ఎంట్రన్స్ టెస్ట్ వాయిదా



2

**ఆగస్టు 3న నిర్వహించనున్న ఎన్‌బీఈ**

**వాయిదాను అంగీకరించిన సుప్రీం కోర్టు**

న్యూఢిల్లీ : నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ నీట్- 2025 పరీక్షను వాయిదా వేయాలన్న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అభ్యర్థనకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆమోదం తెలిపింది. జూన్ 15వ తేదీన జరగాల్సిన పరీక్షను ఆగస్టు 3వ తేదీన నిర్వహించేందుకు అనుమతి ఇచ్చింది.

# బిఆర్ఎస్ కాదు.. డిఆర్ఎస్

## అదో దెయ్యాల రాజ్యసమితి

**కవిత వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం**

**ఫామ్ హౌజ్‌లో నిద్రపోతున్న దెయ్యాల నేత**

**యాదగిరిగుట్ట పర్యటనలో సిఎం రేవంత్ విమర్శలు**



భువనగిరి : పదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయిన ఘనత బిఆర్ఎస్‌దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట వద్ద అపచారానికి మూల్యం చెల్లించుకున్నారు. పాపాలు చేసినందునే మీ పరిస్థితి ఆ విధంగా మారింది. తమ పార్టీలో దెయ్యాలు చేరాయని ఆ పార్టీ నాయకురాలే చెప్పారు. జవాబివ్వలేక దెయ్యాల నేత ఫాంహౌస్‌లో నిద్రపోతున్నారు. బీఆర్ఎస్ కాదు.. డీఆర్ఎస్.. దెయ్యాల రాజ్యసమితి. కొరివి దెయ్యాలను తరిమికొట్టే బాధ్యత నేను తీసుకుంటా. అందుకు కార్యకర్తల సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. బంగారు తెలంగాణ ముసుగులో పదేళ్లు దోచుకున్న వాళ్లా నన్ను ప్రశ్నించేది. వాసాలమర్రి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఇళ్లన్నీ కూలగొట్టారు. ఆ తర్వాత కేసీఆర్ ఆ గ్రామాన్ని పట్టించు కోలేదు. పదేళ్లు దోచుకొని రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చారు. రూ.8లక్షల కోట్లు- అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీశారు. మిగతా 2లో



## రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసు

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు సుప్రీం నోటీసులు**

న్యూఢిల్లీ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ చేసిన రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసులో సుప్రీం నోటీసులిచ్చింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీశ్ చంద్రశర్మతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను విచారించింది. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందంటూ కేటీఆర్ గతంలో ఆరోపణలు చేశారు. దీంతో కేటీఆర్ చేసిన ఆరోపణలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ మిగతా 2లో

# ఇక పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇండ్లు

హైదరాబాద్ కు దూరంగా గతంలో 42 వేల ఇండ్లను నిర్మించగా సుమారు 19 వేల మంది మాత్రమే అక్కడికి వెళ్లారు. ఇటీవల క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలన జరుపగా కేవలం 13 వేల మంది మాత్రమే ఆ నివాసాలలో ఉంటున్నట్లు తేలిందన్నారు. ఈ అంశాల న్నింటినీ పరిగణనలోకి తీసుకొని పట్టణ ప్రాంతాలలో ప్రధానంగా హైదరాబాద్ నగరంలోని మురికి వాడల్లో పేదలు ఉన్నచోటే జి౦3 పద్ధతిలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా తొలివిడతలో హైదరాబాద్‌లో 16 మురికివాడలను గుర్తించామని. అలాగే వరంగల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ కరీంనగర్ తదితర పట్టణాలలో కూడా ఇదే విధానాన్ని అమలు చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ఏండ్ల తరబడి నిలువ నీడలేక, తలదాచుకోవడానికి గూడు లేని చెంచులకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి సూచన మేరకు భద్రాచలం, ఉట్నూరు, ఏటూరునాగారం, మున్ననూరు నాలుగు ఐటిడిఎ పరిధిలోగల చెంచు, కొలం, తోటి, కొండరెడ్లకు 13,266 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని అలాగే రాష్ట్రంలోని 16 ఎస్టీ నియోజకవర్గాలకు ఇప్పటికే 8,750 ఇండ్లు మంజూరు చేశామని దీనితో కలిపి గిరిజనులకు ఇంతవరకు 22,016 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఇండ్లకు తక్షణమే లబ్ధిదారులను గుర్తించి ఇండ్ల నిర్మాణ ప్రక్రియను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణంలో మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఇండ్ల నిర్మాణం జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా పేదవాళ్ల ఇంటికోసం ఐదు లక్షల రూపాయిలు ఖర్చు చేయడం లేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని , దీనికి అనుగుణంగా అధికార యంత్రాంగం పనిచేయాలని అన్నారు.

# కాళేశ్వరం నిర్ణయం మొత్తం కెసిఆర్‌దే

తనకేం సంబంధం లేదని చెప్పానన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్‌పై అధికారం ఉండేదా అని అడగ్గా.. తనకు ఎలాంటి అధికారం లేదని చెప్పినట్లు తెలిపారు. కాళేశ్వరం నిర్మాణం క్వాలిటీ- గురించి ఇంజనీర్లు చూసుకోవాలని.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరీష్ నాయకత్వంలో కేబినెట్ సబ్ కమిటీ వేశారన్నారు. మంత్రివర్గ ఉపసంఘం, సీడబ్ల్యూసీ రిపోర్ట్ ఆర్థిక శాఖ ముందు పెట్టారని తెలిపారు. నిజాయితీగా ఉండాలని కోరే పార్టీ బీజేపీ అని ఎంపీ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు సృష్టికర్త కేసీఆర్ అని ఆయనే చెప్పుకున్నారని.. ప్రాజెక్టు కట్టాలనే ఆలోచన ఆనాటి ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాళేశ్వరంపై నిర్ణయం తీసుకుంది కేసీఆర్ అని.. అప్పుడు ఆయనే బాస్ అన్నారు. 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ పార్టీలో ఉన్నా విలువలతో ఉన్నట్లు తెలిపారు. తెలంగాణలో మొట్టమొదటి ఆర్థిక మంత్రిగా పనిచేశానన్నారు. తెలంగాణ సాధించుకుంది నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసమని చెప్పారు. 2006లో తుమ్మిడిహట్టి రూ.16 వేలు ఉంటే 2015లో రూ.38 వేల కోట్లకు పెరిగిందన్నారు. తుమ్మిడిహట్టి దగ్గర కట్టాలని అనుకున్నా మహారాష్ట్ర ఒప్పుకోలేదన్నారు. మొదట రూ.63వేల కోట్ల అంచనాతో ప్రారంభం అయితే.. రైతుల డిమాండ్ మేరకు రూ.82 వేల కోట్లకు పోయిందన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏ పర్పస్ కోసం పెట్టారని కమిషన్ ప్రశ్నిస్తే.. కాళేశ్వరం కార్పొరేషన్‌కు ఫైనాన్స్ శాఖకు సంబంధం లేదని చెప్పినట్లు తెలిపారు. 'మా బతుకులో నిబద్ధతతో ఉంది... నా గొంతుపై తుపాకీ పెట్టినా నిజాలే మాట్లాడతా. ఎవరు పిలిచినా ఎక్కడైనా నిజాలే చెప్తా. కొందరు బట్టకాల్చి మీదేస్తే నాకేమీ కాదు' అని అన్నారు. మూడు బ్యారేజీలు రూ.10వేల కోట్ల లోపే అని చెప్పారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను త్వరగా బయటపెట్టాలని.. నిజమైన దోషులు ఎవరో ప్రభుత్వం తేల్చాలని రాజేందర్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. శుక్రవారం బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓపెన్ కోర్టులో ఈటెలతో అంతా నిజమే చెప్తానని కమిషన్ ప్రమాణం చేయించింది. అనంతరం కమిషన్ ప్రశ్నలు సంధించింది. కమిషన్ ముందు 113వ సాక్షిగా మాజీ మంత్రి హాజరయ్యారు. దాదాపు 40 నిమిషాల పాటు- విచారణ సాగింది. బ్యారేజీల నిర్మాణం, కాలేశ్వరం కార్పొరేషన్, డీపీఆర్‌పై మొత్తం 19 ప్రశ్నలను కమిషన్ సంధించింది. కేబినెట్ నిర్ణయం తీసుకున్న తర్వాతే మూడు బ్యారేజీల నిర్మాణం మొదలుపెట్టామని చెప్పారు. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ఒప్పుకోలేదని తెలియజేశారు. మహారాష్ట్ర ఒప్పుకోకపోవడంతో 150 నుంచి 148 కుదించామన్నారు.

# బిఆర్ఎస్ కాదు.. డిఆర్ఎస్

విద్యార్థులు, రైతులు, ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారు. పేదలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. రూ.20లక్షల కోట్లు ఉంటే రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయలేదు అంటూ నిప్పులు చెరిగారు. యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మార్చాం. కొండపై భక్తులు నిద్రించేలా.. ఆటోలు నడిచేలా చేస్తాం. 60 కిలోల బంగారంతో ఆలయ గోపురం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించాం. టీటీడీ బోర్డు మాదిరిగా తెలంగాణలోనూ వైటీడీ ఏర్పాటు చేశాం. యాదగిరిగుట్టలోని విద్యాసంస్థలను వర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తాం. ఎవరు అడ్డంపడినా సరే.. మూసీ ప్రక్షాళన చేసి నల్గొండ రైతులను ఆదుకుంటాం. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం. సబర్మతి, గంగా నదులు ప్రక్షాళన చేసుకోవచ్చు.. మూసీ నదిని మాత్రం ప్రక్షాళన చేయకూడదా అని ప్రశ్నించారు. సభలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# జీ7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం

న్యూఢిల్లీ : జీ7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందింది. ఈ మేరకు ప్రధాని మోదీకి.. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఫోన్ చేసి సదస్సులో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ విషయాన్ని మోదీ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. కార్నేతో ఫోన్‌లో మాట్లాడటం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జీ7 సదస్సు జరుగనుంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన ఆయన్ను అభినందించినట్లు ప్రధాని మోడీ తెలిపారు. భారత్, కెనడా శక్తిమంతమైన ప్రజాస్వామ్య దేశాలన్న మోదీ.. పరస్పర ఆసక్తులను గౌరవించుకుంటూ పని చేస్తామన్నారు. మార్క్ కార్నేతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. 51వ జీ-7 సదస్సుకు కెనడా ఆతిథ్యమిస్తున్న సంగతి తెలిసిందే. జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటున్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తోపాటు ఆఫ్రికా, దక్షిణ అమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు. ఇటీవలి వరకు ఆహ్వానం అందలేదు. అయితే హాజరు కావడం లేదని పిఎంవో తెలిపింది. తాజా ఆహ్వానంతో ప్రధాని వెళతారా లేదా అన్నది తెలియాల్సిఉంది.

# నైపుణ్యాలను అందించడంలో టాస్క్ పురోగతి

"21 జిల్లాల్లోని 148 కళాశాలు, పలు కంపెనీల ప్రాంగాణాల్లో నిర్వహించిన జాబ్ మేళాల్లో 4100 మంది ప్రతిభావంతులు ఉద్యోగాలు పొందడంలో టాస్క్ కీలక పాత్ర పోషించింది. వెరిస్క్ ఎనలైటిక్స్ అనే అమెరికన్ కంపెనీ హైదరాబాద్ క్యాంపస్ కోసం ఏడాదికి రూ.11 లక్షల ప్యాకేజితో సాంకేతిక నిపుణులను ఎంపిక చేసుకుంది. ఉద్యోగాలు సాధించిన మొత్తం 4100 మందిలో, కనీస వార్షిక ప్యాకేజి రూ.2.4 లక్షలు. హ్యూండాయ్ మోబిస్ సంస్థ టాస్క్ ద్వారా 42 మందికి శిక్షణ అందించి ఉద్యోగాల్లో నియమించుకుంది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ స్విట్జర్లాండ్ (యుబిఎస్) రూ.6 లక్షల వార్షిక ప్యాకేజితో 63 మందిని రిక్రూట్ చేసుకుంది. (వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్) ఫౌండేషన్ తెలంగాణాలో ఏర్పాటు చేసిన గ్రీన్ స్కిల్స్ అకాడెమీ ద్వారా మేడ్చెల్, సంగారెడ్డి, నిజామాబాద్, కామారెడ్డి, మంచిర్యాల జిల్లాల నుంచి 7,000 మంది విద్యార్థులు శిక్షణ పొందారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన నలుగురు ఐక్యరాజ్య సమితి 2024 డిసెంబర్ లో న్యూయార్క్ లో నిర్వహించిన గ్లోబల్ సదస్సుకు హాజరయ్యారు. అంగ వైకల్యం ఉన్న యువతకు వివిధ నైపుణ్యాల్లో శిక్షణనిచ్చి ఉద్యోగాలు పొందేలా సాయపడేందుకు, ఎంట్రప్రెన్యూర్లుగా ఎదిగేందుకు టాటా ట్రస్ట్ తో టాస్క్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీని కింద మూడేళ్ల పాటు టాటా సంస్థ శిక్షణ కార్యక్రమాలు చేపడుతుంది. యనిమేషన్, గేమింగ్, విఎఫ్ ఎక్స్, కామిక్స్ లో యువతకు 3 ఏళ్ల పాటు శిక్షణ ఇచ్చేందుకు ట్వాగా అనే సంస్థతో టాస్క్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. వచ్చే మూడేళ్లలో అనే కంపెనీ ద్వారా 10 వేల మంది విద్యార్థులకు వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ, మిక్స్ డ్ రియాలిటీ లో అత్యాధునిక శిక్షణ కోసం ఎంఓయూ చేసుకుంది. మొదటి విడతగా 500 మంది ప్రభుత్వ ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ ఏఐ టూల్స్ వినియోగంలో వర్క్ షాప్ నిర్వహించింది".

# ఆర్బీఐ సంచలన నిర్ణయం

ఈ ఏడాది ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.16 శాతంగా ఉంది. ఎస్‌బీఐ నివేదిక ప్రకారం 2025-26 ఆర్థిక సంవత్సరంలో రెపోరేటు- మరో 75 బేసిస్ పాయింట్ల తగ్గింపు జరిగే అవకాశం ఉంటుంది. దీంతో రెపో రేటు- 5.0నుంచి 5.25కు చేరుకోవచ్చు. దీనివల్ల బ్యాంకులు కూడా రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించడానికి వీలుంటుంది. వడ్డీ రేట్లను తగ్గించడం ఈ ఏడాదిలో వరుసగా ఇది మూడోసారి అని చెప్పాలి. ఫిబ్రవరి, ఏప్రిల్‌లో 25 బేసిస్ పాయింట్ల చొప్పున తగ్గించారు. తాజాగా మళ్లీ వడ్డీ రేట్లు తగ్గించడం ద్వారా వివిధ రకాల ప్రయోజనాలు కలగనున్నాయి. గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంటుంది. కాబట్టి రుణాలు తీసుకున్న వారందరికీ ఇది శుభవార్త అనే చెప్పాలి. నెలవారీ చెల్లింపుల వాయిదా భారం మోస్తున్న గృహ వినియోగదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి శుభవార్త చెప్పిందనే అనుకోవాలి. కీలక వడ్డీరేట్లను ఏకంగా 50 బేసిస్ పాయింట్లు- తగ్గించి మరింత ఊరట కల్పించింది. తాజా నిర్ణయంతో గృహ రుణగ్రహీతలపై ఈఎంఐ భారం మరింత తగ్గనుంది.ఫ్లోటింగ్ రేట్‌పై గృహ రుణాన్ని తీసుకున్న వారికి సవరించిన వడ్డీరేటు- ఆధారంగా ఊరట లభించనుంది. 2019 అక్టోబర్ 1 తర్వాత జారీ చేసిన గృహ రుణాలన్నీ ఫ్లోటింగ్ రేటు-తో జారీ అయినవే. కాబట్టి వారికి బ్యాంకులు ఆ మేరకు వడ్డీ రేట్లను సవరిస్తాయి. పాత వినియోగదారులకే కాదు.. కొత్తగా రుణాలు తీసుకునేవారు తక్కువ వడ్డీకే రుణాలు పొందొచ్చు. పైగా ఎక్కువ మొత్తం రుణం పొందేందుకు అవకాశం ఉంటుందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన నేపథ్యంలో రుణగ్రహీతల ముందు ఇప్పుడు రెండు ఆప్షన్లు ఉండబోతున్నాయి. ఒకటి ఈఎంఐ తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. ఉదాహరణకు ఈ ఏడాది జనవరిలో 20 ఏళ్ల కాలవ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకున్నారనుకుందాం. అప్పట్లో బ్యాంకు వడ్డీ రేటు 8.50శాతం ఉంటే.. నెలకు రూ.43,391 చెల్లించాల్సి వచ్చేది. ఇప్పుడు ఆర్‌బీఐ మూడు దఫాల్లో వడ్డీ రేట్లను సవరించడంతో ఈఎంఐ మొత్తం రూ. 40,280కి తగ్గనుంది. అంటే నెలకు దాదాపు రూ.3వేల పైనే ఆదా అవుతుంది. దీర్ఘకాలంలో మొత్తంగా దాదాపు రూ.7.12లక్షల మేర వడ్డీ భారం తగ్గుతుంది. ఒకవేళ ఈఎంఐని స్థిరంగా ఉంచుకొని కాలవ్యవధిని మార్చుకుంటే గనుక.. రుణ చెల్లింపు గడువు దాదాపు మూడు సంవత్సరాల వరకు తగ్గుతుంది. ఈ ఏడాది జనవరిలో 240 నెలల కాల వ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకున్నారనుకుంటే.. ఆర్‌బీఐ ఊరటతో ఈ కాలవ్యవధి 206 నెలలకు తగ్గుతుంది. అంటే వడ్డీ భారం దాదాపు రూ.14.78 లక్షల మేర ఆదా అవుతుంది. ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయంతో బ్యాంకులు ఎంత వేగంగా వినియోగదారులకు ఆ ప్రయోజనాన్ని బదిలీ చేస్తారనే దానిపై ఈ ఊరట ఆధారపడి ఉంటు-ంది. ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్ రేటుపై తీసుకున్న రుణాలను బ్యాంకులు వెంటనే సవరించాల్సి ఉంటు-ంది. మూడు నెలలకోసారి సమీక్షించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఆర్‌బీఐ నిబంధనలు చెబుతున్నాయి.

# నీట్- 2025 ఎంట్రన్స్ టెస్ట్ వాయిదా

ఈ పిటిషన్ విచారణ సందర్భంగా న్యాయమూర్తి పీకే మిశ్రా నేతృత్వంలోని బెంచ్.. పరీక్ష వాయిదాపై కేంద్రాన్ని, ఎన్‌బీఈని ప్రశ్నించింది. 'ఇంకా రెండు నెలలు పరీక్షను వాయిదా వేయటం ఎందుకు..జులై రెండు లేదా మూడో వారంలో పరీక్ష నిర్వహించవచ్చుగా' అని అడిగింది. కేంద్రం తరఫున అదనపు సోలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ స్పందిస్తూ..' లాజిస్టికల్ సవాళ్ల కారణంగా పరీక్ష వాయిదా పడింది. పరీక్ష కేంద్రాల సంఖ్యను రెట్టింపు చేయడం, కఠినమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టడం వంటి వాటి కోసం ఈ నిర్ణయం తీసుకోవటం జరిగింది. చిన్న పొరపాట్లు- పరీక్ష పక్రియపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే పరీక్షను వాయిదా వేయడానికి ఎన్బీఈ నిర్ణయించిందని తెలిపారు.అనంతరం న్యాయమూర్తి మిశ్రా మాట్లాడుతూ.. ' పరీక్ష ఎప్పుడు జరిగినా నిష్పక్షపాతంగా, సమగ్ర భద్రతతో జరగాలని స్పష్టం చేశారు. గత వారం ఇచ్చిన తీర్పును కూడా సుప్రీంకోర్టు ప్రస్తావించింది. అప్పటి నుంచి మీరు ఏం చేశారంటూ ఎన్‌బీఈని ప్రశ్నించింది. దీనిపై ఎన్‌బీఈ మాట్లాడుతూ.. ' పరీక్ష విషయంలో మేము ఏమాత్రం రాజీ పడదలచుకోవడం లేదని స్పష్టం చేసింది. కాగా, నీట్ పీజీ పరీక్షను రెండు షిఫ్టుల్లో జరపడానికి పర్మిషన్ కోరుతూ ఎన్‌బీఈ గతంలో సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దానిపై విచారణ జరిపిన కోర్టు ఎన్‌బీఈ ప్రతిపాదనను తోసిపుచ్చింది. రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరిగితే విద్యార్థులపై చెడుగా ప్రభావం చూపే అవకాశం ఉందని అభిప్రాయపడింది. దేశ వ్యాప్తంగా ఒకే షిఫ్టులో పరీక్ష పెట్టాలని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే పరీక్ష ఒకే షిఫ్టులో జరపడానికి మరింత సమయం కావాలని బోర్డు కోరింది. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన కోర్టు ఆగస్టు 3వ తేదీన పరీక్ష జరపడానికి అవకాశం కల్పించింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్షను ముగించాలని ఇటీవల అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పరీక్ష నిర్వహణ తేదీని జూన్ 15 నుంచి మార్చుకునేందుకు వీలు కల్పించింది. వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల ప్రవేశాలకు నిర్వహించే జాతీయస్థాయి అర్హత పరీక్ష (నీట్)కు సంబంధించి ఇటీవల సుప్రీంలో విచారణ జరిగింది. పరీక్షను రెండు షిఫ్ట్‌లలో నిర్వహించడానికి నిరాకరించింది. దానివల్ల కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొంది. పరీక్ష నిర్వహణలో పూర్తి పారదర్శకతను పాటించాలని, సురక్షితమైన పరీక్షా కేంద్రాలనే ఎంచుకోవాలని సూచించింది. రెండు ప్రశ్నపత్రాలు ఎప్పటికీ ఒకేవిధమైన కాఠిన్య లేదా సులభ స్థాయిని కలిగిఉండవని అభిప్రాయపడింది. పోటీ- తీవ్రత దృష్ట్యా ప్రతి మార్కూ ర్యాంకు నిర్ధరణలో అత్యంత కీలకమేనని తెలిపింది. నార్మలైజేషన్ విధానాన్ని కొన్ని ప్రత్యేక కేసుల్లో మాత్రమే అనుసరించాలని, ప్రతి ఏడాదీ నిర్వహించుకొనే పరీక్షకు అది సరికాదని ధర్మాసనం పేర్కొంది.

# రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసు

కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ.. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేత ఫిర్యాదుతో కేటీఆర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని గతంలోనే కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేస్తూ తీర్పు ఇచ్చింది. అయితే హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుగుణ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ జరుగగా.. పిటిషన్‌పై సమాధానం చెప్పాలంటూ కేటీఆర్‌కు సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.



# చీనాబ్ రైల్వే వంతెనకు పచ్చజెండా

ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన చినాబ్ సొంతం. అలాంటి రైల్వే వంతెనను ప్రధాని మోడీ శుక్రవారం జాతికి అంకితం చేశారు. రూ.46వేల కోట్లతో ఈ ప్రాజెక్టును నిర్మించారు. శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైలును కూడా జెండా ఊపి ప్రారంభించారు. వంతెన కారణంగా ఈ మార్గం ప్రధానంగా పర్యాటరంగాన్ని మరింత ఆకర్షించనుంది. శ్రీ మాతా వైష్ణో దేవి ఆలయాన్ని వందలాది మంది యాత్రికులు దర్శిస్తుంటారు. ఈ రైల్వే వంతెన ప్రారంభంతో పర్యాటకరంగంగా మరింత పుంజుకోనుంది. ఈ చినాబ్ బ్రిడ్జి 1,315 మీటర్లు విస్తరించి ఉంది. కఠినమైన వాతావరణాన్ని కూడా ఈ వంతెన తట్టు-కోగలదు. ఈ ప్రాంతం భూకంపం జోన్ 5లో ఉంది. ఇంజనీర్లు అత్యంత అద్భుతంగా ప్రణాళికలు వేసి ఈ బ్రిడ్జిని నిర్మించారు. గంటకు 260 కిలోమీటర్ల వేగంతో ప్రచండమైన గాలులు వీచినా ఈ వంతెనకు ఏం కాదు. బలమైన గాలులు తట్టుకునే విధంగా నిర్మించారు. ఇక వంతెన నిర్మించడానికి దాదాపు 30,000 టన్నుల ఉక్కును ఉపయోగించారు. ప్రస్తుతం ఇదే ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెనగా నిలుస్తుంది. చీనాబ్ వంతెన నిర్మాణం 2002లో వాజ్‌పేయ్ హయాంలో ప్రారంభించగా 2022లో మోడీ హయాంలో పూర్తయ్యింది. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు మార్గం ప్రాజెక్టులో భాగంగా ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించి విజయవంతంగా ముగించారు. శనివారం నుంచి శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా రైల్వే స్టేషన్ నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైళ్లు పరిగెత్తనున్నాయి. ప్రధాని ప్రారంభించిన చీనాబ్ రైల్వే బ్రిడ్జి ప్రత్యేకతల విషయానికి వస్తే.. ఇది ఈఫిల్ టవర్ కంటే చాలా ఎత్తైనది. ఈఫిల్ టవర్ ఎత్తు 330 మీటర్లు మాత్రమే. కానీ, ఈ బ్రిడ్జి ఏకంగా 359 మీటర్ల ఎత్తులో ఉంది. ఈ బ్రిడ్జి పొడవు 1,315 మీటర్లు. కట్టింగ్ ఎడ్జ్ ఇంజనీరింగ్ టెక్నాలజీతో దీన్ని నిర్మించారు. ఈ బ్రిడ్జి గంటకు 266 కిలోమీటర్ల వేగంతో గాలి వీచినా కూడా ఏమాత్రం చెక్కు చెదరదు. ఈ బ్రిడ్జిలో ఆసక్తికరమైన మరో ప్రత్యేకత ఏంటంటే.. ఆ బ్రిడ్జి బ్లాస్ట్ రెసిస్టంట్ స్టీలు, కాంక్రీట్‌తో తయారు అయింది. బాంబు దాడులను సైతం బ్రిడ్జి తట్టుకుని నిలబడగలదు.

# ఎన్నో ప్రత్యేకతలు ఉన్న చీనాబ్ రైలు వంతెన

నిర్మానం మొదలు, ఎత్తు వరకు అన్నీ ప్రత్యేకతలు దీని సొంతం. ఈ ప్రాజెక్టు కశ్మీర్ లోయను మిగతా ప్రాంతాలను అనుసంధాస్తుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అత్యంత కీలకమైన విషయం ఏంటంటే.. కొత్త రైల్ మార్గంలో ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే ఆర్చ్ వంతెనను నిర్మించారు. అదే చీనాబ్ రైల్వే వంతెన. ఈ మార్గంలో రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. చీనాబ్ నదికి 359 మీటర్ల ఎత్తులో దీనిని నిర్మించారు. ఇది ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన వంతెన. ఇది ఐఫిల్ టవర్ కంటే 35 మీటర్లు ఎత్తు, ఢిల్లీలోని కుతుబ్ మినార్ కంటే ఐదు రెట్లు ఎత్తుగా ఉంటుంది. ఈ వంతెన కాట్రా, శ్రీనగర్ మధ్య ప్రయాణ సమయాన్ని 3 గంటలు తగ్గించనుంది. ఇది ఉదంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్‌లో భాగం. ఈ వంతెన సలాల్ ఆనకట్ట సమీపంలో చీనాబ్ నదిపై 1,315 మీటర్ల పొడువుతో నిర్మించారు. ఈ వంతెనను తీవ్రమైన భూకంపాలు, భారీ స్థాయిలో గాలులు వీచినా తట్టుకుని నిలబడేలా నిర్మించారు. ఈ అద్భుతమైన వంతెన నిర్మాణం వెనుక చాలా కంపెనీల శ్రమ దాగి ఉంది. విపత్కర పరిస్థితుల్లో, కఠినమైన భూభాగాల్లో ఈ వంతెనను నిర్మించడానికి అంతర్జాతీయ స్థాయిలోని కంపెనీలు, భారతీయ సంస్థలు సంయుక్తంగా పనిచేశాయి. వంతెన రూపకల్పన, నిర్మాణ బాధ్యతలను వీఎస్ఎల్ ఇండియా, దక్షిణ కొరియాకు చెందిన అల్ట్రా కన్‌స్ట్రక్షన్ అండ్ ఇంజనీరింగ్ కంపెనీ ఆఫ్కాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు అప్పగించారు. దీని పునాది డిజైన్ బాధ్యతను బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌కు అప్పగించారు. ఇక పునాది స్థిరత్వాన్ని ఢిల్లీకి చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విశ్లేషించింది. ఈ వంతెనను బ్లాస్ట్ ప్రూఫ్‌గా నిర్మించడంలో రక్షణ పరిశోధన, అభివృద్ధి సంసంథ కూడా భాగస్వామ్యమైంది. ఫిన్లాండ్‌కు చెందిన డబ్ల్యూఎస్పీ గ్రూప్ వయాడక్ట్, ఫౌండేషన్‌లను రూపొందించగా.. జర్మన్‌కు చెందిన లియోన్‌హార్డ్ ఆండ్రా కంపెనీ ఆర్చ్‌ను రూపొందించింది. చీనాబ్ వంతెన ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా కీలక పోస్ట్ చేశారు. 'జూన్ 6, జమ్మూ కశ్మీర్ ప్రజలకు నిజంగా ప్రత్యేకమైన రోజు. రూ. 46,000 కోట్ల విలువైన కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించడం జరుగుతుంది. ఇది ప్రజల జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. అసాధారణ మైన నిర్మాణ శైలితో పాటు చీనాబ్ రైలు వంతెన జమ్మూ, శ్రీనగర్ మధ్య కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది. అంజి వంతెన భారతదేశంలోనే మొట్టమొదటి కేబుల్ స్టేడ్ రైలు వంతెనగా నిలుస్తుందని పేర్కొన్నారు.

గంధమల్ల రిజర్వాయర్‌నును ఎందుకు పూర్తి చేయలేదు

# మూసీ ప్రక్షాళన చేస్తామంటే ఎందుకు అడ్డుకుంటారు

**తిరుమలలాగా యాదగిరి గుట్ట అభివృద్ధి**

**యాదగిరి గుట్టలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం**

**పలు అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ శంకుస్థాపన**

యాదగిరిగుట్ట : గంధమల్ల రిజర్వాయర్‌నును గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పూర్తిచేయలేకపోయిందని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. యాదగిరిగుట్ట పేరును గత ప్రభుత్వంలో యాదాద్రిగా మార్చారని, మేం వచ్చాక మళ్లీ ప్రజలంతా పిలుచుకునే యాదగిరిగుట్టగా మార్చామన్నారు. తిరుమల మాదిరిగా యాదగిరిగుట్ట ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని సీఎం రేవంత్ వెల్లడించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. తుర్కపల్లి మండలంలో 66 వేల ఎకరాల ఆయకట్టు లక్ష్యంగా నిర్మించబోతున్న గంధమల్ల రిజర్వాయర్ కు శంకు స్థాపన చేశారు. అలాగే ఇంటిగ్రేటెడ్ స్కూల్, యాదగిరిగుట్ట మెడికల్ కాలేజ్, వేద పాఠశాల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. కొలనుపాక-కాల్వపల్లి హైలెవెల్ వంతెన, మోటకొండూరులో ఎంపీపీ, మండలాఫీసు, పోలీస్ స్టేషన్ భవనాలకు కూడా శంకు స్థాపన చేశారు. అయితే.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. యాదగిరిగుట్టలో యూనివర్సిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామన్నారు. మూసీనది ప్రక్షాళన చేస్తామని ఆనాడే చెప్పామని, సబర్మతి, గంగా, యమున ప్రక్షాళన చేస్తున్నప్పుడు మూసీ ఎందుకు ప్రక్షాళన చేయకూడదని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. ఎర్రవల్లి, మొయినాబాద్, జన్వాడ ఫాంహౌస్‌లు లాక్కుంటామని మేం అనడం లేదని, గోదావరి జలాలతో మూసీ ప్రక్షాళన చేస్తామనే అంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో మూసీ పక్కన ఉన్నవారి ఇళ్లను కూలుస్తున్నామని దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మూసీ పక్కన ఉన్నవారంతా మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లా నుంచి వచ్చినవారే అని ఆయన అన్నారు. వారికి వెయ్యి ఎకరాలు కేటాయిస్తామని చెప్పామని, 50 వేలు జేబులో లేని మందుల సామేల్‌ను 50వేల మెజార్టీతో నల్గొండ జిల్లా ప్రజలు గెలిపించారని సీఎం రేవంత్ అన్నారు. అలాగే యాదాద్రి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం తిరుమలాపూర్ ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్ కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు తెలియచెప్పే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మీద రేవంత్ విమర్శలు, సెటైర్లు సంధించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.



# నేను పారిపోయాను...దొంగను కాను

## నెటిజన్ల కామెంట్లపై విజయ్మాల్యా స్పందన



లండన్ : బ్యాంకులకు రూ.వేల కోట్లు- ఎగవేసి విదేశాల్లో దాక్కొన్న బిలియనీర్ విజయ్ మాల్యా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనీలాండరింగ్ కేసులో అరెస్టయ్యే పరిస్థితులు ఉన్నాయి కాబట్టే తాను భారత్‌ను వీడానని పేర్కొన్నారు. దొంగతనం చేయలేదని.. అసలు దొంగతనం ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. తాను భారత్ నుంచి పారిపోయానని.. కానీ దొంగను కానని అన్నారు. భారత్ నుంచి వెళ్లిపోయినందుకు నన్ను దేశం నుంచి పారిపోయిన వ్యక్తి అని పిలవండి. కానీ దొంగ అని ముద్ర వేయకండి. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ రుణాల విషయంలో మోసం చేసినట్లు- విజయ్ మాల్యా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దేశం విడిచి వెళ్లిపోయిన ఆయన మార్చి 2016 నుంచీ బ్రిటన్‌లో నివసిస్తున్నారు. మాల్యాను భారత్‌కు రప్పించడానికి కేంద్రం ప్రయత్నిస్తున్న విషయం విదితమే. తాను తీసుకున్న రుణాలకు అనేక రెట్లు బ్యాంకులు తన నుంచి వసూలు చేశాయని.. అందుకు సంబంధించిన అకౌంట్ స్టేట్‌మెంట్లను అందించాలని కోరుతూ ఆయన ఇటీవల కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఆర్‌సిబి విజయంతో మాల్యాచేసిన పోస్ట్‌పై వివాదంచెలరేగింది. ఆయన దొంగ అంటూ వ్యాఖ్యానించారు. దేశానికి వచ్చి ఎగవేతలను కట్టేయాలని సూచించారు. ఈ క్రమంలో మాల్యా స్పందించారు. ముందస్తు ప్రణాళికలో భాగంగానే 2016లో నేను భారత్ నుంచి విదేశాలకు వెళ్లాను. కొన్ని కారణాల వల్ల తిరిగి రాలేకపోయాను. ఈ దొంగతనం అనే విషయం ఎక్కడి నుంచి వచ్చింది. భారత్‌లో న్యాయమైన విచారణ, గౌరవప్రదమైన జీవితం ఉంటుందని హామీ ఇస్తే దేశానికి తిరిగి వచ్చే విషయం గురించి ఆలోచించేవాడిని.. కానీ ఆ విధంగా ఉండదని నాకు తెలుసని మాల్యా అన్నారు. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ పునర్నిర్మాణ ప్రణాళికతో తాను అప్పటి ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీని సంప్రదించి.. తాను సమస్యల్లో ఉన్నట్లు ఆయనకు చెప్పానని మాల్యా అన్నారు. ఈ ఆర్థిక మాంద్యంలో పని చేయలేనని.. అందుకుగాను కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ విమానాల సంఖ్యను తగ్గించాలని, ఉద్యోగులను తొలగించాలని భావిస్తున్నట్లు- తెలిపానన్నారు. అయితే ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోవద్దని, బ్యాంకుల నుంచి మద్దతు లభిస్తుందని ప్రణబ్ ముఖర్జీ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అనంతరం పలు ఆర్థిక ఇబ్బందుల వల్ల తాను దేశాన్ని వీడాల్సి వచ్చిందని తెలిపారు.

## నాలాల ఆక్రమణపై స్పెషల్ డ్రైవ్: హైడ్రా

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలోని నాలాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఆక్రమణలను కూల్చివేత లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. నాలాలను ఆక్రమించిన వారిని వదలబోమన్నారు. వచ్చే 4 నెలల పాటు ఈ అంశంపైనే దృష్టి పెడుతున్నట్లు చెప్పారు. వరదనీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక అధ్యయనం చేయనున్నట్లు- తెలిపారు. నాలా, నీటి వనరుల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. నాలాలపై అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను తొలగిస్తామని.. పేదల నిర్మాణాల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. రసూల్‌పురా నాలాపై అక్రమ నిర్మాణాలను కూల్చివేశామని రంగనాథ్ తెలిపారు.

## శ్రీ విశ్వశాంతి మహాశక్తిగా గణపతి రూపం

### ఖైరతాబాద్ మహాగణపతి ఎత్తు 69 అడుగుల

### నిర్జల ఏకాదశి పురస్కరించుకున్న కర్రపూజ

హైదరాబాద్ : హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా జరిగే ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలకు ఈ ఏడాది శంకుస్థాపనగా కర్ర పూజ ఘనంగా నిర్వహించారు. నిర్జల ఏకాదశి సందర్భంగా శుక్రవారం సంప్రదాయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంవత్సరం ఖైరతాబాద్ మహాగణపతి భక్తులకు 69 అడుగుల ఎత్తులో దర్శనమివ్వనున్నాడు. ఈసారి గణపతి రూపాన్ని శ్రీ విశ్వశాంతి మహాశక్తిగా రూపొందిస్తున్నారు. మహాగణపతికి కుడి వైపు శ్రీ జగన్నాథ స్వామి, శ్రీ లక్ష్మి సమేత హయగ్రీవ స్వామి దర్శనమిస్తే, ఎడమవైపు లలిత త్రిపురసుందరి మరియు శ్రీ గజ్జలమ్మ దేవి కూడా కొలువై ఉంటారు. ఉత్సవ సమితి సభ్యులు ఈ ఏడాది గణపతి రూపాన్ని అధికారికంగా విడుదల చేశారు. భక్తులకు విశేషంగా ఆకర్షించే విధంగా రూపొందిస్తున్న ఈ గణేశ్ విగ్రహం నిర్మాణం త్వరలో ప్రారంభమవనుంది. భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసేందుకు ఉత్సవ కమిటీలు సిద్ధంగా ఉన్నాయి.కార్యక్రమానికి ఖైరతాబాద్ మహాగణపతి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ ఈ కార్యక్రమాన్ని శ్రీగణేష్ ఉత్సవ కమిటీ- ఖైరతాబాద్, ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కర్ర పూజ కార్యక్రమంలో కేంద్ర మంత్రి, స్థానిక ఎంపీ కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి కూడా పాల్గొన్నారు. రెండు ఉత్సవ కమిటీల అధ్యక్షుడిగా దానం నాగేందర్ నేతృత్వంలో కర్ర పూజ జయప్రదంగా ముగిసింది.

## మేఘాలయలో వీడని దంపతులు మిస్టరీ

### నవ వధువు సోనమ్ కోసం ముమ్మర గాలింపు

### కేసును సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం

న్యూఢిల్లీ : మేఘాలయ మర్డర్ కేసు మిస్టరీ వీడడం లేదు. కొత్తగా పెళ్లయి ఈశాన్య రాష్ట్రమైన మేఘాలయకి హానీమూన్ వెళ్లిన ఇద్దరు కొత్త దంపతుల్ని హత్య, కిడ్నాప్ చేసిన సంగతి తెలిసిందే. భర్త రాజా రఘువంశీని కిరాతకులు కత్తితో పొడిచి చంపి లోయలో పడేశారు. అతని మృతదేహం డ్రోన్ల సాయంతో కనుగొన్నారు. అయితే, నవ వధువు సోనమ్ రఘువంశీ ఆచూకీ మాత్రం ఇప్పటికీ దొరకడం లేదు. మే 24న ఈ దారుణం చోటుచేసుకోగా ఇంకా సోనమ్ ఆచూకీ దొరక్కపోవడంతో ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కి అప్పగించాలని బాధిత కుటుంబీకులు డిమాండ్ చేస్తున్నారు. నవ దంపతులు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్‌కు చెందినవారు. రాజా రఘువంశీ, అతని భార్య సోనమ్ అదృశ్యం కావడానికి ఒక రోజు ముందు షిల్లాంగ్ లోని ఒక హోటల్‌లో దంపతులిద్దరూ నడుస్తూ వెళ్తున్న దృశ్యాలు కొత్తగా బయటపడ్డ సిసి ఫుటేజ్‌లో కనుగొన్నారు. ఈ ఫుటేజ్ ఆధారంగా ఈ కేసులో కుట్ర కోణం కూడా ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మర్డర్ మిస్టరీని దర్యాప్తు చేయడానికి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు- చేసింది మేఘాలయ సర్కార్. మేఘాలయ పోలీసులు దీన్ని హత్య, కిడ్నాప్ కేసుగా నమోదు చేశారు. ఈ జంట అదృశ్యం కావడానికి ముందు హైకింగ్‌కు వెళ్లే సమయంలో సోనమ్ తన ఫ్యామిలీతో మాట్లాడింది. ఇదే ఆమె చేసిన చివరి ఫోన్ కాల్. టూర్ కోసం దంపతులిద్దరూ స్థానికంగా ఒక స్కూటర్‌ను అద్దెకు తీసుకున్నారు. మే 24న తూర్పు ఖాసీ హిల్స్‌లోని సోహ్రారిమ్‌లో ఆ స్కూటర్ పార్క్ చేసి ఉంది. స్కూటర్ దొరికిన ప్రదేశానికి కొంత దూరంలో మే 30వ తేదీన సోమవారం నాడు లోయలో రాజా రఘువంశీ మృతదేహం కనుగొన్నారు. అక్కడే రాజా ఫోన్, అతన్ని చంపడానికి ఉపయోగించినట్లు- భావిస్తున్న కత్తినీ కనుగొన్నారు. ఇది హత్య కేసని స్పష్టంగా తెలుస్తుందని.. రాజా హత్యకు గురయ్యారని అందులో ఎటువంటి సందేహం లేదని తూర్పు ఖాసీ హిల్స్ ఎస్పీ అన్నారు.

## సిమ్లా ఒప్పందం రద్దుపై పాక్ మడతపేచీ

### ఎలింటి నిర్ణయ తీసుకోలేదన్న విదేశాంగ శాఖ

ఇస్లామాబాద్ : ఇటీవల పహల్గామ్ దాడి తరవాత భారత్ సిమ్లా ఒప్పందం రద్దుచేస్తూ ప్రకటన చేసింది. అయితే దనీఇని పాక్ పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు. ఏప్రిల్‌లో పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన తర్వాత నుంచి భారత్-పాక్ సంబంధాలు పూర్తిగా క్షీణించాయి. భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఆ తర్వాత మే 7వ తేదీన పాకిస్థాన్, పీవోకేలోని 9 ఉగ్ర స్థావరాలపై దాడులు చేసింది. ఆ తర్వాత మే 8,9,10 తేదీల్లో పాక్ సైన్యం భారత మిలిటరీ బేస్‌లపై దాడికి యత్నించగా.. మన దళాలు తిప్పికొట్టాయి. ఆ తర్వాత పాక్ అభ్యర్థన మేరకు భారత్ ఆపరేషన్ సిందూర్‌కు తాత్కాలిక విరామం ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్‌తో 1972లో జరిగిన సిమ్లా ఒప్పందం నుంచి వైదొలగే అంశంపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పాకిస్థాన్ విదేశాంగ శాఖ వివరణ ఇచ్చింది. ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసీఫ్ మాట్లాడుతూ సిమ్లా ఒప్పందానికి ఇక విలువలేదు.. అదొక డెడ్ డాక్యుమెంట్ అని వ్యాఖ్యానించారు. సింధూజలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేశారో లేదో తెలియదు గానీ.. సిమ్లా అగ్రిమెంట్ పనైపోయిందని పేర్కొన్నారు. దీంతో తాము 1948 నాటి స్థితికి చేరుకొన్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న నియంత్రణ రేఖ కాస్తా కేవలం కాల్పుల విరమణ రేఖగా భావిస్తామన్నది ఆయన ఉద్దేశం. 1948 భారత్-పాక్ యుద్ధం తర్వాత దీనిని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో విదేశాంగశాఖ ప్రతినిధి వివరణ ఇస్తూ భారత్‌తో ఏ ద్వైపాక్షిక ఒప్పందాన్ని రద్దు చేసుకోవడానికి అధికారికంగా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో ప్రస్తుతం ఆ దేశంతో ఉన్న సిమ్లా ఒప్పందంతో సహా అన్ని ద్వైపాక్షిక ఒప్పందాలు అమల్లో ఉంటాయఅని ఆ దేశానికి చెందిన ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్‌కు వెల్లడించారు. 1971లో భారత్-పాక్ యుద్ధం తర్వాత ఈ ఒప్పందం చేసుకొన్నారు. దీని ప్రకారం భారత్-పాక్ సంబంధాల నిర్వహణకు సంబంధించిన చర్యలు తీసుకొంటారు. ఈ ఒప్పందం ద్వారా శాంతియుత ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని రెండు దేశాలు తీర్మానించాయి. ఇందులో కశ్మీర్ అంశమూ ఉంది. ఈ ఒప్పందంపై అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ, పాక్ అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో సంతకాలు చేశారు. దీని ప్రకారం ఇరుదేశాలు మూడో దేశం జోక్యం లేకుండా ద్వైపాక్షిక చర్చల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలి. జమ్మూ కశ్మీర్‌లో కాల్పుల విరమణ లైన్‌గా నియంత్రణ రేఖను పునర్నిర్వచించడం. దానిని మార్చకూడదన్న నిర్ణయానికి రెండు దేశాలు కట్టుబడటం. బంగ్లాదేశ్ సార్వభౌమత్వాన్ని గుర్తించడంతోపాటు- ఆ దేశంతో సంబంధాలను సాధారణ స్థితికి తేవడానికి పాకిస్థాన్ కట్టుబడటం వంటి అంశాలున్నాయి.

## బనకచర్లపై బిఆర్ఎస్ తరపున సుప్రీంలో కేసు వేస్తాం

### అబద్ధాలతో కాలం గడుపుతున్న సిఎం, మంత్రులు

### ఏపి గోదావరి, కృష్ణాలు దోచుకుంటున్నా కళ్లు తెరవరా

### కేంద్రంతో పోరాటం చేయకుండా బిజెపి సైలెంట్ అయ్యింది

### ఉద్యోగులకు డిఏపై కేబినేట్‌లో ఇంతగా చర్చలా

### ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్ రావు



సిద్దిపేట : అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అనుకున్నం, కానీ ఆయన్ని మించి తాత అయ్యిండు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఉత్తమ్ అబద్దాలు చూస్తే గోబెల్స్ అనేవాడు ఉంటే ఉరి పెట్టుకునేవాడు అని హరీశ్‌రావు అన్నారు. దుబ్బాకలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు- బీజేపీ ఎంపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ సమావేశం నిరాశపరిచిందని మాజీ మంత్రి హరీష్ రావువ్యాఖ్యలు చేశారు. ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని... దీనికి కేబినెట్‌లో అయిదు గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోందన్నారు. తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఉద్యోగస్తులపై సర్కార్ కేసులు పెడుతోందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మించిపోయారని వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ కుమార్ ఏది మాట్లాడినా అబద్ధమే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రాప్ హాలిడే ప్రకటించిందన్నారు. 65 టీఎంసీల నీటిని ఉపయోగించకుండా చేసింది ఉత్తమ్ అంటూ ఆరోపించారు. నీతి ఆయోగ్ మీటింగ్‌లో ప్రధానిని రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. గోదావరి బనకచర్ల కోసం బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు వెళ్తుందన్నారు. గోదావరి బనకచర్ల మీద బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. శ్రీశైలం రైడింగ్ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్డుకోవాలన్నారు. కాళేశ్వరం కుప్ప కూలిందని చెప్పే రేవంత్ రెడ్డి గంధమళ్ళకు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిందని కాంగ్రెస్ ప్రభుత్వం గ్లోబల్ ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను స్టే తెచ్చి ఆపిందే బిఆర్ఎస్, కేసీఆర్ అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయవాడకు పోయి చంద్రబాబును కలిసి బజ్జీలు తిని వచ్చిండు. అప్పటి నుంచి ఏం మాట్లాడటం లేదు. కృష్ణా నది జలాల్లో రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు వాడనంత తక్కువ నీళ్లు వాడింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆంధ్రాకు దాసోహం చేసి, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్‌లో పంటలను ఎండబెట్టింది కాంగ్రెస్. తాత్కాలిక కేటాయింపుల ప్రకారం, 65 టీ-ఎంసీలు తక్కువ వాడిన చేతగాని దద్దమ్మ ప్రభుత్వం. ఆరున్నర లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వకపోవడమే, పంట ఎండబెట్టడమే. దీనికి సమాధానం చెప్పు, చెంపేలేసుకొని ముక్కు భూమికి రాయి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేబినెట్‌లో బనకచర్ల గురించి మాట్లాడేందుకు సమయం లేదా? ఇంతకంటే ముఖ్యమైన అంశం ఇంకోటి ఉంటదా? ఐదు గంటలు కమిషన్లు, పర్సెంటీజీలు, హైకమాండ్‌కు పంపే మూటల గురించి మాట్లాడారా? 400 టీఎంసీల గోదావరి జలాలను అక్రమంగా ఏపీ తరలిస్తుంటే గుడ్లు అప్పగించుకొని చూస్తారా? సుప్రీం కోర్టుకు వెళ్లరా, కేంద్ర మంత్రిని కలవరా, నీతి అయోగ్‌లో సీఎం ఎందుకు మాట్లాడలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. అపెక్స్ కమిటి అనుమతి లేకుండా, అంతర్ రాష్ట్ర అనుమతి లేకుండా, గోదావరి ట్రిబ్యునల్ అనుమతి లేకుండా ప్రాజెక్టు కడుతుంటే ఎందుకు మౌనం. చంద్రబాబును ఎదురించే దమ్ము సత్తా లేదా, ఎందుకు లాగులు తడుస్తున్నాయి. తక్షణం ఆ పనులను నిలిపి వేయించాలని డిమాండ్ చేసారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే బిజేపీ పెదవి విప్పడం లేదు. గోదావరి బనకచర్ల మీద బిజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు ఎందుకు మాట్లాడటం లేదు. రాష్ట్ర ప్రయోజనాలు బిజేపికి పట్టవా? బనకచర్ల ద్వారా తెలంగాణ గోదావరిలో వాటా కోల్పోయే పరిస్థితి? శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ పూర్తి అయితే రోజుకు 90వేల క్యూసెక్కుల చొప్పున తరలిస్తారు. బిజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కండ్లు తెరవండి. ఏపీ నీటి దోపిడిని అడ్డుకోవాల్సిన కేఆర్ఎంబీ చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తుతున్నది. శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ అక్రమ పనులు ఆపడం లేదు? గోదావరి బనకచర్ల అక్రమ ప్రాజెక్టును ఆపడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. గంధమల్ల ప్రాజెక్టు అంటే కాళేశ్వరంలో అంతర్భాగం. కాళేశ్వరం కూలితే గంధమల్లకు నీళ్లు ఎలా వస్తాయి రేవంత్ రెడ్డి. గంధమల్లకు ఎట్ల కొబ్బరి కాయ కొడుతున్నవు. గంధమల్ల, మల్లన్నసాగర్, రంగనాయర్ సాగర్, మిడ్ మానేర్, ఎల్లంపల్లి.. ఇదంతా కాళేశ్వరం కాదా రేవంత్ రెడ్డి. కుప్పకూలింది అని ప్రచారం చేసావు. కాళేశ్వరం కూలితే గంధమల్లకు గోదావరి జిలాలు ఎట్ల వస్తాయి. నువ్వు ఇన్ని రోజులు చేసిన ప్రచారం శుద్ధ తప్పు అని తేటతెల్లమైంది. నువ్వు చేసింది అదంతా గోబెల్స్ ప్రచారం అరని తేలిందన్నారు. మూసీలో గోదావరి నీళ్లు పోస్తా అంటవు, ఎట్ల సాధ్యమైతది రేవంత్ రెడ్డి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## మళయాళ నటుడు చాకో కారుకు ప్రమాదం

### తమిళనాట ప్రమాదంలో తండ్రి మృతి

చెన్నై : ప్రముఖ మలయాళ నటుడు, దసరా సినిమా విలన్ షైన్ టామ్ చాకో కుటుంబం ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. శుక్రవారం ఉదయం వారు ప్రయాణిస్తున్న కారు ఓ లారీని ఢీకొట్టింది. తమిళనాడులోని పాలకోట్టాయ్ సమీపంలో ఉదయం 7 గంటల ప్రాంతంలో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో చాకో తండ్రి అక్కడికక్కడే చనిపోయాడు. చాకో, చాకో తల్లి తీవ్రంగా గాయపడ్డారు. కారు డ్రైవర్, చాకో తమ్ముడికి కూడా గాయాలు అయినట్లు తెలుస్తోంది. గాయపడ్డ వారిని హుటాహుటిన ధర్మపురి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్లు

### మావోయిస్ట్ మరో అగ్రనేత భాస్కర్ హతం

### మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్‌ది ఆదిలాబాద్

రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లు ఆవోలను హతమారుస్తూనే ఉన్నాయి. ఇప్పటికే జరిగిన వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. తాజాగా రెండోరోజూ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మరో కీలక నేత మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్ మృతిచెందారు. ఆడెల్లు స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చెర గ్రామం. భాస్కర్ కేంద్ర కమిటీతోపాటు- రాష్ట్ర కమిటీకి కార్యదర్శిగా పని చేస్తున్నారు. అతి తక్కువ సమయంలోనే రాష్ట్ర కమిటీ స్థాయికి భాస్కర్ ఎదిగారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల రిక్రూట్‌మెంట్‌లో ఆయన కీలక పాత్ర పోషించారు. అతడి తలపై రూ.25లక్షల రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్ జరిగిన ఘటనా స్థలంలో ఏకే 47తోపాటు పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. కాగా మావోలు, భద్రతా దళాల మధ్య ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. గురువారం నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ భద్రతా బలగాలకు సమాచారం అందింది. దీంతో ఈ ప్రాంతంలో భద్రతా బలగాలు, పోలీసులు కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని మావోయిస్టులు పసిగట్టారు. కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. దీంతో వారు ఎదురుకాల్పులకు దిగారు. ఈ కాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మరణించారు. అతడి తలపై రూ. కోటి రివార్డు ఉన్న సంగతి తెలిసిందే. ఇదే ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టు సైతం మృతిచెందిన విషయం విదితమే. ఇదే ప్రాంతంలో భారీగా ఆయుధాలను సైతం భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరోవైపు వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతి చెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోయిస్టులు లొంగిపోయారు. ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

## దళిత బాలికపై సామూహిక అత్యాచారం

### గర్భం దాల్చడంతో వెలుగులోకి దాష్టీకం

పుట్టపర్తి : మరో దారుణంవెలుగు చూసింది. మైనర్ బాలికను సామూహిక అత్యాచరంతో గర్భవతిని చేశారు. తొమ్మిదో తరగతి చదువుతోన్న ఓ దళిత బాలికను పలువురు యువకులు మాయ మాటలతో మభ్యపెట్టారు. ఆ క్రమంలో ఆ బాలికపై వారు సామూహిక లైంగిక దాడి చేశారు. ఈ నేపథ్యంలో ఆ బాలిక గర్భవతి అయింది. అయితే ఆ బాలిక ఇటీవల కాలంలో తరచూ తీవ్ర అనారోగ్యానికి గురవుతోంది. దీంతో ఆమెను తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. వైద్యులు ఆ బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించి.. ఆమె గర్భవతి అని తెలిపారు. ప్రస్తుతం ఆ బాలికకు ఆరో నెల అని వైద్యులు వెల్లడించారు. దీంతో కుమార్తెను నిలదీయడంతో.. జరిగిన సంఘటనను తన తల్లిదండ్రులకు వివరించింది. అనంతరం వారు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటన శ్రీసత్యసాయి జిల్లాలోని రామగిరి మండల పరిధిలోని ఏడుగుర్రాలపల్లి గ్రామంలో చోటు- చేసుకుంది. ఈ ఘటనపై రామగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను తల్లిదండ్రుల సమక్షంలో ఆ బాలికను పోలీసులు విచారించారు.

## ఆత్మహత్య చేసుకున్న వైకాపా నాయకుడు

### కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించిన జగన్

అమరావతి : ఆత్మహత్య చేసుకున్న వైఎస్సార్సీపీ నాయకుడు నారాయణరెడ్డి కుటుంబాన్ని మాజీ సీఎం వైఎస్ జగన్ ఫోన్లో పరామర్శించారు. పార్టీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఫోన్ నుంచి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. నారాయణరెడ్డి ఆత్మహత్యకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఖాజీపేట మండలం దుంపలగట్టుకు చెందిన నారాయణరెడ్డిపై అక్రమంగా గంజాయి కేసు పెట్టి జైలుకు పంపడంతో పరువు పోయిందని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. అరెస్టు సమయంలో డబ్బులు ఇవ్వకపోవడంతో పోలీసులు తీవ్రంగా హింసించారని వైఎస్ జగన్‌కు కుటుంబ సభ్యులు తెలిపారు. పూలు అమ్ముకుని జీవించే నారాయణరెడ్డి మరణంతో భార్య, ఇద్దరి పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి మారింది. అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులను వైఎస్ జగన్ ఓదార్చారు. వారి కుటుంబానికి వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నారాయణరెడ్డి ఆత్మహత్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకునే వరకూ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## పర్యావరణహితంగా అభివృద్ధి సాగాలి !

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని అట్టహాసంగా జరుపుకున్నాం. ప్లాస్టిక్ నిషేధంపై నేతలంతా ఉపన్యాసాలు ఇచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అంతా హితవు చెప్పారు. అసలు ప్లాస్టిక్ కవర్ల ఉత్పత్తిపై నిషేధం విధించే ఆలోచన మాత్రం పాలకులు ఎక్కడా ప్రస్తావించడం లేదు. పర్యావరణ విధ్వంసానికి కారణమైన ప్లాస్టిక్‌ను నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలి. అలాగే అందుకు ప్రత్యామ్నా యాలు ఆలోచించాలి. హోటళ్లు, ఇళ్లలో ఆకులతో తయారు చేసే కవరల్ను వాడాలి. అరిటాకులు, మోదుగు, బాదామ్ ఆకులను వినియోగించేలా చేయాలి. ప్రధానంగా పెళ్లిళ్లు, హోటళ్లలో ఈ తరహా ప్రయోగం రావాలి. ఇకపోతే పేరుకుపోతున్న ప్లాస్టిక్‌ను ఏరిపారేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలి. తిరుమలలో లడ్డూలను ప్లాస్టిక్ కవర్లలో ఇవ్వకుండా తాటాకు బుట్టలు, తుంగతో చేసిన లేదా జనుముతో చేసిన కవర్లన వాడాలి. ప్రయత్నం చేస్తే ఏదీ అసాధ్యం కాదు. మరోవైపు అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల నుంచి బయటపడాలి. నదులను శుభ్రం చేసి, అనుసంధానం దిశగా కార్యాచరణ సిద్దంచేయాలి. నదుల్లో ఎప్పుఊ నీరు అందుబాటులో ఉండేలా చూడాలి. యమునా కాలుష్యంపై ఢిల్లీ ఎన్నికల ముందు రోజూ వార్తలే. ఇప్పుడా విషయమే మరచి పోయారు. పాలకులు ఓటుబ్యాంక్ పథకాలు పక్కన పెట్టి ఇలాంటి వాటిని కూడా ఆలోచించాలి. భవిష్యత్ తరాల కోసం మనమంతా ఇప్పటినుంచే అడుగులు వేయాలి. వర్షాభావ పరిస్థితులు పదేళ్లకోసారి తప్పవని నిపుణులు అంటున్నారు. నైరుతి ప్రవేశించినా నేటికీ తగిన వర్షం జాడలేదు. అడపాదడపా అక్కడక్కడా పడుతున్న వర్షం లెక్కల్లోకి రాదు. వర్షాలు ముఖం చాటేస్తే జలాశయాలు వట్టిపోతాయి. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా పంఇంచిన పంటలకు ధరలు రాక నష్టపోతున్నారు. వర్షాలు పడని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్టపోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. నిపుణుల సలహాతో వ్యవసాయరంగాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయగలిగితే దేశం ఆర్థికంగా బలోపేతం కాగలదు. గతంలో లాగా వాగులు వంకలు పొంగే పరిస్థితి లేదు. వర్షాల తీరు ఇలాగే ఉంటే నీటి కష్టాలు తప్పేలా లేవు. ఇలాంటి సందర్భాల్లోనే ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలి. పాలకులకు దూరదృష్టి అవసరం. నదీజలాలలను ఏటా వృధాగా సముద్రంలోకి వదలాల్సిన దుస్థితి నుంచి బయట పడాలి. వాటిని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేయాలి. నదీ జలాలలను దేశం మొత్తానికి అందేలా...ప్రణాళికలు రూపొందించాలి. నదుల అనుసంధానంపై చర్చించాలి. దీనిపై సమగ్ర నివేదికలు రూపొందించాలి. నిపుణలను నియమించి గంగా,యమున,బ్రహ్మపుత్ర నదులను అనుసంధానించే ప్రక్రియ చేపట్టాలి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి. మోడీ తొలినాళ్లలో నదుల అనుసంధానం గురించి మాట్లాడారు. కానీ ఇప్పుడా మాట ఎత్తడం లేదు. ఇకపోతే వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్న సమయంలో వాటిని జలాశయాల్లోకి మళ్లించేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఉన్నకొద్దిపాటు ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. గతంలో వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. ఈ దుస్థితి పోవాలంటే నీటి యాజమాన్యం అవసరం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. అలాగే వ్యవసాయంపై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు పెంచుకునేలా రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను కబ్జాకోరులు మింగిన పాపానికి ఏటా కురుస్తున్న వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగిపోతున్నాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. వర్షపునీటిని ఒడిసి పట్టుకుని ముందుకు సాగేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఇది రాష్ట్రానికి, దేశానికి కూడా వర్తించేలా ఉండాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతి చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటే ఓ పదేళ్లకు కాని ఆచారణలోకి రాదు. వ్యవసాయరంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడి ముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గిపోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా దేశీయంగా నూనెగింజల ఉత్పత్తులను పెంచుకోవాల్సి ఉంది. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. కనీసం ఓ పదేళ్ల పాటు వ్యవసాయరంగ ఉత్పత్తులపై దృష్టి సారిస్తే భారతదేశం ఆర్థకంగా మళ్లీ పుంజుకోగలదు. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. రోజురోజుకూ నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగగలవు.

# ఉపాధి రంగంగా ఫుడ్ ప్రాసెసింగ్



### పటిష్టంగా వ్యవసాయ అనుబంధ రంగం ఉపాధి, ఉద్యోగాలకు ఇదే సరైన మార్గం

న్యూఢిల్లీ : వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారేలా ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అసవరం ఉందని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణమిదేనని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కూలీ కోసం పట్టణాలకు తరలి వెళుతున్న వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని సూచిస్తున్నారు. అలా చేయడంవల్ల ఆధునిక వ్యవసాయరంగం మారగలదని అన్నారు. ఇప్పుడు పండుతున్న పంటలకు కూడా సరైన ప్రాసెసింగ్ యూనిట్లు లేవని అంటున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అంటున్నారు. ఇలాంటి యూనిట్లు పెట్టేవారిని ప్రోత్సహించాలి. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లులను దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాలన్నారు. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారు తున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చ లేక,అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు అనేకమంది మళ్లీ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకునేలా చేయాలి. ఈ క్రమంలో విదేశాలకు భారీగా ఎగుమతి చేసేలా పంటలు పండించగలగాలి. దీంతో మనకు విదేశీమారకం కూడా ఆదా కాగలదు. అలా పంటలు పండించే సత్తా మన రైతాంగానికి ఉందని గుర్తుంచుకోవాలి. మన రైతులనే ప్రోత్సహించి మన పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి.

# పత్తి సాగుకే రైతుల మొగ్గు

### సోయాతో నష్టాలు తప్పవన్న భయం

ఆదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లాలో ఏటా పత్తి సాగుకే రైతులు మొగ్గు చూపుతున్నారు. ఈ ఏడాది పత్తి పంట సాగు వైపే రైతులు మళ్లీ పరుగులు తీస్తున్నారు. గత అనుభవంతోనే ఈసారి పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు అధికంగా ఆసక్తి చూపుతున్నారు.వర్షాధార పంటగా సాగయ్యే పత్తికి జిల్లా వాతావరణం అనుకూలంగా ఉండడంతో పాటు నల్లరేగడి భూముల్లో అధిక దిగుబడులు రావడమే అసలు కారణమని రైతులు చెబుతున్నారు. అధికారులు మాత్రం మిశ్రమ పంటలను సాగు చేస్తేనే మంచి ఫలితా లు వస్తాయని సూచిస్తున్నారు. రైతులు స్వయంగా పత్తి పంటను సాగు చేసిన అనుభవంతోనే ముందుకు సాగుతున్నారు. తొలకరి వర్షాలకే పత్తి పంటను విత్తుతే చీడ పీడల నుంచి తట్టుకుని అధిక దిగుబడులు వస్తాయని పేర్కొంటున్నారు. వాణిజ్య పంటగా పత్తి పంటతో అప్పులు తీరే అవకాశం ఉందని రైతులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా సంప్రదాయ పంటల సాగుతో రైతులకు భారీ నష్టాలు వస్తున్నాయని భావించిన ప్రభుత్వం గత ఏడాది నుంచి పత్తి పంట సాగును ప్రోత్సహిస్తూ వస్తోంది. దీంతో ప్రత్యామ్నాయ పంటలైన సోయా, కంది పంటల సాగు తగ్గుతూ వస్తోంది. పంట చేతికి వచ్చే సమయంలో సోయా, కంది పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతూ లబోదిబో మంటున్నారు. ఇలాంటి పరిస్థితు ల్లో ఈ ఏడాది పత్తి పంటనే సా గు చేసేందుకు జిల్లా రైతులు అ ధికంగా ఆసక్తి చూపుతున్నారు. అయితే అధికారులు భావిస్తున్నట్లుగా మిశ్రమ పంటల సాగు విస్తీర్ణం తగ్గి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం కనిపిస్తుంది.అంచనాలకు మించిన ధరలుఅంతర్జాతీయ మార్కెట్‌లో ధరల ఎచ్చుతగ్గుల కారణంగా పత్తి పంటకు ధరలు ఉండవని ప్రచారం జరిగినప్పటికీ గతేడు పత్తి పంటల ధరలు అంచనాలకు మించి ధర పలికింది. పంట చేతికి వచ్చినప్పటి నుంచి కొనుగోలు ముగిసే వరకు మద్దతు ధరను మించిన ధరలేదక్కాయి. తెల్ల బంగారం సిరులు కురిపించడంతో ఈ సారి కూడా రైతులు పత్తి పంటపై భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. దీంతో ఈ ఖరీఫ్‌లో జిల్లాలో 20వేల ఎకరాలకు పై గా పత్తి పంట సాగు విస్తీర్ణం పెరిగిందని అధికారులే చెబుతున్నారు. ఇప్పటికే రైతులు విత్తనాలను కొనుగోలు చేసి తొలకరి వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఒక ఏడాది నష్టం వచ్చిన మరో ఏడాది ఆదుకోకపోతుందా అనే భావనతో పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అయితే ధరలు భాగానే ఉన్న పెట్టుబడి ఖర్చులు మరింతగా పెరిగి పోవడంతో లాభాలు అంతంత మాత్రంగానే వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. జిల్లా సాగు భూమి విస్తీర్ణం 5 లక్ష ల 71 వేల ఎకరాలు కాగా ఈ సారి 3లక్షల 95వేల 200 ఎకరాలలో పత్తిపంట సాగయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఖరీఫ్ పంటల సాగుకు వ్యవసాయశాఖ అధికారులు ప్రణాళికలను సిద్ధం చేశారు. గతేడా కంటే ఈ ఏడాది సాగు విస్తీర్ణం గణనీయం గా పెరుగనుంది. మూడు నాలుగేళ్లుగా విస్తీర్ణం తగ్గినా గత ఏడాది ధరలు పుంజుకోవడంతో ఈసారి సాగుపై రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.

# ఖరీఫ్ ప్రణాళిక సిద్ధం


### సబ్సిడీపై విత్తనాల సరఫరా

గుంటూరు : ఈ ఏడాది ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం జరుగుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఈ మేరకు ఖరీఫ్ ప్రణాళికలను వ్యవసాయ అధికారులు సిద్ధం చేశారు. తొలకరి జల్లులు కురవగానే వరిసాగు చేసే పొలాల్లో పచ్చి రొట్టె ఎరువు సాగు చేయాలని వ్యవసాయ శాఖ రైతులకు సూచిస్తోంది. గ్రామాల్లో వ్యవసాయ సదస్సులు నిర్వహించి పంటల సాగుపై వ్యవసాయ అధికారులు సూచనలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సబ్సిడీపై రైతులకు పచ్చిరొట్ట ఎరువు సాగుకు విత్తనాలు పంపిణీ వ్యవసాయ శాఖ చేపట్టింది. పిల్లి పెసర, జనుము, జీలుగ విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి ఒకరు తెలిపారు. ఖరీఫ్ సీజన్ పంటల సాగుకు అన్నదాతలు దుక్కులు దున్ని పొలాలను సిద్ధం చేస్తున్నారు. తొలకరి జల్లులు కురవగానే సాగు ఆరంభించేందుకు అన్నదాతలు విత్తన సేకరణలో నిమగ్నమయ్యారు. కోటి ఆశలతో రైతులు పంటల సాగుకు సమయత్తమయ్యారు.గత ఏడాది పంటల సాగు ఆశాజనకంగా ఉంది. సకాలంలో వర్షాలు కురవటం, సాగర్ జలాశయం నిండటంతో వరి, పత్తి, మిరప ప్రధాన పంటలు విస్తృతంగా సాగయ్యాయి. ఈ ఏడాది కూడా సకాలంలో వర్షాలు కురవాలని రైతులు వరుణుడిని ప్రార్థిస్తున్నారు. రుతుపవనాలు ప్రభావంతో మే నెలాఖరుకే వర్షాలు మొదలయ్యాయి. అయితే మధ్యలో మళ్లీ వారం రోజుల గ్యాప్ వచ్చింది.ఈయేడు భార వర్షపాతం నమోదు అవుతుందని వాతావరణశాఖ వెల్లడించింది. గత ఏడాది జిల్లా అంతట పంటల సాగు ఆశాజనకంగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్‌లలో సాధారణ విస్తీర్ణంలో 90 శాతానికి పైగా ఒక్క ఖరీఫ్‌లో పంటలు సాగు అయ్యాయి. గత ఖరీఫ్‌లో వరి, మిరప సాగు గణనీయంగా పెరిగింది. రబీలో కూడా విస్తృతంగా వరి సాగు చేశారు. పత్తి, అపరాల పంటల సాగు గత ఏడాది గణనీయంగా తగ్గింది. సకాలంలో వర్షాలు కురవటంతో గత ఏడాది జూన్ నెలాఖరుకు పత్తి సాగు ప్రారంభమైంది. ఈ ఏడాది పత్తి, మిరప, వరి విత్తనాలను పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. వర్షాలు కురవగానే పత్తి సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. ఈ పరిస్థితి కానరావడం లేదు. పత్తి, మిరప విత్తనాలు పంపిణీ చేయాలంటే విత్తన ఒప్పందం తప్పనిసరి. ఈ పక్రియ ఇంకా ఒక కొలిక్కిరాలేదు. దీంతో విత్తన పంపిణీ జరుగుతుందా లేదా అనే సందేహాలు నెలకొన్నాయి. వరి విత్తనాలు కూడా పంపిణీపై ఇంకా స్పష్టత రాలేదు. డిమాండ్‌కు తగ్గట్టుగా ఏపీ సీడ్స్ వద్ద విత్తన నిల్వలు లేవు. విత్తన డిమాండ్‌పై మండలాల వారీగా వ్యవసాయ అధికారులు నివేదికలు సిద్ధం చేశారు. విత్తన సమస్యలు రైతులను వెంటాడే పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు విత్తన నిల్వలపై దృష్టి సారించాలి. అన్నదాతలు వ్యవసాయ పనులు మొదలు పెట్టారు. వీరి ఆత్రుతను విత్తనాలు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. డిమాండ్ ఉన్న ప్రత్తి విత్తనాల ప్యాకెట్‌ను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో రైతులు అదే బీటీ విత్తనం కొనుగోలుకు మక్కువ చూపుతున్నారు.



# సమయపాలన ముఖ్యం !

తిరుమల : భిష్యత్ కోసం చేసే ఆలోచనలు ఫలించాలంటే కార్యాచరణ కూడా ముఖ్యం. గాలిలో దీపం పెట్టి దేవుడా అంటే కుదరదు. ఒక్కోసారి ప్రణాళికలు విఫలం అవుతుంటాయి. అలాగని అధైర్య పడవద్దు. పదేపదే ప్రయత్నాలు చేయడం కూడా మానవద్దు. భవితకోసం చేసే ఆలోచనలు, కనే కలలు, అభిలాషలు, లక్ష్యాలు, కార్యాచరణ పథకాలు... వేటినైనా ఈ క్షణం నుంచే అమలు పరచాలి. జ్వరానికి ఔషధం ఈ క్షణం నుంచే తీసుకోవాలి. కూతురి పెళ్ళి చేయాలనుకొంటే ఆ శుభకార్యానికి అవసరమైన యత్నాలకు ఈ క్షణమే శు భకరం. ఈ క్షణం ఎలా ఉపయోగి ంచుకొన్నామా అన్నదానిపైనే రాబోయే క్షణాల్లో ఫలితాలు ఉంటాయి. నిన్న అన్నది గతం. రేపు అనేది ఎవరూ ఊహించని రహస్యం. ఈ క్షణాలు ఒక బహుమానం. వాటిని ఆస్వాదించాలి. చింతించడం వల్ల నిన్నటి బాధ తీరదు. ఏమవుతుందోననే దిగులువల్ల రేపు సంభవించే సంఘటనలో మార్పు రాదు. గతానికి, భవితకు వారధి ఈ క్షణం. మన వెనక గతం ఉంది. దానినుంచి నేర్చుకోవాలి. మన ముందు భవిష్యత్తు ఉంది. దానికోసం సిద్ధం కావాలి. కానీ ఈ క్షణం మనది... దానిలో జీవించాలి. క్షణాలు గడిచే కొద్దీ గంట గడచి పోతుంది. గంటలు గడచిపోతే రోజులు గతాలవుతాయి. మనం విశ్రాంతి తీసుకోవలసింది ఎప్పుడంటే... అందుకు బొత్తిగా మనకు సమయం లేనప్పుడే! అందువల్ల సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. సమయపానల మన ప్రణాళికలో భాగం కావాలి.



ఆధ్యాత్మికం

## మున్సిపల్ కమీషనర్ కేకే.నగర్ వాసుల విన్నపం



**యైటింక్లయిన్ కాలనీ.జూన్ 06 (ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం వెంకట్రావు పల్లె (కె.కె. నగర్) గ్రామ ఓటర్లను విడదీయకుండా, ప్రత్యేక డివిజన్ గా గుర్తించాలని విన్నవిస్తూ, శుక్రవారం గ్రామ పంచాయతీ మాజీ ప్రజా ప్రతినిధులు జిల్లా అదనపు కలెక్టర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ జె. అరుణ శ్రీ కి వినతి పత్రం సమర్పించారు. ఉదయం కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ ను కలిసిన గ్రామ మాజీ సర్పంచ్ లు చాట్ల సదానందం, శిలారపు లక్ష్మణ్, నాయకులు బుర్ర శశికళ ముత్యాలు, శంకర్ నాయక్ లు వినతి పత్రం అందజేశారు. గత 10 సంవత్సరాలుగా ఎన్నికలు జరుగక అభివృద్ధికి దూరంగా ఉన్న ఈ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న 3500 ఓటర్లను మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేస్తూ, 3వ డివిజన్ లో కలపి, గందరగోళానికి గురిచేసే పరిస్థితిని పాలకవర్గం కల్పిస్తుందని వినతి పత్రంలో వారు ఆరోపించారు. అలాకాకుండా గ్రామ పంచాయతీ 3500 మంది ఓటర్లను విడదీయకుండా, ప్రత్యేక డివిజన్ గా గుర్తించాలని వారు కమీషనర్ కు విన్నవించారు.

## బిఎంఎస్ ఏరియా కార్యదర్శిగా శ్రీనివాస్ నియామకం



**యైటింక్లయిన్ కాలని.జూన్ 06 (ది క్రైమ్ న్యూస్):** బిఎంఎస్ అనుబంధ సంఘమైన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ రామగుండం రెండవ ఏరియా కార్యదర్శిగా గట్టు శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం స్తానిక యూనియన్ కార్యాలయం జరిగిన ఏరియా ముఖ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. సారంగపాణి, నియామకపు లేఖను ఆయనకు అందజేశారు. రామగుండం ఓసిపి.3 ప్రాజెక్ట్ బేస్ వర్క్ షాప్ లో ఫిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న యూనియన్ సీనియర్ కార్యకర్త గట్టు శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముందుగా తనకు ఏరియా బాధ్యతలు అప్పగించిన బిఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి మండే రమాకాంత్, కోల్ మైన్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సాహసోపేత నిర్ణయాలు, చారిత్రక విజయాలతో మోడీ ప్రభుత్వ పాలన



**గన్నేరువరం, జూన్ 6,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండల కార్యశాల ఆద్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో బీజేపీ మండలాధ్యక్షులు తిప్పర్తి నికేష్, బిజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పుప్పాల రఘు మాట్లాడుతూ.... మోడీ ప్రభుత్వ పాలనలో భారతదేశానికి విశ్వఖ్యాతి లభించి దేశ దిశా దశ మారిందని, నరేంద్రమోడీ సాహసోపేత నిర్ణయాలు, విజయాలతో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి ఆపరేషన్ సింధూర్ లాంటి చారిత్రక విజయంతో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగి పోతుందన్నారు. జాతీయ పార్టీ పిలుపుమేరకు సంకల్ప సాకారం పేరిట చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలను బిజెపి శ్రేణులందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.జూన్ 5 నుండి 15వరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తల్లి పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి అన్ని ముఖ్య కార్యక్రమాలను పూర్తిస్థాయిలో చేపట్టాలని సూచించారు. 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ విజయవంత పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా చేపట్టిన భారత త్రివిదదళాలకు, ప్రధాని మోదీ కి అభినందనలు, కృతజ్ఞతలు తెలుపారు. కార్యక్రమంలో కన్వీనర్ ఎలెటి చంద్రారెడ్డి, కో కన్వీనర్ పుల్లేల రాము, మచ్చ బాలరాజు,అటికం రామచంద్రం,బండి తిరుపతి,నందికొండ సురేందర్ రెడ్డి,కాంతాళ రాజిరెడ్డి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి ,నందికొండ స్వామి రెడ్డి ,గీకురు అంజయ్య ,గుంటుకు లక్ష్మీపతి ,కనుకుంట్ల విష్ణు, విలాసారం రాములు, దొంగల జగన్, జి నరసింహస్వామి, సిహెచ్ అమర్ పాల్గొన్నారు.

## దుద్దెనపల్లిలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



**మానకొండూర్, జూన్ 6,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరుగారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు శుక్రవారం భూమి పూజ చేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంచాల రాజయ్య, మాజీ ఎంపిటిసి ఆకుల నర్సింగరావు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కనకం కుమార్, కార్యదర్శి ఆనంద్, హౌసింగ్ ఏ.ఈ మహేష్, నాగపూరి తిరుమల,గౌడిశాల రాజయ్య, కనకం కొమురయ్య, మ్యాధరి తిరుపతి, చిరంజీవి, లింగమూర్తి, రాజు, ఎల్లయ్య, రేణుక ఇందిరమ్మ కమిటీ సభ్యులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రతి ఆలోచన రైతుల బాగు కోసమే....

- రైతును రాజుగా చేసే దిశగా గత సర్కార్ కృషి - ఆయిల్ ఫాం ఫలాలతో రైతుల ఆర్థికాభివృద్ధి
- కాంగ్రెస్ పాలనలో ఆకాశం వైపు చూస్తున్న రైతులు - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్







**ముత్తారం.జూన్.06.(ది క్రైమ్ న్యూస్):** ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన రైతుల బాగు కోసమేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో గత బీఆర్ఎస్ సర్కార్లో ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన నాంసాని సమ్మయ్య అనే రైతు సాగు చేసిన ఆయిల్ ఫాం తొలి పంట దిగుబడిని ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలోచన చేశారని ఆయన గుర్తు చేశారు. మొట్టమొదటగా 24గంటల విద్యుత్, రెండో విడతగా నీళ్లు ఇచ్చిన కేసీఆర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పెట్టుబడి సాయం అందించారని ఆయన తెలిపారు. ఒకే పంటకు పరిమితమైన రైతులు సరైన దిగుబడి రాక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, పంట సాగు విధానంలో మార్పు వస్తే బాగుంటుందనే గొప్పగా ఆలోచన చేశారన్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటిసారి ఆయిల్ ఫాం సాగుకు ప్రోత్సాహం అందించారని ఆయన గుర్తు చేశారు. జిల్లాలోని ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్కు చెందిన నాంసాని సమ్మయ్య ముందుకు వచ్చి ఆయిల్ ఫాం పంట సాగు చేశారని, మూడేళ్ల తర్వాత పంట చేతికి వచ్చిందన్నారు. ఈ పంట 35 ఏండ్ల వరకు దిగుబడి ఇస్తూనే ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని అన్నారు.కేసీఆర్ ఆలోచనలు ఎంత గొప్పగా ఉంటాయో...ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలని ఆలోచన చేసిండో అర్థం అవుతుందన్నారు. అయితే ఈనాడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో రైతులు మళ్లీ ఆకాశం వైపు చూసే పరిస్థితులు నెలకొన్నాయని, కరెంటు నీళ్లు అందడం లేదని, కనీసం పెట్టుబడి సాయం కూడా ఇవ్వకపోవడం అనేక విధాలుగా రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అప్పులు చేసి సాగు చేసిన పంటను అమ్ముకోవడానికి నానా తంటాలు పడాల్సి వస్తుందని, కనీసం పంట కొనేవాళ్లు కరువయ్యారని ఆయన అన్నారు. కేసీఆర్ ప్రతి ఆలోచన రైతులకు మేలు చేశారని, అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాయని ఆయన ఈ సందర్బంగా స్పష్టం చేశారు.

# ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

- ఆయిల్ ఫామ్ తోటను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 06, (ది క్రైమ్ న్యూస్):** ఆయిల్ పామ్ సాగు కు రైతులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం రోజున జిల్లాలో ఆయిల్ ఫామ్ మొదటి పంటగా 4 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మొదటి ఆయిల్ ఫామ్ గెలల కోతకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుకు రైతులందరూ ముందుకు రావాలని, ఆయిల్ ఫామ్ సాగు తో రైతులకు అనేక లాభాలు ఉన్నాయని అన్నారు. ఆయిల్ పామ్ సాగు అవసరమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన పత్తి శ్రీనివాసరెడ్డి అనే రైతు సెప్టెంబర్ 2011లో 2.50 ఎకరాలలో 150 చెట్లు నాటడం జరిగిందని, నాలుగు సంవత్సరాల తర్వాత కోతకు రావడం జరిగిందని, ఇదే స్ఫూర్తిని తీసుకొని మిగతా రైతులకు కూడా ఆయిల్ ఫామ్ ఏర్పాటుకు ముందుకు రావాలని అన్నారు. రైతుల సమస్యలు ఏమైనా ఉంటే తమకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. రైతులు కలెక్టర్ సూచన మేరకు ఉపాధి హామీ పథకంలో కూడా అంతర కృషికి కలుపు తీయడం చేర్చాలని, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని త్వరగా ప్రారంభించాలని రైతులు కలెక్టర్ కు విన్నవించారు. రైతుల సమస్యల మేరకు కోతకు పూర్తయిన ఆయిల్ ఫామ్ రైతులకు త్వరగా డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మన జిల్లాలో వచ్చే సంవత్సరం మార్చిలోగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పూర్తి అవుతూ ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఆనంతరం గేలల కోత పూర్తయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీకి తీసుకెళ్తున్న వాహనానికి జిల్లా కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. మరియు శ్రీనివాస్ రెడ్డి పొలంలో ఆయిల్ ఫామ్ మొక్కను నాటారు. ఈ ఆయిల్ ఫామ్ తోట వేసినందుకు శ్రీనివాసరెడ్డి దంపతులను జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించారు.ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, తహసిల్దార్ జగదీశ్వర్ రావు, ఆయిల్ ఫామ్ కంపెనీ సీఈవో కేసు కళ్యాణ్ కర్, అర్టికల్చర్ అధికారి మహేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి

- మూలసాల, పెగడపల్లి గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను సందర్శించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం లోని మూలసాల గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు, కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామపంచాయతీ లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్లో నమోదు చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసిల్దార్ రాజయ్య, కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జగదీశ్వర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిపోయిన డంపర్లు, ఉత్పత్తికి అంతరాయం



**యైటింక్లయిన్ కాలని. జూన్ 06 (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం ఓసిపి.3 ప్రాజెక్ట్ క్వారీ లో దుమ్ము మయమైన హాల్ రోడ్ల కారణంగా, శుక్రవారం ఉదయం వంద టన్నుల డంపర్ల ఆపరేటర్లు ఒక గంట సమయం పాటు డంపర్లను నిలిపివేశారు. ఫలితంగా ఓబీ (మట్టి) తరలింపు పనులు నిలిచి పోయి, ఓబీ ఉత్పత్తికి నష్టం వాటిల్లింది, ఉదయం మొదటి షిఫ్ట లో క్వారీలో వంద టన్నుల డంపర్లతో ఓబీ తరలింపు పనులు జరుగుతున్న ఓబీ బెంచ్ నుండి, డంపింగ్ యార్డుకు వెళ్లే హాల్ రోడ్ల పై, వాటర్ స్ప్రే చేయక, హాల్ రోడ్ల దుమ్ము లేచి రోడ్లు కనిపించక పోవడం వల్ల ఆపరేటర్లు వాటర్ స్ప్రే చేసేంతవరకు డంపర్లు నిలిపివేశారు. బొగ్గు ఉత్పత్తుల సాధనకు మూలమైన మట్టి తరలింపు పనులు నిలిచిపోవడం వల్ల బొగ్గు ఉత్పత్తి వెలికితీసే పనులకు అంతరాయం ఏర్పడింది. ఇక ఈ సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కేంద్ర కమిటీ కార్యదర్శి కే రాజారత్నయ్య మాట్లాడుతూ.. నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలంటూ, వెంటబడి వేగిరం చేస్తున్న సంబంధిత అధికారులు, ఉత్పత్తి ప్రమాణాల్లో కీలకమైన హాల్ రోడ్ల ను చదును చేసేందుకు గ్రేడర్లను, దుమ్ము అదుపు చేసేందుకు వాటర్ ట్యాంకర్లను అందుబాటులోకి తేవడంలో నిర్లక్ష్య ధోరణిలను అవలంబిస్తున్నారని ఆరోపించారు. ఉత్పత్తుల సాధన పై చూపించే శ్రద్ధను అందుకు వినియోగించే అవసరమైన యంత్రాలను, హాల్ రోడ్లు, వాటర్ స్ప్రే పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని గుర్తుతెరగాలని ఆయన హితువు పలికారు.

# నిరుపమాన త్యాగానికి నిదర్శనం

# ఈదుల్ జుహా పండుగ

- ఉత్కృష్ట త్యాగం ఉన్నతికి మార్గం
- పెగు బంధం కన్న భక్తి భావం మిన్న
- మహమ్మద్ ఇక్బాల్ ఈద్గా దర్గా కమిటీ అధ్యక్షులు బిజిగిరి షరీఫ్

**జమ్మికుంట జూన్ 6 (ది క్రైమ్ న్యూస్):** ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే పండుగలలో ఈదుల్ జుహా కు ప్రత్యేక స్థానం ఉంది. ఇస్లామీయ చరిత్ర ప్రకారం జిల్ హజ్ మాసంలోని పదవ రోజున జరిగే చాలా ప్రాముఖ్యం గల పండుగ ఈదుల్ జుహా. దీన్నే బక్రీద్ పండుగ అని అంటారు. ముస్లింల మూల స్తంభాలలో మొదటిది కల్మా (విశ్వాసం), నమాజ్, రోజా (ఉపవాస దీక్షలు), జకాత్, ఐదవది హజ్ ఉన్నాయి. హజ్ అనగా పవిత్ర యాత్ర అని అర్థం. హజ్ అనే ఆరాధనలో ప్రజలు తన జీవిత కాలంలో కాబా గృహాన్ని ఒక్కసారైనా దర్శించుకునే సంకల్పంతో ఉంటారు. ఇది తన జీవితకాలంలో తప్పనిసరిగా ఒక్కసారి దర్శించుకోవాలి. మానవాళికి మార్గదర్శకం వహించడానికి దైవం తరఫున ప్రభవించిన ప్రవక్తలలో హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలామ్ ఒకరు. గ్రంథ జనులకు ఆయన మూలపురుషుడు. నేడు ఇరాక్ గా పిలువబడుతున్న దేశంలో 5 వేల సంవత్సరాలకు పూర్వం హజ్రత్ ఇబ్రాహీం ప్రవక్త జన్మించారు. ఆయన అన్ని వేళల దైవం వైపు మరలేవారు. ఏకేశ్వరవాదం నచ్చని ఆయన జాతి ప్రజలు ఆయనపై కక్ష కట్టారు. ప్రారంభంలో ఆయన భగభగమండే ?? అగ్నిలో పడద్రోశారు. చివరకు ఆ దేశం నుంచి బహిష్కరించారు. ఆనంతరం ఆయన ధర్మప్రచారం చేసుకుంటూ దేశాటన చేసేవారు. వయస్సు మీద పడుతున్న కొద్దీ సంతానం లేని బెంగా ఆయన్ను వేధించింది. నిజ ధర్మాన్ని విశ్వ వ్యాప్తం చేసేందుకు తనకు సంతానాన్ని ఒసంగమని ఆయన అల్లాహ్ కు ప్రార్థించేవారు. 86 సంవత్సరాల పండు ముదుసలి వయస్సులో హజ్రత్ ఇబ్రాహీంకు దైవం వారసుని ప్రసాదించాడు. పుత్రుడిని పొంది ఆనందడోలికల్లో తేలియాడుతున్న ఇబ్రహీం త్యాగశీలతను విశ్వ ప్రభు పరీక్షించదలిచాడు. దైవ ప్రసన్నత కోసం తనయుని ఎడారిలో వదిలి వేయమని దైవాజ్ఞ



అవుతుంది. దైవ ప్రసన్నతే ముఖ్యంగా భావించినా హజ్రత్ ఇబ్రహీం తన భార్య బిబి హజారాను కొడుకు హజ్రత్ ఇస్మాయిల్ ను ఎడారి ప్రాంతంలో వదిలి వేస్తారు. వారికి సమకూర్చిన అన్న పానీయాలు అయిపోగా తల్లి,బిడ్డ ఆకలితో అలమటించసాగారు. ఆ నిర్జన ప్రదేశంలో తమనెవరైనా ఆదుకుంటారేమోనని ఆదుర్దాతో బిబి హజారా ఆ ప్రాంతమంతా కలిదిరుగుతుంది. అక్కడే ఉన్న "సఫా" "మర్వ" కొండలపైకి ఎక్కిదిగుతూ గుక్కెడు నీళ్లు అయినా దొరికితే బాగుండునని అలమటించేది. అప్పుడు దైవానుగ్రహం మేరకు అక్కడ హజ్రత్ ఇస్మాయిల్ కాలి మడమల వద్ద ఒక నీటి ఊట చిమ్ముతుంది. ఆ నిర్జలమైన ఎడారిలోని నీటి చెలిమేను సృష్టించారు. ఇప్పటికీ హజ్ యాత్రలో ముస్లింలు పవిత్ర జలంగా సేవించే ఆ నీటి చెలిమే పేరే ఝుం..ఝుం. అదే ఊట ఒక సెలయేరుగా మారి నేటికి స్థిరంగా ఉంది. హజ్ యాత్రకు వెళ్లే లక్షలాదిమంది ఆ పవిత్ర జలాన్ని సేవించడమే గాక తమ దేశాలకు తీసుకువెళ్తారు. తర్వాత కొంతకాలానికి హజ్రత్ ఇబ్రహీం తన భార్యా బిడ్డలను కలుస్తారు. హజ్రత్ ఇబ్రహీం మరోమారు విషమ పరీక్షను ఎదుర్కోవాల్సి వస్తుంది. తన ముద్దుల తనయున్ని దైవ ప్రసన్నత కోసం బలిస్తున్నట్లు ఇబ్రహీం కలగంటారు. తన స్వప్నాన్ని నిజం చేయదలచి తనయుడు హజ్రత్ ఇస్మాయిల్ వివరిస్తారు. తండ్రికి తగ్గ ఆ తనయుడు తన ఆత్మార్పణలోనే దైవ ప్రసన్నత ఇమిడి ఉంటే తాను సర్వదా సంసిద్ధుడని, ఆజ్ఞాపించిన ఆ అల్లాహ్ నే నాకు సహనం వహించే సద్బుద్ధిని ప్రసాదిస్తాడని సమాధానమిచ్చాడు. ఇస్మాయిల్ నోట ఈ మాట విన్న ఆ తండ్రికి కళ్ళ వెంట ఆనందభాష్పాలు జలజల రాలాయి. కేవలం కలలో కనిపించిన సంకేత దృశ్యాన్ని దైవజ్ఞ గా భావించి,ఓ తండ్రి కన్న కొడుకును దైవ మార్గంలో అర్పించడానికి సిద్ధపడడం, అదేవిధంగా కన్న తండ్రి కలను సాకారం చేయడానికి ఓ కొడుకు ప్రాణత్యాగానికి సంసిద్ధుడవడం మానవ జాతి చరిత్రలోనే ఓ అపూర్వమైనా, అద్భుతమైన పరిణామం. తండ్రి కొడుకులు ఈ చర్యకు దేవుడు ఎంతగానో సంతోషించాడు. హజ్రత్ ఇబ్రహీం కళ్లకు గంతలు కట్టుకొని దైవ మార్గంలో కొడుకు జిబాహ్ చేయడానికి సిద్ధ పడతారు. అప్పుడు దైవవాణి వినిపిస్తుంది. ఓ ఇబ్రహీం నీవు నీ కలను నిజం చేసి చూపించావు. దైవసందేశం విన్నా ఇబ్రహీం కళ్ళ గంతలు తీసి చూస్తారు. తన కుమారుడికు బదులు గొర్రెపోతు జిబాహ్ చేయబడి ఉండటం తన కుమారుడు హజ్రత్ ఇస్మాయిల్ తేజంతో వెలిగిపోవడం చూసి ఆనందపడతారు. సర్వ మానవాళికి ఆయన నాయకుడిగా చేస్తారు. హజ్రత్ ఇబ్రహీం చేసిన మహోన్నత సాంప్రదాయాన్ని కొనసాగింపుగా నేటికి ముస్లింలు తమ విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తిస్తుంటారు. అదే ఖుర్బానీ. ఖుర్బానీ చేసిన జంతువు మాంసాన్ని మూడు భాగాలు చేసి ఒక భాగం బంధుమిత్రులకు పంచాలి. ఒక భాగం నిరుపేదలకు, మిగిలిన భాగం ఇంటి కోసం వాడుకోవాలి. ఇబ్రహీం ఆరాధన కోసం నిలబడిన ప్రదేశాన్ని శాశ్వత నమాజ్ స్థలంగా చేసుకోమని ప్రపంచ మానవాళి అల్లాహ్ ఆదేశించాడు. సృష్టి కర్త ఆజ్ఞ మేరకు ఆయన మార్గంలో అద్వితీయమైన త్యాగానికి సిద్ధపడిన పరివారం త్యాగనిరతి ఈ పర్వదినాన్ని నేపథ్యం. ప్రాణం కన్నా మిన్నగా ప్రేమించిన కన్నబిడ్డను దైవ మార్గంలో త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ తల్లి బిబి హజారా, తండ్రి హజ్రత్ ఇబ్రహీం తనను తాను దైవ ప్రసన్నత కోసం సమర్పించుకునెందుకు సిద్ధపడిన తనయుడు హజరత్ ఇస్మాయిల్ ల అద్వితియ బలిదానం ఈ పండుగలోని ప్రాశస్త్యం. నమ్మిన విశ్వాసాలకు అనుగుణంగా దైవ పరీక్షలకు ఎదురు నిలిచి హజరత్ ఇబ్రహీం చెరగని ముద్ర వేసుకుని ముస్లిం సోదరుల హృదయాల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్న మహోన్నత వ్యక్తిగా ఎదిగారు. పవిత్ర మక్కాలో హజ్ యాత్ర ఇస్లామిక్ సంవత్సరాది ప్రకారం జిల్ హజ్ మాసంలోని పదవ రోజున జరిగే బక్రీద్ పండుగనాడు విశ్వాసులందరి హృదయాలు ఇబ్రహీం త్యాగనిరతిని తలుచుకుంటూ పులకించిపోతాయి. ఇదే రోజున పవిత్ర మక్కా నగరంలో "హజ్" ఆరాధనోత్సవం జరుగుతుంది. మక్కాను సందర్శించే స్తోమత లేని వాళ్ళు తాము ఉన్నచోటనే ప్రత్యేక నమాజులు చేస్తారు. ఖుర్బాని ఇచ్చి అల్లాహ్ విశ్వాసానికి పాత్రులవుతారు.

# జర్నలిస్టుల పిల్లలకి ఫీజు మినహాయించాలి

- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు
- జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ మొండయ్యకు వినతి

**హుజురాబాద్ జూన్ 6 (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు జిల్లా పరిధిలోని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు మినహాయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ శ్రీరామ్ మొండయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ... జర్నలిస్టులు సరైన వేతనాలు లేక కనీస ఉద్యోగ భద్రత లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అనేక మంది జర్నలిస్టులు విద్యార్థుల ఫీజులు చెల్లించలేని పరిస్థితులలో ఉన్నారన్నారు. జిల్లాలో అనేకమంది విలేకరులు జర్నలిజంలో నిబద్ధతతో పని చేస్తున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో గుర్తింపు పొందిన జర్నలిస్టు పిల్లలకు జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యా ఫీజు మినహాయింపు కల్పించాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించే విధంగా ఆదేశాలు జారీ చేసి జర్నలిస్టులకు అండగా నిలవాలని డిఈవో కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయం పై డిఈవో సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్



జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, కొమ్ము గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శంకర్, జర్నలిస్ట్ నాయకులు గౌతమ్, జి నరేష్, సుదర్శన్ రెడ్డి, ఆర్ శంకర్ రెడ్డి, జి కిరణ్, దీక్షిత్, తిరుపతి, ఎం సతీష్, ఏ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# అంకుషాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూములను కాపాడాలి

- కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్



**జమ్మికుంట జూన్ 6 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో గల సర్వేనెంబర్ 570లో ప్రభుత్వ భూములను కాపాడాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వరులూరి కిషోర్ అన్నారు. జమ్మికుంట తహసిల్దార్ వెంకట్ రెడ్డికి ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో టిడిపి ప్రభుత్వం అప్పటి ప్రభుత్వం నిరుపేద కుటుంబానికి చెందినటువంటి అందరికీ 180 గజాల చొప్పున ఇవ్వడం జరిగింది, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వం అండదండలతో కొంతమంది వ్యక్తులు నాయకులు ఒక మూటగా ఏర్పడి ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తున్నారని అదేవిధంగా కొన్ని గుంటలలో అక్రమ కట్టడాలు కడుతున్నారని కావున జిల్లా కలెక్టర్ గారు ప్రభుత్వ అధికారులు స్పందించి సమగ్ర విచారణ చేసి ప్రభుత్వ భూమినీ కాపాడాలని లేనియెడల కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేయబడతామన్నారు.

# ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ..



**జమ్మికుంట జూన్ 6 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి మరియు ధర్మారం ఏరియాలలో పలువురు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారు ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసి భూమి చేసుకున్నారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని లబ్ధిదారులకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. దేశిని కోటి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరం నుండి సొంత ఇల్లు లేక కిరాయి ఉంటున్న నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో నిరుపేదల కళలను సహకారం చేస్తూ వాళ్ళ పెదాలపై చిరునవ్వును చూడాలని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడతల ప్రణవ బాబు కు ఈ ప్రాంత ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకుడు సాయిని రవి తాజా మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న. మారేపల్లి బిక్షపతి. పిట్టల శ్వేతా రమేష్. దేశిని రాధా సదానందం. కాంగ్రెస్ నాయకులు ముద్దు మల్ల రవి పోతుల శ్రీనివాస్ వినయ్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో సొంతింటి కళ సాకారం



**ఇల్లంతకుంట, జూన్ 6,(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పత్తికుంట పల్లేలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు ఎల్కపెల్లి రేణుక, బోయిని పద్మ, బట్టు రేణుక, జుట్టు రాజమణీ ల ఇండ్ల నిర్మాణానికి కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి స్థానిక ఎంపిడిఓ వై.శశికల భూమి పూజ చేశారు. ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కళ సాకారమవుతుందని కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి గుడిసె అయిలయ్య, హౌజింగ్ ఏఈ శ్రీజ, కార్యదర్శి సాయిసుధ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోడ తిరుపతి రెడ్డి, జుట్టు నగేష్, ఎగుర్ల కనుకయ్య, అలువాల పద్మయ్య, బోడ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో విద్యను వ్యాపారంగా నిర్వహిస్తున్న ప్రైవేటు యాజమాన్యం

- చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న వంశీకృష్ణ - బి ఆర్ ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గ యువజన విభాగ అధికార ప్రతినిధి



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** రామగుండం నియోజకవర్గం లో ఉన్నటువంటి కొన్ని ప్రైవేట్ స్కూల్స్ మరియు కళాశాలలకు సంబంధించినటువంటి సరైన ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకున్నా, మరియు సేఫ్టీ రూల్స్ పాటించకుండా స్కూల్స్ కళాశాల లను నిర్వహిస్తూ. వివిధ రకాలుగా తల్లిదండ్రులను ఆకర్షించే పేర్లు సీబీస్ సెలబస్ టాలెంట్ స్కూల్స్, ఐఐటీ, నీట్ సంబంధిత ఫ్యాకల్టీ లేకుండా స్కూల్ల,కాలేజీ ల పేర్ల తో నిబంధనలకు విరుద్ధంగా బుక్స్, డ్రెస్సులు, షూలు అధిక ధరలకు విక్రయిస్తూ ..వ్యాపారం నిర్వహించడమే కాకుండా విద్యార్థులను మరియు తల్లిదండ్రులను అధిక ఫీజుల వసూలు తో దోచుకుంటూ వారిని మనోవేదనకు గురి చేస్తున్న ప్రైవేటు స్కూల్స్, కాలేజీలపై ఎమ్ ఈ ఓ మరియు డి ఈ ఓ దృష్టి పెట్టాలని కోరుకుంటున్నము. అదే విధంగా స్కూల్స్ కానీ కాలేజీలు కానీ అధిక ధరలకు బుక్స్ విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బూరుగు వంశీ కృష్ణ డిమాండ్ చేశారు.

# పారిశుద్ధ్య కార్మికులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి అన్న ప్రసన్న కుమారి



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** రోగ లక్షణాలు లేకపోయినా ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అన్న ప్రసన్న కుమారి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం రామగుండం పట్టణ ఆరోగ్య కేంద్రంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం అపరిశుభ్ర పరిస్థితుల్లో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు వ్యాధుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రతి నెలా పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ సంధర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రామగుండం నగర పాలక సంస్థ తరఫున ఔట్ పేషంట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు షాదిక్ , సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, మెప్మా కమ్యూనిటి ఆర్గనైజర్లు శ్వేత, ఊర్మిళ , ప్రియ దర్శిని సానిటరీ జవాన్ సోమేశ్వర్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ మెరుపు దాడులు.. బెల్లం పానకం ధ్వంసం



**ముత్తారం.జూన్.06.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఇటీవల ఎక్సైజ్ శాఖ అధికారులు వరుస దాడులు నిర్వహిస్తున్నారు. మండలంలోని ఖమ్మంపల్లి,అడవిశ్రీరాంపూర్ గుట్టల్లో నాటుసారా తయారీకి ఉపయోగించే ముడి సరకులు అయినా 200 లీటర్ల ఇప్పపువ్వు బెల్లం పానకాన్ని గుర్తించి ధ్వంసం చేశారు.అదేవిధంగా నాటుసారా విక్రయిస్తున్న ఇద్దరిని ముత్తారం తహసీల్దార్ మధుసూధన్ రెడ్డి ఎదుట సంవత్సర కాలానికి లక్ష రూపాయల పూచికత్తుతో బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్ తెలిపారు. మండలంలో నాటు సారా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,ఎవరికైనా సమాచారం తెలిస్తే 8712658820 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## సింగరేణి ఎన్.సి.ఓ.ఎ క్లబ్బు కార్యవర్గం ఎంపిక






**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** స్థానిక సింగరేణి ఎన్.సి.ఓ.ఎ ఆఫీసర్స్ క్లబ్ నూతన కార్యవర్గం శుక్రవారం ఎంపికైంది. క్లబ్ కార్యదర్శిగా ఏరియా రక్షణ అధికారి ఎస్. సంతోష్ కుమార్, జూనియర్ కార్యదర్శిగా ఏరియా వర్క్ షాప్ డి.వై.ఎస్.ఇ ఎస్. ఈశ్వర్ రెడ్డి, కోశాధికారిగా డీ.జీ.ఎం ఐఇ బిటి. మురళీకృష్ణ, సాంస్కృతిక కార్యదర్శిగా ఓసిపి.త్రీ బేస్ వర్క్ షాప్ ఎస్ఇ ఎం. జనార్ధన్, క్రీడా కార్యదర్శిగా ఎంఆర్ఎస్ డి.వై.వైస్.ఇ నరసింహమూర్తి, మహిళా ప్రతినిధిగా మేనేజ్మెంట్ ట్రైనీ సిస్టమ్స్ ఐటీ డిపార్ట్మెంట్ ఎం. అశ్విని ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమను ఎన్నుకున్న క్లబ్బు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ గ్రామాన ఘనంగా ఎమ్మార్పీఎస్ వార్షికోత్సవ వేడుకలు




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జులై 7న ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహిద్దామని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు మంథని చందు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణం కార్యాచరణపై చర్చించారు. నెల రోజులపాటు ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణమే లక్ష్యంగా శ్రమిద్దామని ప్రతినబూనారు. నూతన కమిటీల ఏర్పాటుతో సైన్యంలా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశవ్యాప్తంగా మరో పోరాటానికి సిద్ధమవుదామని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్, ఎమ్మెస్పీ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వర రావు మాదిగ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు మంథని చందు మాదిగ, ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి మండల ఇంచార్జ్ అంబాల నరేష్ మాదిగ, పల్లె బాపు, మడిపల్లి దశరథం, కొండల రాజేందర్, కాసిపేట రాజయ్య, కన్నూరి ధర్మేందర్, అగ్గిమల్ల కొమురయ్య, తిప్పరాపు లక్ష్మణ్, కేక్కర్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం... అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న...



**సుల్తానాబాద్, జూన్ 06( ది క్రైమ్ న్యూస్):** అన్ని దానాల కన్నా అన్నదానం మిన్నా అని సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్ అన్నారు , శుక్రవారం సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల కేంద్రంలో కందుకూరి ప్రకాష్ రావు పద్మ దంపతుల పెళ్లిరోజు ను పురస్కరించుకొని వికలాంగుల కు అన్నదానం చేయడం జరిగింది, ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని, ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లి రోజులను పురస్కరించుకొని వికలాంగుల కు అన్నదానం చేయాలన్నారు, ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయటంలో ఎంతగానో తృప్తి ఉంటుందన్నారు. అమెరికాలో పెళ్లి రోజు వేడుకలు జరుపుకుంటున్న ప్రకాష్ రావు పద్మ దంపతులకు వికలాంగులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డి ఎల్ పి ఓ అబ్దుల్ షమీం, కాంగ్రెస్ పార్టీ యువ లీడర్ బిరుదు కృష్ణ , సీనియర్ జర్నలిస్టు లు సామల హరికృష్ణ, కొమురవెల్లి భాస్కర్, యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్, సాజిద్ సెంటర్ ఇంచార్జ్ శ్రీనివాస్ సభ్యులు దేశెట్టి రమేష్ తో పాటు పలువురు ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి జన్మదిన వేడుకలు




**మానకొండూర్, జూన్ 6,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ ఆరెపల్లి మోహన్ జన్మదిన వేడుకలను శుక్రవారం జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గసిగంటి సంపత్, కొండ్ర శంకర్, తాజ్ ,అపరాధి శ్రీనివాసరావు ,నడిగోట్టు క్రాంతి ,రాజిరెడ్డి, భూమయ్య , స్వామి, చంద్రయ్య, రొడ్డ రాజు, ఆంజనేయులు, సాగర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పిల్లలకే ఉద్యోగ అవకాశాలు ఎక్కువ

- ఊషన్నపల్లి గ్రామంలో ఉపాధ్యాయుల ఇంటింటి సర్వే నిర్వహణ
- తల్లిదండ్రులు డబ్బులు వృధా చేసుకోవద్దని సూచన



**సుల్తానాబాద్, జూన్ 06( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా, కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లిలోని ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిధిలో హెచ్.ఎం ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్ శుక్రవారం బడిబాటలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతల గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పిల్లలకు ఉద్యోగం, విద్యా, ఉపాధి రంగాల్లో అధికంగా అవకాశా లుంటాయని ఉపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య అమృత సురేష్ కుమార్ లు అన్నారు. గ్రామంలోని పిల్లలందరినీ ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని తల్లిదండ్రులను కోరారు. డబ్బులు పెట్టికొనే ప్రైవేటు విద్య మనకు అవసరం లేదని, దానిపట్ల తల్లిదండ్రులు, ప్రజలు మోజు విడనాడాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉచిత నాణ్యమైన విద్యతో పాటు శాస్త్రీయమైన విద్యా విధానాన్ని అమలు చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో అద్భుతమైన ఫలితాలను సాధిస్తున్నట్లు వారు వివరించారు. ఇటీవల విడుదలైన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాల పిల్లలే టాపర్లుగా నిలిచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కష్టపడి సంపాదించిన డబ్బును తల్లిదండ్రులు ఫీజుల పేరిట వృధా చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఊరికే రావని, ప్రతి పైసా ఎంతో విలువైందనే విషయాన్ని తల్లిదండ్రులు గుర్తుంచు కోవాలన్నారు. ప్రైవేట్ స్కూళ్ళ కంటే ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చదువులో, సౌకర్యాల్లో ఎంతో మెరుగ్గా ఉందని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చేర్పించాలని ఈర్ల సమ్మయ్య, సురేష్ లు కోరారు. ఊషన్నపల్లి పాఠశాల పిల్లలు అన్ని అంశాల్లో అద్భుతమైన ప్రగతిని సాధిస్తున్నారని, పాఠశాలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా "బెస్ట్ స్కూల్ అవార్డు", జిల్లా విద్యాశాఖాధికారి చేతులమీదుగా "చాంపియన్ స్కూల్ అవార్డు" అందుకున్నట్లు వారు గుర్తు చేశారు. ఈ విద్యా సంవత్సరంలో యూకేజి నుంచి 5వ తరగతి వరకు పిల్లలకు హిందీ భాషను ప్రవేశపెడుతున్నామని, కంప్యూటర్ ఆధారిత విద్యను అందిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమలో హెచ్.ఎం ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్, మాజీ ఎంపీటీసీ కదురు మానస సతీష్ లు, ముసుకు మధుకర్, నోముల కిరణ్ యాదవ్, కొమ్ము నరేష్, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, యువతీ, యువకులు, పలువురు పాల్గొన్నారు.

# సమాజానికి ప్రభుత్వ పాఠశాలలు టీకా లాంటివి

- జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ మొండయ్య



**మానకొండూర్, జూన్ 6,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం అన్నారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నలుమాసు సుదర్శనం ఆద్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ మొండయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..... విద్యార్థులకు చదువుతో పాటు సంపూర్ణ వికాసానికి తోడ్పడే అంశాలు ప్రభుత్వ పాఠశాలలో బోధిస్తారని, ప్రస్తుతం ఎదుగుతున్న యువతీ, యువకులు చిన్నచిన్న కారణాలకే ఆత్మహత్య చేసుకుంటున్నారని, ప్రస్తుత సమాజానికి ప్రభుత్వ పాఠశాలలు టీకా లాంటివని రాభోయే రుగ్మతలు గుర్తించి సమాజం చక్కటి మార్గంలో నడిచేందుకు ప్రభుత్వ పాఠశాలలను బలపేతం చేయాలని కోరారు. ఎంఈఓ మధుసూదనాచారి మాట్లాడుతూ..... రకరకాల కారణాలతో మధ్యలో చదువు మానివేసిన విద్యార్థులకు ఉల్లాస్, ఓపెన్ స్కూల్ ద్వారా చదువుకునే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష క్వాలిటీ కో-ఆర్డినేటర్ కర్ర అశోక్, మాజీ సర్పంచ్ బొట్ల కిషన్, ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు సులోచన ,గొల్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు రమాదేవి, అంగన్వాడీ పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతు అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలలి..

- భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను తీర్చాలా చూడాలని..
- మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం




**శామీర్ పేట, జూన్ 06 (ది క్రైమ్ న్యూస్):** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం సూచించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడు చింతలపల్లి మండలం జగన్ గూడ గ్రామంలో నిర్వహించిన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన వారి దరఖాస్తులను కలెక్టరు నేరుగా పరిశీలించి వివరంగా వారికి సమాధానాలు ఇచ్చారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. సదస్సు నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. రైతులు అందించిన దరఖాస్తులను, సిబ్బంది పనితీరును పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ధరణిలో పెండింగ్ ఉన్నవా, లేవా అని ముందుగా అడిగి తెలుసుకుని, ధరణిలో పెండింగ్ లో ఉంటే ధరణి లో ఉన్న నంబరు ఆ ధరఖాస్తు పై వేసి ఆన్ లైన్ లోనే వాటిని పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. అనంతరం నర్సంపల్లిలో నిర్వహిస్తున్నరెవెన్యూ సదస్సును కూడా పరిశీలించి కలెక్టరు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. ఈ సదస్సులో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహాలు ఎంఆర్ఓ నర్సింహారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## నుస్తులాపూర్‌లో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం

**తిమ్మాపూర్, జూన్ 6,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ లో గ్రామ స్వరాజ్య సంస్థ ఆద్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ పుల్ల సుజాత మాట్లాడుతూ..... గ్రామీణ ప్రాంత మహిళలకు ఉచిత కుట్టు శిక్షణతో పాటు శిక్షణ అనంతరం సబ్సిడీపై నాణ్యమైన కుట్టు మిషన్ ను అందజేస్తామని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో నెల రోజులపాటు శిక్షణ ఉంటుందని,మొదటి బ్యాచ్ అలుగునూర్ లో పూర్తి కాగా రెండవ బ్యాచ్ నుస్తులాపూర్ లో మొదలు పెట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వాలంటీర్ శిక్షకురాలు కాత రజిత, మహిళా సంఘాల సి.ఏ రోడ్డ రేణుక, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# దరఖాస్తులు ఆహ్వానం

**- గిరిజన సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత**

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జూన్ 06:-** తెలంగాణ గిరిజన సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బైపీసీ విభాగంలో 10, ఎంపీసీ విభాగంలో 20 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత అయిన బాలికలు ఈనెల 16 లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోగలరని ఆమె తెలిపారు. పూర్తి వివరాలకు 9652267502 సంప్రదించగలరని ఆమె పేర్కొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

## ◆ గుండాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ

**గుండాల జూన్ 06(ది క్రైమ్ న్యూస్ ):** శుక్రవారం గుండాల మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రైవేటుతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని విద్యావంతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని ఇంగ్లీష్ మీడియంలో కూడా బోధనలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వము విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకములు, యూనిఫార్మ్, మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు. అన్ని రకాల మౌలిక వసతులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని, వేల రూపాయలు ఖర్చు చేసి ప్రైవేట్ పాఠశాలకు పంపి నష్టపోవద్దని ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గొడుగు బాలరాజు, జె .రామకృష్ణ, కూరెళ్ళ రవి, ఎం కృష్ణయ్య, కృష్ణవేణి, గంగాభవాని, కవిత, మాజీ ఎంపీటీసీ సుధా గాని రామచంద్రయ్య, హరికృష్ణ, ఉష, తదితరులు పాల్గొన్నారు..



# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి

**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసి ఆదుకోవాలని మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని చీకటాయపాలెం గ్రామానికి చెందిన అర్హులైన నిరుపేదలు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ సందర్భంగా చీకటాయపాలెం గ్రామానికి చెందిన పలువురు స్థానిక నిరుపేదలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమ దృష్ట్యా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టగా గ్రామానికి చెందిన అర్హులైన నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేస్తున్నప్పటికీ నిజమైన నిరుపేదలకు ఇవ్వకుండా అనార్హులైన వారికి అధికారులు ఇండ్లను మంజూరు చేయడం చాలా బాధాకరమని తెలుపుతూ మాకు ఎలాంటి వ్యవసాయ భూములు లేవని మేము ఎలాంటి వాహనాలను కలిగి లేము అని కేవలం ఇల్లు కట్టుకోవడానికి గుంట జాగ మాత్రమే ఉందని మాలాంటి నిరుపేదలకు ఇవ్వకుండా అధికారులు విస్మరించడం చాలా బాధాకరమని గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పొందిన వారికి ఇల్లు కట్టుకున్న ఇంటిపై ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయడం సరైనదికాదంటూ ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో మరోసారి సర్వేను నిర్వహించి అసలైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి ఆదుకోవాలని



సంబంధిత అధికారులను కోరడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నిరుపేదలు అశోక్, మల్లమ్మ, గౌరమ్మ, సకిన్యాబీ, వెంకటమ్మ, శ్రీకాంత్, ముత్తిలింగం, భవాని, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఎండి నూతన ఎస్ఐగా కదిరె శ్రీకాంత్ గౌడ్ భాధ్యతలు



**తిమ్మాపూర్, జూన్ 6,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా కదిరె శ్రీకాంత్ గౌడ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..... మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తూ అసాంఘిక కార్యక్రమాలు,జుదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.నేడు బక్రీద్ పండుగను ముస్లింలు శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపారు. నూతన ఎస్ఐకి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.ఇన్నిరోజులు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ వివేక్ కరీంనగర్ విఆర్ ఆఫీస్ కి బదిలీపై వెళ్లారు.

## ఘనంగా ఆలేరు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**గుండాల జూన్ 06( ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పుట్టిన రోజు సందర్బంగా మండల కేంద్రంలోని సీతారాంపురం గ్రామంలో అంగన్వాడి కార్యకర్తలకు ఆశ వర్కర్లకు గ్రామపంచాయతీ సిబ్బందికి బీర్ల ఫౌండేషన్‌వారు చీరాల పంపిణి చేసారు. ఇ సందర్బంగా గ్రామస్థులు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు మొగిలిపాక రామ్ నర్సయ్య మాట్లాడుతూ. ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలో 1500 కోట్ల రూపాయలతో సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతున్నది కావున ఎమ్మెల్యే కృషి వల్ల పట్టుదల వల్ల ఆలేరు అభివృద్ధిలో దూసుకు పోతుందని బీర్ల ఐలయ్య ప్రజా నాయకుడిలా కాకుండా ప్రజా సేవకుడిగా అభివృద్ధి పనులను చేపడుతున్నారని కొనియాడారు. ఇ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మొగిలిపాక రామ్ నరసయ్య కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కాళి వెంకన్న సీనియర్ నాయకులు, ప్రభాకర్ గౌడ్ కృష్ణ, శివ శేఖర్, రాందయాకర్ భాస్కర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట నూతన ఎస్ఐగా సిరిసిల్ల అశోక్ బాధ్యతలు





**ఇల్లంతకుంట, జూన్ 6,(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా సిరిసిల్ల అశోక్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తూ అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.ఇన్నిరోజులు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో సిరిసిల్ల అశోక్ బాధ్యతలు చేపట్టారు.నూతన ఎస్ఐకి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి : తహసిల్దార్ బషీరోద్దీన్



**సుల్తానాబాద్, జూన్ 06( ది క్రైమ్ న్యూస్):** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం భూ భారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని సుల్తానాబాద్ తాహసిల్దార్ బషీరుద్దీన్ అన్నారు, శుక్రవారం సుల్తానాబాద్ మండలంలోని దుబ్బపల్లి, తొగర్రాయి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు, ఈ సదస్సుల్లో పలు భూ సమస్యలపై దుబ్బపల్లి లో 14 దరఖాస్తులు, తొగర్రాయిలో 27 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాకేష్, ఆర్ ఐ లు వినోద్, సమ్మయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ




**సుల్తానాబాద్, జూన్ 06 ( ది క్రైమ్ న్యూస్):** మున్సిపల్ కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు సుల్తానాబాద్ కమీషనర్ మహ్మద్ నియాజ్ తెలిపారు.శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా కార్మికులకు వైద్య బృందం చే పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత పై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలందరి యోగక్షేమాలు చూసే మున్సిపల్ కార్మికుల ఆరోగ్యంగా ఉంటేనే మున్సిపాలిటి పరిశుభ్రంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వైద్య సేవలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీమొద్దీన్, వైద్యులు ఉదయ్ కుమార్, సింధుజ, మహేందర్, పి హెచ్ ఎన్ భారతి, ఏఎన్ఎం సరస్వతి, ఆశాలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమర జీవి నాగరాజు త్యాగం మరువలేనిది



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జూన్ 06:-** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ధ్యేయంగా అలుపెరుగని పోరాటం చేసి ప్రాణత్యాగం చేసిన మంథని పట్టణానికి చెందిన అమర జీవి నాగరాజు త్యాగం మరువలేనిదని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎల్లంకి వంశీధర్ పేర్కొన్నారు. శుక్రవారం నాగరాజు 12వ వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు నాగరాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నల్మాస్ ప్రభాకర్, వారి కుటుంబ సభ్యులు పట్టణంలోని వివిధ హోదాల్లో ఉన్న వైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని నాగరాజుకు ఘనంగా నివాళులు అర్పించారు.

# పాఠశాలల బస్సులను తనిఖీ చేసిన ఉప రవాణా శాఖ అధికారి





**తిమ్మాపూర్, జూన్ 6,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల బస్సుల ఫిట్ నెస్ లను శుక్రవారం ఉప రవాణా శాఖ అధికారి చక్రవర్తి క్షుణ్ణంగా పరీక్షించి తనిఖీ చేశారు.ఈనెల 12వ తేది నుండి పాఠశాలలు పునఃప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లాలోని పాఠశాలల బస్సులు ఫిట్ నెస్ కోసం రాగ బస్సుల టైర్లు, పిల్లలు ఎక్కే మెట్లు గ్రిల్స్, సీట్లు, గ్లాస్,రూఫ్,ఇండికేటర్లు,బస్ కండీషన్ సరిగ్గా ఉందా లేదా అని పరిక్షించారు.లోపాలున్న వాహనాలను రిజెక్ట్ చేశారు.

# మృతుని కుటుంబానికి బాల్యమిత్రుల ఆర్థిక సహాయం..



**జమ్మికుంట జూన్ 6 (ది క్రైమ్ న్యూస్):** ఆబాది జమ్మికుంటకు చెందిన పులాల కుమారస్వామి గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామపంచాయతీ నుండి నగర పంచాయతీ వరకు బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తూ హుజరాబాద్ లో కొన్ని సంవత్సరాలుగా నిర్వహించిన సేవల గాను ఎందరో అధికారులు అవార్డులు అందుకున్న వ్యక్తి, మున్సిపల్ బిల్లు వసూల్ రాష్ట్ర స్థాయిలో అవార్డు రావడం తన వంతు ఎంతో కృషి ఉందని అన్నారు. కానీ ముందు గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమని అన్నారు. బాల మిత్రులందరికీ పెద్దకర్మలో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బత్తిని సది గౌడ్, పూదరి విజయ్ గౌడ్, పంజాల శీను రాజు సారయ్య రచ్చ గణేష్ సుమన్, బిట్ల రమేష్ అనిల్, శీను, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రిషిక పిల్లల హాస్పిటల్‌లో తల్లి పిల్లల సేవలు ప్రారంభం



**జమ్మికుంట జూన్ 6 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని రిషిక హాస్పిటల్ లో తల్లి సేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బి .రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి రమేష్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో గల రిషిక పిల్లల హాస్పిటల్ నందు తల్లి పిల్లల పూర్తి ఆరోగ్య సంరక్షణ ఒకే ఉండాలనే ఉద్దేశంతో డాక్టర్ కె .జ్యోతి రెడ్డి, స్త్రీల, ప్రసూతి వైద్యనిపులు రిషిక పిల్లల హాస్పిటల్ నందు అందుబాటులో ఉండి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ బి. రమేష్ తెలిపారు. మా హాస్పిటల్ నందు క్యాష్ లెస్ సేవలు, అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకము తల్లి పిల్లలు ఉండడానికి ప్రత్యేకమైన గదులు ఉన్నట్లు తెలిపారు. ఈ యొక్క అవకాశాన్ని జమ్మికుంట పట్టణ ప్రజలు గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రోహిత్ శర్మనే నాకు ఆదర్శం

## యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్



టీమిండియా క్రికెట్‌లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఇటీవల టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్, గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో తన భావాలను బహిరంగంగా పంచుకున్నాడు. ఈ సమావేశంలో గిల్‌తో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా పాల్గొన్నారు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో జరిపిన ఈ సమావేశంలో శుభ్‌మన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. గిల్మాట్లాడుతూ,రోహిత్ శర్మ తరహాలోనే ఆటగాళ్ల కెప్టెన్‌గా ఉంటానని టీమిండియా నయా సారథి తెలిపాడు. టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ సవాల్‌తో కూడుకున్నదని, ఈ ఛాలెంజ్‌ను స్వీకరించేందుకు తాను సిద్దంగా ఉన్నానని చెప్పాడు. కెప్టెన్‌గా ప్రత్యేకమైన శైలిని అనుసరించానని స్పష్టం చేశాడు. ఆటగాళ్లలో భద్రతభావాన్ని కలిగిస్తానన్నాడు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తో కలిసి శుభ్‌మన్ గిల్ గురువారం మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఇంగ్లండ్ పర్యటనను ఉద్దేశించి ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. గిల్ మాట్లాడుతూ,వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా అన్ని మ్యాచ్‌లకు అందుబాటులో లేకపోతే అతని స్థానాన్ని భర్తీ చేయగల ఆటగాళ్లు జట్టులో ఉన్నారని గిల్ తెలిపాడు. 'భారత జట్టులో నాణ్యమైన పేసర్లు ఉన్నారు. మా పేస్ విభాగం బలంగా ఉంది. మా పేసర్లు ఎలాంటి స్థితిలోనైనా రాణించి జట్టును గెలిపించగలరు.కెప్టెన్‌గా నేను ప్రత్యేకమైన శైలిని అనుసరించను. రోహిత్ శర్మ తరహాలోనే ఆటగాళ్లకు అండగా ఉంటూ వారితో సత్సంబంధాలు పెంచుకుంటా. వారితో మాట్లాడుతూ భద్రతాభావాన్ని కలిగిస్తా. వాళ్లతో వాళ్ల బలాలు, బలహీనతల గురించి చర్చిస్తా.ఓ సారథిగా ఇది చాలా ముఖ్యం. భద్రతా భావం కలిగినప్పుడే ఆటగాళ్లు నూరు శాతం కష్టపడతారు.ఇంగ్లండ్ పర్యటనలో బ్యాటర్‌గా జట్టును ముందుండి నడిపించాలని భావిస్తున్నా. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సుదీర్ఘ కాలం భారత జట్టుకు ఆడి ఎన్నో విజయాలు అందించారు. వారి స్థానాలను భర్తీ చేయడం చాలా కష్టం.అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు. జూన్ 20 నుంచి టీమిండియా ఇంగ్లండ్ పర్యటన ప్రారంభం కానుంది. లీడ్స్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్ మొదలవ్వనుంది. ఈ సిరీస్‌తోనే డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్ కు తెరలేవనుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండా టీమిండియా ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. దాంతో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# స్పోర్ట్స్



## సంబరాలతో జనాల ప్రాణాలు తీయడం సరికాదు

### టీమిండియా మాజీ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) విజయోత్సవ సంబరాల్లో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటనపై టీమిండియా మాజీ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఘాటుగా స్పందించాడు. విజయోత్సవాలతో జనాల ప్రాణాలు తీయడం సరికాదన్నాడు. క్రీడా విజయాలను ఉత్సవంగా జరపడానికి రోడ్ షోలు అవసరం లేదని అభిప్రాయపడ్డాడు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి గంభీర్ గురువారం మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా తొక్కిసలాట ఘటనపై మాట్లాడుతూ.. భవిష్యత్తులోనైనా ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పాడు.'విజయోత్సవ వేడుకల కంటే జనాల ప్రాణాలు ముఖ్యం. ఇక ముందైనా మనం జాగ్రత్తగా ఉండాలి. ఇలాంటి రోడ్ షోలు చేయవద్దు. క్రీడా విజయాలను ఉత్సవంగా జరపడానికి రోడ్ షోలు అవసరం లేదు.'అని గంభీర్ పేర్కొన్నాడు. ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కొన్ని మ్యాచ్‌లకు దూరంగా ఉంటాడని గౌతమ్ గంభీర్ స్పష్టం చేశాడు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా అతన్ని అన్ని మ్యాచ్‌లు ఆడించలేమని చెప్పాడు. బుమ్రా గైర్హాజరీలోనూ రాణించే పేస్ విభాగం భారత్‌కు ఉందని తెలిపాడు.'ఏ మూడు మ్యాచ్‌ల్లో బుమ్రాను ఆడించాలనేదానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. అతను ఎన్ని మ్యాచ్‌లు ఆడుతాడనేది కూడా ఇంకా ఖరారు కాలేదు. బుమ్రా స్థానాన్ని భర్తీ చేయడం ఎప్పుడైనా కష్టమే. కానీ మా బౌలింగ్ విభాగంలో బుమ్రాను భర్తీ చేసే క్వాలిటీ బౌలర్లు ఉన్నారు. బుమ్రా గైర్హాజరీతో మరొకరికి అవకాశం దక్కుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా ఇదే జరిగింది. భారత జట్టులో ప్రతిభావంతులకు కొదవ లేదు. మ్యాచ్ ఫలితాలను బట్టి బుమ్రాకు ఏ మ్యాచ్‌ల్లో విశ్రాంతి ఇవ్వాలనేది నిర్ణయిస్తాం. ఛాంపియన్స్ ట్రోఫీ విజయం తర్వాత కూడా నేను ఒత్తిడిలో ఉన్నా. ఎందుకంటే కోచ్‌గా ఎప్పుడూ మంచి ఫలితాలు రావాలని నేను కోరుకుంటా. ప్రతీ మ్యాచ్‌లోనూ జట్టు నెగ్గాలని భావిస్తా. కరుణ్ నాయర్ కౌంటీ క్రికెట్ అనుభవం, అతని ఫామ్ టీమిండియాకు ఉపయోగపడుతుంది.'అని గంభీర్ చెప్పుకొచ్చాడు.

## ఆర్‌సీబీ నుంచి నలుగురు ఔట్..

ఐపీఎల్ 2025 సీజన్‌లో అసాధారణ ప్రదర్శన కనబర్చిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) 18 ఏళ్ల కలను సాకారం చేసుకుంది. రజత్ పటిదార్ సారథ్యంలో తొలి టైటిల్‌ను అందుకుంది. ఈ విజయంతో విరాట్ కోహ్లీ అలుపెరుగని కృషికి ఫలితం దక్కింది. ఈ టోర్నీలో విజేతగా నిలిచినా.. జట్టులో కొన్ని లోపాలున్నాయి. అప్‌కమింగ్ సీజన్‌కు ముందు ఈ బలహీనతలను అధిగమించి జట్టును మరింత బలోపేతం చేసుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే జట్టుకు భారంగా మారిన ఓ ఐదుగురు ఆటగాళ్లను రిలీజ్ చేయనుంది.ఐపీఎల్ 2025 మెగా వేలంలో లియామ్ లివింగ్ స్టోన్‌ను ఆర్‌సీబీ రూ. 8.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. స్పిన్ ఆల్‌రౌండర్‌గా.. మిడిలార్డర్ బ్యాటర్‌గా జట్టుకు ఉపయోగపడుతాడని ఆశించింది. తన పవర్ హిట్టింగ్ జట్టుకు కొండంత అండగా మారుతుందని భావించింది. కానీ అతను మాత్రం ఆర్‌సీబీ అంచనాలను అందుకోలేకపోయాడు. 10 ఇన్నింగ్స్‌ల్లో 112 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో అత్యధిక స్కోర్ 54. ఫైనల్లో పర్వాలేదనిపించాడు. బౌలింగ్‌లో కేవలం 2 వికెట్లు మాత్రమే తీసాడు. అతని స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. దాంతోనే లివింగ్ స్టోన్‌ను వదిలేసి బడ్జెట్‌ను ఆదా చేసుకోవచ్చు.అనామక ప్లేయర్ రసిక్ సలామ్ దార్‌ను రూ. 6 కోట్లకు కొనుగోలు చేసిన ఆర్‌సీబీ.. అతనికి ఎక్కువ అవకాశాలు ఇవ్వలేదు. రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడిన ఈ యువ పేసర్ ఒకే ఒక్క వికెట్ తీసాడు. 10.50 ఎకానమీతో పరుగులు ఇవ్వడంతో ఆర్‌సీబీ అతన్ని పూర్తిగా బెంచ్‌కే ప్రయత్నం చేసింది. ఆర్‌సీబీ అంచనాలను అందుకోలేకపోయిన రసిక్ సలామ్‌దార్‌ను వదిలేసి మరో ఇండియన్ పేసర్‌ను తీసుకోవాలనే యోచనలో ఆర్‌సీబీ ఉన్నట్లు తెలుస్తోంది.ఐపీఎల్ 2025 వేలంలో నువాన్ తుషారను ఆర్‌సీబీ రూ. 1.60 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే టీమ్ కాంబినేషన్‌లో భాగంగా అతనికి తుది జట్టులో చోటు దక్కలేదు. జోష్ హాజెల్ వుడ్ గైర్హాజరీలో ఒకే ఒక్క మ్యాచ్ ఆడిన నువాన్ తుషార 26 పరుగులిచ్చి ఒకే ఒక్క వికెట్ తీసాడు. పరిమిత అవకాశాలే రావడంతో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. ఓవర్‌సీస్ ఆటగాళ్ల స్లాట్స్ నేపథ్యంలో అతనికి తుది జట్టులో చోటు దక్కలేదు.

## విజయంతో అన్నీ విప్పేసిన టాప్ బ్యూటీ.. !!

దాదాపు 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2025) ట్రోఫీని కైవసం చేసుకుంది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఫైనల్‌లో 6 పరుగుల తేడాతో విజయం సాధించి తమ చిరకాల కోరికను నెరవేర్చుకుంది. ఈ విజయంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న బెంగళూరు జట్టు అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ సంబరాల్లో భాగంగా బెంగళూరులో జరిగిన విజయోత్సవాల్లో తొక్కిసలాట చోసుకుని 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 60 మంది వరకు గాయపడ్డారు. ఈ వ్యవహారం ప్రస్తుతం క్రికెట్, రాజకీయ వర్గాలను కుదిపేస్తోంది. తొక్కిసలాటకు బాధ్యులను చేస్తూ సీటీ పోలీస్ కమీషనర్‌తో పాటు కొందరు ఉన్నతాధికారులను కర్ణాటక ప్రభుత్వం సస్పెండ్ చేసింది. అలాగే ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ప్రతినిధులు, ఆర్సీబీ ప్రతినిధులను అరెస్ట్ చేయాల్సిందిగా అధికారులను సీఎం సిద్ధరామయ్య ఆదేశించారు. ఈ వ్యవహారంపై కర్ణాటకలో విపక్షాలు ప్రభుత్వంపై మండిపడుతున్నాయి. ఆర్సీబీ ఏదో ప్రపంచకప్ గెలిచి స్వదేశానికి వచ్చినట్లుగా సన్మానాలు, సత్కారాలు, విజయోత్సవాలు ఎందుకు చేశారని నెటిజన్లు మండిపడుతున్నారు క్రికెట్‌కు ఉన్న పాపులారిటీ దృష్ట్యా దేశంలో మెగా టోర్నీలు జరిగినప్పుడు సోషల్ మీడియా సెలబ్రెటీలు, కొందరు హీరోయిన్లు తాము బీచ్‌లో అర్ధనగ్నంగా తిరుగుతామని, టాప్ విప్పేస్తామని సవాళ్లు విసురుతుంటారు. ఐపీఎల్ విషయంలోనూ ఇలాంటి వారు కొందరు తయారయ్యారు. కొద్దిరోజుల క్రితం కేరళకు చెందిన అంకిత అనే ఓ సోషల్ మీడియా సెలబ్రెటీ కూడా ఇదే రకమైన ఛాలెంజ్ చేసింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు అభిమాని అయిన అంకిత ఫైనల్లో తన ఫేవరెట్ జట్టు గెలవడంతో సంబరాలు జరుపుకుంది. సవాల్ మేరకు తన ఛాతి, నడుము భాగం కనిపించేలా బ్రాతో ఉన్న ఫోటో తీసి దానిని సోషల్ మీడియాలో పెట్టింది అంకిత. అయితే అసలు ఫోటో కాదని, నకిలీది అంటూ నెటిజన్లు ట్రోలింగ్‌కు దిగడంతో అంకిత స్వయంగా వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. కొందరు గతంలో ఉన్న విభేదాలతో తనను టార్గెట్ చేశారని మండిపడింది. నా అభిమాన జట్టు గెలిస్తే ఏం చేస్తానని చెప్పానో ఆ మాటను నిలబెట్టుకున్నానని అంకిత క్లారిటీ ఇచ్చింది. అచ్చం ఇదే తరహాలో ట్రోలింగ్ బారినపడింది మరో సోషల్ మీడియా స్టార్. కాశ్మీర్‌కు చెందిన కృతిక సోనీ అలియాస్ శివానీ కాశ్మీరీ ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేస్తూ పాపులర్ అయ్యింది. సోషల్ మీడియా ఖాతాలో ఈమెకు బాగా ఫాలోవర్స్ ఉన్నారు.



## తొక్కిసలాటపై సోషల్ మీడియాలో పెద్ద యుద్ధమే!!

ఐపీఎల్ 2025 ట్రోఫీ అందుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ఆనందమే లేకుండాపోయింది. ట్రోఫీ అందుకున్న అనంతరం బెంగళూరులో చిన్నస్వామి స్టేడియం వద్ద సంబరాల్లో జరిగిన తీవ్ర విషాదంతో సర్వత్రా ఆర్సీబీ జట్టుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తొక్కిసలాట జరుగుతుందన్న సమాచారం ఉన్నా కూడా అలాగే సన్మాన కార్యక్రమంలో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంతోపాటు ఆర్సీబీ ఆటగాళ్లు ఉండడం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యవహారంలో వారిని.. వీరిని కాకుండా ఏకంగా విరాట్ కోహ్లీని అరెస్ట్ చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ఈ మేరకు సోషల్ మీడియాలో పెద్ద యుద్ధమే మొదలైంది. కోహ్లీని అరెస్ట్ చేయాలంటూ వేలల్లో హ్యాష్‌ట్యాగ్ ఉద్యమం నడుస్తోంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. విజయోత్సవ యాత్ర బుధవారం ఆర్సీబీ యాజమాన్యం చేపట్టింది. విధానసౌధ, చిన్నస్వామి స్టేడియంలో రాజకీయ ప్రముఖులతోపాటు ఆర్సీబీ జట్టు ఆటగాళ్లు కూడా హాజరయ్యారు. అయితే స్టేడియం వద్ద లక్షలాది సంఖ్యలో అభిమానులు, ప్రేక్షకులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగి 11 మంది మృతిచెందిన విషయం తెలిసిందే. పదుల సంఖ్యలో గాయపడిన వారు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. యావత్ క్రీడా ప్రపంచంతోపాటు భారతదేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన సంఘటనలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. సీఎం, డిప్యూటీ సీఎంతోపాటు ఆర్సీబీ ఆటగాళ్లు తీవ్ర అలసత్వం ప్రదర్శించి ప్రమాద తీవ్రత పెరగడానికి కారణమయ్యారని తెలుస్తోంది.ఈ వ్యవహారంలో ఆర్‌సీబీ, కర్ణాటక క్రికెట్ సంఘం, ఈవెంట్ మేనేజర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన నేపథ్యంలో ఆర్‌సీబీ జట్టు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీని అరెస్ట్ చేయాలనే డిమాండ్ వస్తోంది. అరెస్ట్ కోహ్లీ అనే నినాదం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తొక్కిసలాటకు భాద్యుడిగా కోహ్లీని అరెస్ట్ చేయాలని సోషల్ మీడియాలో నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో నెటిజన్లు ట్రెండ్ చేస్తున్నారు. తొక్కిసలాట సమయంలో విరాట్ కోహ్లీ వ్యవహరించిన తీరు.. ఘటన జరిగి రెండు రోజులైనా కోహ్లీ నుంచి.. ఆర్సీబీ యాజమాన్యం నుంచి సరైన ప్రకటన రాకపోవడంతో విరాట్ కోహ్లీని అరెస్ట్ చేయాలనే డిమాండ్ మొదలైంది.

## స్పిన్నర్ పీయూశ్ చావ్లా రిటైర్మెంట్

టీమ్ఇండియా సీనియర్ లెగ్ స్పిన్నర్ పీయూష్ చావ్లా అంతర్జాతీయ క్రికెట్?కు వీడ్కోలు పలికాడు. తాను అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు శుక్రవారం ప్రకటించాడు. తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ఇన్‌స్టాలో ప్రకటిస్తూ పోస్ట్ షేర్ చేశాడు. కెరీర్?లో తనకు సహాయ సహకారాలు అందించిన కుటుంబ సభ్యులు, ఐపీఎల్ ఫ్రాంఛైజీలు, అభిమానులకు ఈ సందర్భంగా థాంక్స్ చెప్పాడు.కాగా, 36ఏళ్ల పీయూష్ 2007 టీ20 ప్రపంచ కప్, 2011 వన్డే వరల్డ్ కప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడు. భారత్ తరఫున మూడు టెస్టులు, 25 వన్డేలు, 7 టీ20లు ఆడాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఎక్కువగా అవకాశాలు దక్కలేదు. అంతర్జాతీయ క్రికెట్?లో పీయూశ్ ఆఖరి మ్యాచ్ ఆడి దశాబ్దం దాటింది. 2012 డిసెంబర్?లో ఇంగ్లాండ్?పై లాస్ట్ మ్యాచ్ అడాడు. టెస్టుల్లో 7, వన్డేల్లో 32, టీ20ల్లో 4 వికెట్లు కూల్చాడు.అయితే అంతర్జాతీయ క్రికెట్?లో రాణించలేకపోయినా, ఫ్రాంఛైజీ క్రికెట్‌లో పీయూష్ చావ్లా సత్తా చాటుకున్నాడు. ఐపీఎల్? మాత్రం అదరగొట్టాడు. కోల్?కతా నైట్?రైడర్స్, ముంబయి ఇండియన్స్ జట్ల తరఫున ఆడాడు. కెరీర్?లో 192 మ్యాచ్?ల్లో 192 వికెట్లు పడగొట్టాడు. అలాగే 446 ఫస్ట్ క్లాస్ వికెట్లు, 319 టీ20 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్‌లో పలు టీమ్‌ల తరఫున ఆడాడు. 2012, 2014లో ఐపీఎల్ టైటిల్ గెలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు.

# టీమిండియాతో టెస్ట్ సిరీస్ కు ఇంగ్లాండ్ జట్టు ప్రకటన

## జామీ ఒవర్టన్ రీ ఎంట్రీ




టీమిండియాతో ఈనెల 20 నుంచి ప్రారంభమయ్యే తొలి టెస్టుకు 14 మందితో కూడిన బృందాన్ని ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ జట్టులో పలువురు ఆటగాళ్లు రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో ముఖ్యంగా జామీ ఒవర్టన్ గాయం నుంచి కోలుకుని ఈ టెస్టుకు అందుబాటులో ఉంటున్నాడు. అలాగే ఇటీవలే ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో దుమ్ము రేపిన జాకబ్ బెతెల్ కూడా పిలుపు వచ్చింది. వీరి రాకతో ప్లేయింగ్ లెవన్ ఎంపికపై టీమ్ మేనేజ్మెంట్ లో చిన్నగా తలనొప్పి మొదలైంది. వైట్ బాల్ క్రికెట్ లో రెగ్యులర్ ఆటగాడైన ఓవర్టన్ 2022లో న్యూజిలాండ్ పై అరంగేట్రం చేశాడు. ఆ టెస్టులో రెండు వికెట్లతో పాటు 97 పరుగులు చేసి, తాను ఆల్ రౌండర్ నని ఘనంగా చాటాడు. అయితే తొలి టెస్టుకు తను ఫుల్ ఫిట్ నెస్ తో ఉన్నాడా..? లేదా అనే విషయంపై స్పష్టత లేదు. ఇటీవల వెస్టిండీస్ తో జరిగిన మూడు వన్డేల సిరీస్ లో తను చేతిలేలి గాయంతో బాధపడ్డాడు. దాని నుంచి ఎప్పుడు కోలుకుని ఫుల్ ఫిట్ గా అవుతాడో క్లారిటీ లేదు. ప్రస్తుతం అతని పరిస్థితిని మెడికల్ టీమ్ అబ్జర్వ్ చేస్తున్నట్లు క్రికెట్ బోర్డు తెలిపింది. ఇక కౌంటీల్లో తనతోపాటే ఆడే మరో పేసర్ గస్ అట్కిన్సన్ ఈ స్క్వాడ్ లోకి గాయం కారణంగా ఎంపికవలేదు. ఇటీవల జింబాబ్వేతో జరిగిన ఏకైక టటెస్టులో తను తొడ కండరాల గాయానికి గురయ్యాడు. ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నాడు. భారత్ తో మ్యాచ్ కు మరో ఇద్దరు పేసర్లకు చోటు కల్పించారు. క్రిస్ వోక్స్ తోపాటు బ్రైడెన్ కార్స్ ను జట్టులోకి ఎంపిక చేశారు. అనుభవం కల వోక్స్.. మంచి బౌలింగ్ తో పాటు బ్యాటింగ్ కూడా చేయగలడు. ఇక కార్స్ కూడా ఆల్ రౌండర్ గా ఇప్పుడిప్పుడే నిరూపించుకుంటున్నాడు. ఇక వోక్స్ రాకతో శామ్ కుక్ డగౌట్ కే పరిమితమయ్యే అవకాశముంది. మరో ఎండ్ లో బెతెల్ రాకతో టాపార్డర్ లో ఒలీ పోప్, ఓపెనర్ జాక్ క్రాలీ స్థానాలకు ముప్పు ఎదురయ్యే అవకాశముంది. తను న్యూజిలాండ్ పై అరంగేట్రం చేసి 52కిపైగా సగటుతో మూడు అర్థ సెంచరీలు సాధించాడు. అయితే ఇటీవలే జరిగిన జింబాబ్వేపై టెస్టులో ఈ ఇద్దరు సెంచరీలు చేయడం ఊరట. అనుభవానికి పెద్ద పీట వేస్తే, ఈ ఇద్దరికే తుది జట్టులో చోటు దక్కే అవకాశముంది. ఇక ఐదు టెస్టుల సిరీస్ లో భాగంగా తొలి మ్యాచ్ హెడింగ్లీతో జరుగనున్న సంగతి తెలిసిందే. భారత్ తో తొలి టెస్టుకు ఇంగ్లాండ్ జట్టు స్క్వాడ్: బెన్ స్టోక్స్ (కెప్టెన్), షోయబ్ బషీర్, జేకబ్ బెథెల్, హ్యారీ బ్రుక్, బ్రైడన్ కార్స్, సామ్ కుక్, జాక్ క్రాలీ, బెన్ డకెట్, జేమీ ఓవర్టన్, ఓల్లి పోప్, జో రూట్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్), జాష్ టంగ్, క్రిస్ వోక్స్.

# మామిడి ఆకులతో అందం!



మామిడి పండ్లే కాదు.. ఆకులూ ఎన్నో ప్రయోజనాలు అందిస్తాయి. చర్మాన్ని మెరిపించడంలో.. అందానికి మరిన్ని వన్నెలు అద్దడంలో మామిడాకులు అద్భుతమే చేస్తాయి. ఆయుర్వేదంలో విరివిగా వాడే ఆమ్రపత్రాలు.. మొటిమలు, మచ్చలను తగ్గించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి. మామిడి ఆకుల్లో ఉండే యాంటి ఆక్సిడెంట్లు.. చర్మాన్ని రక్షిస్తాయి. యూవీ కిరణాలు, కాలుష్యం నుంచి కాపాడుతాయి. చర్మాన్ని మృదువుగా మారుస్తాయి. ఫేస్‌ప్యాక్‌ను క్రమం తప్పకుండా వాడితే.. వృద్ధాప్య ఛాయలు కూడా తగ్గుతాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. తయారీ విధానం... గుప్పెడు మామిడి ఆకుల్ని తీసుకుని.. శుభ్రంగా కడగాలి. వాటిని పాన్‌పైన మెల్లిగా వేయించాలి. చల్లారిన తర్వాత ఆకుల్ని మెత్తని పొడిలా మిక్సీ పట్టుకోవాలి. ఈ పొడిని ఒక గిన్నెలోకి తీసుకొని.. రెండు టీస్పూన్ల కొబ్బరి నూనె వేసి, బాగా కలపాలి. మందపాటి పేస్ట్‌గా తయారు చేసుకొని.. ముఖం మొత్తానికి బాగా అప్లయి చేయాలి. ఓ ఇరవై నిమిషాలు అలాగే వదిలేసి.. గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. వారానికి రెండు మూడుసార్లు ఇలా మామిడి ఆకుల ఫేస్‌ప్యాక్ వేసుకుంటే.. ముఖవర్ఛస్సు మారిపోతుంది. ప్రయోజనాలు... మామిడి ఆకుల్లో ఉండే 'మాంగిఫెరిన్' అనే సమ్మేళనాలు.. మొటిమల వల్ల కలిగే మచ్చల్ని తగ్గిస్తాయి. మొటిమలతో ఇబ్బంది పడేవారికి మామిడి ఆకుల ఫేస్‌ప్యాక్ మంచి ఫలితం ఇస్తుంది. వీటిలో పుష్కలంగా లభించే 'టైరోసిన్'.. చర్మం నల్లబడటాన్ని నివారిస్తుంది. ముఖం, ఇతర శరీర భాగాలపై ఏర్పడే నల్లటి మచ్చల్ని తగ్గిస్తుంది. క్రమం తప్పకుండా వాడితే.. గ్లాసీ గ్లోయింగ్ స్కిన్ మీ సొంతమవుతుంది. శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడంలో మామిడి ఆకులు సాయపడతాయి. దాంతో చర్మం ముడతలు పడటం తగ్గుతుంది.



## ఎండాకాలంలో జుట్టుకు ఆయిల్ రాయాలా? వద్దా? నిపుణులు ఏమంటున్నారో తెలుసా..

ఈ రోజుల్లో చాలామందిని వేధించే సమస్యల్లో జుట్టు రాలడం ఒకటి. దీనికి అనేక కారణాలు ఉండవచ్చు. అయితే జుట్టుకి ఆయిల్ పెడితే వెంట్రుకలు ఊడిపోవు బలంగా ఉంటాయని తరచుగా పెద్దలు,నిపుణులు చెబుతుండటం మనం చూస్తుంటాం. వాస్తవానికి జుట్టుకు నూనె రాయడం వల్ల చాలా ఉపయోగాలే ఉంటాయి. అయితే ఎండాకాలంలో చాలామంది జుట్టుకు ఆయిల్ రాసుకోరు. సమ్మర్ లో చెమట, దుమ్ము, కాలుష్యం వల్ల జుట్టు జిడ్డుగా మారడం, నిర్జీవంగా తయారవడం, చిట్లడం వంటి సమస్యలు సాధారంగా వస్తుంటాయి. దుమ్ము,ధూళి, మట్టి సలుభంగా అంటుకుంటాయి. దీంతో ఆయిల్ రాయాలా వద్దా అనే సందేహం చాలామంది సందేహిస్తుంటారు. సమ్మర్ లో జుట్టుకి ఆయిల్ రాయాలా? వద్దా? వాస్తవానికి ఏ కాలమైనా సరే మీ జుట్టుకు నూనె రాయడం చాలా ముఖ్యం. ముఖ్యంగా వేసవిలో ఇది మరింత అవసరం అని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఎండ తాపానికి మీ జుట్టు బలహీనంగా మారుతుంది. అధిక చెమట,తేమ జుట్టు కుదుళ్లను బలహీనపరుస్తాయి. దీనికి తోడు సూర్య కిరణాల తాకిడి వల్ల జుట్టు పొడిబారి తన సహజత్వాన్ని కోల్పోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆయిల్ రాయడం జుట్టుకి ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది. "%జీబఅవ 2025 ాబఎెఎ్గ శీసఋఎ ాఅస్త్రఅం%: గ్రహాల అద్భుత కలయిక..జూన్ నెలలో వీరే కింగ్ లు!" ఆయిల్ రాయడం వల్ల కలిగే ప్రయోజనాలు బలాన్నిస్తుంది నూనె మీ జుట్టు కుదుళ్లకు పోషణను అందించి..వాటిని బలంగా చేస్తుంది. తద్వారా జుట్టు రాలడం తగ్గుతుంది. మెరుపునిస్తుంది నెత్తికి ఆయిల్ రాయడం వల్ల మీ జుట్టు పొడిబారకుండా ఉంటుంది. ఇది జుట్టుకు సహజమైన మెరుపును అందించి ఆరోగ్యంగా కనిపించేలా చేస్తుంది. "ఓట్స్ ఇడ్లీ ఎప్పుడైనా తిన్నారా? పొద్దున్నే అసలు తినాల్సిందే ఇది కదా..ఏం టేస్టూ,ఎన్ని బెనిఫిట్స్..ఎలా చేయాలంటే " మృదుత్వాన్నిస్తుంది ఎండాకాంలో గరుకుగా మారిన జుట్టును ఆయిల్ మృదువుగా చేస్తుంది. దువ్వెనతో సులభంగా దువ్వుకోవడానికి సహాయపడుతుంది. పెరుగుదలను ప్రోత్సహిస్తుంది సరైన నూనెతో మర్దన చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇది జుట్టు పెరుగుదలకు తోడ్పడుతుంది. హాని నుండి రక్షిస్తుంది ఆయిల్ ఒక పొరలా ఏర్పడి, దుమ్ము, కాలుష్యం, సూర్యకిరణాల యొక్క హానికరమైన ప్రభావాల నుండి మీ జుట్టును కాపాడుతుంది. "రాయలసీమ స్పెషల్ వంకాయ అలసందల పులుసు..ఎలా చేసుకోవాలంటే" ఏ ఆయిల్ మంచిది సమ్మర్ లో కొబ్బరి నూనె,ఆలివ్ ఆయిల్,విటమిన్ %జ% తో నిండి ఉండే బాదం నూనె జుట్టును మరింత ఆరోగ్యంగా ఉంచుందని..సమ్మర్ లో ఈ మూడింటిలో ఒకదాన్ని మీ జుట్టు రకాన్ని బట్టి ఎంచుకోవాలని నిపుణులు సూచించారు.

## సన్ స్క్రీన్‌ను ఇలా రాసుకుంటేనే పని చేస్తుందట..

# లేకపోతే చర్మం కాలిపోతుందట, ఎలా అంటే?

బయట ఎండలు ఘోరంగా దంచి కొడుతున్నాయి. ప్రజలు మధ్యాహ్నం సమయంలో ఇంట్లో నుంచి బయటికి రావాలంటే జంకుతున్నారు. బయటికి వెళ్లే వ్యక్తులు మాత్రం సన్ స్క్రీన్ వేసుకొని మరీ వెళ్తున్నారు. ఎండ నుంచి ఉపశమనం పొందడంతో పాటు చర్మానికి ఎలాంటి హాని కలగకుండా ఉండేందుకు ఈ క్రీంను ఎక్కువగా వినియోగిస్తుంటారు. అయితే ఈ సన్ స్క్రీన్ వినియోగించేందుకు కూడా ఒక విధానం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆ విధానం పరంగా వినియోగిస్తేనే మంచి ఫలితాలు వస్తాయంటున్నారు. దీనివల్ల ప్రయోజనాలు పెరగడంతో పాటు.. చర్మం కూడా మరింత కాంతివంతంగా, ఆరోగ్యవంతంగా తయారవుతుందని చెబుతున్నారు. ఇంతకీ ఈ సన్ స్క్రీన్ ఎలా వినియోగించాలి, అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. ఎలా అంటే.. సాధారణంగా సన్‌స్క్రీన్ అప్లికేషన్‌లో చిన్న తప్పిదం చేసినా, అది ఫలితాలపై ప్రభావం చూపిస్తుంది. అలాగే సరైన సన్‌స్క్రీన్‌ని ఎంచుకోకపోతే కూడా పూర్తి రక్షణ పొందలేరు. మరి సన్‌స్క్రీన్ వాడే విధానం ఏంటో ఇప్పుడు చూద్దాం. "%జీబఅవ 2025 ాబఎెఎ్గ శీసఋఎ ాఅస్త్రఅం%: గ్రహాల అద్భుత కలయిక..జూన్ నెలలో వీరే కింగ్ లు!" ఎప్పుడు అప్లై చేయాలి? సన్‌స్క్రీన్‌ను తప్పకుండా ఎండలోకి వెళ్లే ముందు 15 నుంచి 30 నిమిషాల ముందే అప్లై చేయాలి. అలా చేస్తే స్కిన్ దానిని బాగా శోషించుకుని, ఎండ నుంచి రక్షణ పొందేందుకు సిద్ధంగా ఉంటుంది. అప్లై చేసి వెంటనే బయటికి వెళ్తే అది తక్కువగా ప్రభావం చూపుతుంది. "ఓట్స్ ఇడ్లీ ఎప్పుడైనా తిన్నారా? పొద్దున్నే అసలు తినాల్సిందే ఇది కదా..ఏం టేస్టూ,ఎన్ని బెనిఫిట్స్..ఎలా చేయాలంటే " ఎంత మోతాదులో అప్లై చేయాలి? చాలా మందికి చిన్న మోతాదులో అప్లై చేయడం అలవాటు. కానీ పూర్తి మొహానికి, మెడకు సరిపడేంత సన్‌స్క్రీన్ ఉపయోగించాలి. సులువుగా కొలవాలంటే "టూ ఫింగర్ రూల్" పాటించండి. అంటే రెండు వేళ్ల పొడవు మేర సన్‌స్క్రీన్ తీసుకుని అప్లై చేయడం ఉత్తమం. "రాయలసీమ స్పెషల్ వంకాయ అలసందల పులుసు..ఎలా చేసుకోవాలంటే" ఎక్కడెక్కడ అప్లై చేయాలి? కేవలం ముఖానికే కాదు, ఎండకి బహిర్గతమయ్యే అన్ని భాగాలకూ సన్‌స్క్రీన్ అప్లై చేయాలి. ప్రత్యేకంగా బీచ్‌లకు వెళ్తున్నప్పుడు ముఖం, చేతులు, కాళ్లు ఇలా పూయడం తప్పనిసరి. %ూశీషవతీవస దీఎ ూా 2025ాదీఖూ జం వీ× : ాష్ట్రతీవఋం ×ఎవతీ దీ×+ాఎష్ట్రఅవజవఎవత్ ఆఅ ూా ాముజవం ఖీఋఅం ్రాజుజుజనూజుూ ఎ ాఅవఆఅఎఋ ఎవశ్రీబస్త్రబ% ఎలాంటి %ూాఖీ% ఎంచుకోవాలి? సన్‌స్క్రీన్‌లో కనీసం %ూాఖీ% 30 లేదా %ూాఖీ% 50 ఉండే ఉత్పత్తులను ఎంచుకోవడం మంచిది. ఇవి స్కిన్‌ను హానికారక %ఖఎ% కిరణాల నుంచి బాగా రక్షిస్తాయి. షాపింగ్ చేసే ముందు లేబుల్ చెక్ చేయడం మర్చిపోవద్దు. ఎన్ని గంటలకొకసారి అప్లై చేయాలి? సరైన రక్షణ కోసం కనీసం రెండు గంటలకొకసారి సన్‌స్క్రీన్ రీఅప్లై చేయాలి. స్విమ్మింగ్ చేసిన తర్వాత లేదా ఎక్కువగా చెమట పోయినప్పుడు తప్పకుండా తిరిగి పూయాలి. ఇంట్లో ఉన్నా అప్లై చేయాలా? ఇంట్లో ఉన్నప్పుడు కూడా సన్‌స్క్రీన్ అప్లై చేయడం అవసరం. చాలా మంది దీనిని తప్పుగా తీసుకుంటారు. అయితే కిటికీ గ్లాసులు గుండా వచ్చే కిరణాల వల్ల కూడా స్కిన్ డ్యామేజ్ అయ్యే ప్రమాదం ఉంది. అందుకే ఇంట్లోనైనా అప్లై చేయడం మంచిది. ఈ టిప్స్ పాటించి మీరు సన్ స్క్రీన్ వినియోగిస్తే కచ్చితంగా మెరుగైన ఫలితాలను పొందే అవకాశం ఉంటుంది. అలాగే మీ చర్మం ఎలాంటి సమస్యలకు లోనవకుండా ఆరోగ్యవంతంగా.. తాజాగా కనిపిస్తుంది.




# మార్కెట్

## ట్రంప్‌తో విభేదాలు.. 14 శాతం పతనమైన టెస్లా షేర్లు..

### మస్క్‌కు రూ.13 లక్షల కోట్ల నష్టం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య స్నేహబంధం చెడింది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపునకు సొంత డబ్బును నీళ్లలా ఖర్చు చేసిన మస్క్ ఇప్పుడు అదే ట్రంప్ వైఖరిని తప్పుబడుతున్నారు. ఇటీవల డోజ్ శాఖ నుంచి వైదొలిగిన మస్క్.. బహిరంగంగానే ట్రంప్‌పై సంచలన ఆరోపణలు చేస్తున్నారు. అదేసమయంలో మస్క్‌కు ట్రంప్ స్ట్రాంగ్ వార్నింగ్ కూడా ఇస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో మస్క్‌కు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆయన సంస్థ టెస్లా షేర్లు భారీగా పతనమయ్యాయి (%ఏవంశ్రీఋ ంష్ట్రఋతీవం ఎతీశీజూజూవస%). గురువారం నాటి ట్రేడింగ్‌లో టెస్లా షేర్లు ఏకంగా 14శాతం పతనమయ్యాయి. దాదాపు 152 బిలియన్ డాలర్ల సంపద ఆవిరైంది. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.13 లక్షల కోట్లన్నమాట. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 1 ట్రిలియన్ మార్క్‌ను కోల్పోయి 916 బిలియన్ డాలర్లకు పడిపోయింది. టెస్లా సంపద ఒక్క రోజులోనే ఈ స్థాయిలో తరిగిపోవడం సంస్థ చరిత్రలోనే ఇదే తొలిసారి కావడం గమనార్హం. అమెరికన్లకు పన్ను తగ్గించేందుకు బిగ్ ట్యాక్స్ బ్రేక్ బిల్లును ట్రంప్ యంత్రాంగం తీసుకొచ్చింది. ట్రంప్-మస్క్ మధ్య దూరానికి ఈ బిల్లే ప్రధాన కారణమని చెప్తున్నారు. ఈ బిల్లుతో ధనికులకు 4.5 లక్షల కోట్ల డాలర్ల మేర లబ్ధి చేకూరి, పేదలకు ఉద్దేశించిన సంక్షేమ పథకాలు మరుగున పడుతాయని మస్క్ తప్పుబడుతున్నారు. ఇదో అసహ్యకరమైన బిల్లుగా ఆయన అభివర్ణించారు. రుణ




పరిమితిని పెంచి అమెరికా ఆర్థికాన్ని దివాలా తీయించేలా ఉన్న ఇలాంటి బిల్లుకు మద్దతిచ్చిన వారికి సిగ్గు ఉండాలని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'కిల్ ది బిల్' అంటూ ట్వీట్ చేశారు. అయితే, ఎలక్ట్రిక్ కార్లకు రాయితీ తగ్గింపు అంశం బిల్లులో ఉండటం వల్లే మస్క్ దీన్ని వ్యతిరేకిస్తున్నారని ట్రంప్ వర్గం ఎదురుదాడికి దిగుతున్నది.

# రఫేల్ విమానాల తయారీ ఇక్కడే





### హైదరాబాద్‌లో ఫ్యూజ్‌లేజ్ తయారీ టాటా ఏవియేషన్-డసో మధ్య కుదిరిన ఒప్పందం

హైదరాబాద్ : ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన రఫేల్ యుద్ధ విమానాలకు అవసరమైన ఫ్యూజ్‌లేజ్(విమానం బాడీకి సంబంధించిన ప్రధాన విడిభాగం)లు హైదరాబాద్‌లో తయారు కానున్నాయి. ఫ్యూజ్‌లేజ్‌ల ఉత్పత్తికి సంబంధించి రఫేల్ మాతృ సంస్థ డస్సాల్ట్(డసో) ఏవియేషన్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్(టీఏఎస్ఎల్)లు ఇందుకు సంబంధించి ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఇది దేశీయ ఏరోస్పేస్ తయారీ సామర్థ్యాలను బలోపేతం చేయడంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా సరఫరా చేయడానికి ఈ ఒప్పందం మరో ముందడుగు కానున్నది. ఈ ఒప్పందంలో భాగంగా మొదటి ఫ్యూజ్‌లేజ్ 2028 నాటికి సిద్ధమవుతుందని, ఈ యూనిట్‌లో నెలకు రెండు ఫ్యూజ్‌లేజ్‌లు తయారుకానున్నాయి. వీటి తయారీ కోసం హైదరాబాద్‌లో టీఏఎస్ఎల్ ఓ అత్యాధునిక ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది.

బీఆర్ఎస్ హయాంలోనే.. టీఏఎస్ఎల్ 2007 నుంచి ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ రంగ ఉత్పత్తులను తయా రు చేస్తున్నప్పటికీ బీఆర్ఎస్ హయాంలో 2018లో ఆదిభట్లలో ప్రత్యేక అధునాతన తయారీ కేంద్రాన్ని ఏర్పాటుచేసి తమ కార్యకలాపాలను భారీగా విస్తరించింది. సికోర్స్కీ ఎయిర్‌క్రాఫ్ట్ కార్పొరేషన్ భాగస్వామ్యంతో సికోర్స్కీ ఎస్-92 హెలీకాప్టర్ల క్యాబిన్‌లను ఇక్కడ తయారు చేస్తున్నారు. అలాగే, లాక్‌హీడ్ మార్టిన్, ఎయిర్‌బస్ డిఫెన్స్ అండ్ స్పేస్, బోయింగ్ తదితర కంపెనీల భాగస్వామ్యంతో అనేక విమాన విడిభాగాలను ఇక్కడ ఉత్పత్తి అవుతున్నాయి. బోయింగ్ భాగస్వామ్యంతో అపాచీ హెలీకాప్టర్ల కోసం ఫ్యూజ్‌లేజ్‌లను తయారు చేస్తున్నారు. జీఈ ఏరోస్పేస్ మరియు సఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్, సీఎఫ్ఎం ఎంటర్నేషనల్ జాయింట్ వెంచర్ కోసం విమానాల ఇంజిన్ భాగాలను తయారుచేస్తున్నారు. మొరాకోసహా పలు ఆఫ్రికన్ దేశాలకు రక్షణ ఉత్పత్తులను సరఫరా చేసేందుకు టీఏఎస్ఎల్ ఒప్పందాలు చేసుకున్నది. 'మొదటిసారిగా, రఫేల్ ఫ్యూజ్‌లేజ్ లు ఫ్రాన్స్ వెలుపల ఉత్పత్తి కానుండటం ఇదే తొలిసారి. భారత్‌లో మా సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఇది నిర్ణయాత్మక దశ. దేశీయ ఏరోస్పేస్ పరిశ్రమలోని ప్రధాన కంపెనీల్లో ఒకటైన టీఏఎస్ఎల్‌సహా మా స్థానిక భాగస్వాముల విస్తరణకు ధన్యవాదాలు. నాణ్యమైన సేవలకు, సైనిక అవసరాలు తీర్చేందుకు దోహదపడుతుంది. ఎరిక్ ట్రాపియర్, డస్సాల్ట్ ఏవియేషన్ సీఈవో దేశీయ ఏరోస్పేస్ ప్రయాణంలో ఈ భాగస్వామ్యం అత్యంత కీలకమైనది. రఫేల్ ఫ్యూజ్‌లేజ్ ఉత్పత్తి టాటా అడ్వాన్స్ డ్ సిస్టమ్స్ సామర్థ్యాలపై పెరుగుతున్న నమ్మకానికి, మాపట్ల డస్సాల్ట్ ఏవియేషన్‌కు ఉన్న విశ్వాసానికి నిదర్శనం. ప్రపంచ వేదికలకు మద్దతు ఇవ్వగల ఆధునిక, బలమైన ఏరోస్పేస్ తయారీ పర్యావరణ వ్యవస్థను స్థాపించడంలో దేశం సాధించిన అద్భుతమైన పురోగతిని కూడా ఇది ప్రతిబింబిస్తుంది.

## ఫ్లిప్‌కార్ట్.. ఎన్‌బీఎఫ్‌సీ సేవలు

న్యూఢిల్లీ, జూన్ 5: ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్..తాజాగా నాన్-బ్యాంకింగ్ సేవలు అందించడానికి సిద్ధమైంది. ఇందుకు సంబంధించి రిజర్వుబ్యాంక్ లైసెన్స్‌ను మంజూరు చేసింది. దీంతో ఎన్‌బీఎఫ్‌సీ సేవలకు లైన్ క్లియర్ అయినట్టు అయింది. దీనిపై ఫ్లిప్‌కార్ట్ ప్రతిని స్పందించడానికి నిరాకరించారు. కస్టమర్‌కు నేరుగా రుణాలు అందించడానికి వీలు పడనున్నదని, అలాగే కస్టమర్ ఈఎంఐ లేదా ఇన్‌స్టాల్‌మెంట్ మోడ్‌లో చెల్లించుకోవచ్చును.



# ఏపీలో మెగా డీఎస్సీ పరీక్షలు ప్రారంభం

## శుభాకాంక్షలు తెలిపిన బాబు, లోకేశ్

## విజయవాడలో కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



అమరావతి : ఏపీలో మెగా డీఎస్సీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రాల్లోకి ఉదయం విడతలో 9 గంటల వరకు అభ్యర్థులను అనుమతించారు. 9.30 నుంచి 12 గంటల వరకు ఎగ్జామ్ ఉండనుంది. ఈ నెల 30 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఏపీలో 137, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లో 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.మెగా డీఎస్సీలో 16,347 ఉపాధ్యాయ పోస్టులకు 3,36,305 మంది అభ్యర్థులు 5,77,675 దరఖాస్తులు సమర్పించారు. మధ్యాహ్నం విడతలో 2 గంటలకు అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమచారు. 2.30 నుంచి 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మరోవైపు డీఎస్సీ అభ్యర్థులందరికీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. మెగా డీఎస్సీలో భాగంగా తొలిరోజు శుక్రవారం నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన సెషన్-1లో విద్యార్థులు హాజరయ్యారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నగరంలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలోని పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బందిలేకుండా ప్రశాంత వాతావరణంలో అభ్యర్థులు పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నెలరోజుల పాటు జరిగే మెగా డీఎస్సీ పరీక్షలు రాసేందుకు నగరంలో దాదాపు 30 వేల మందికి ఏర్పాట్లు చేశామని, జిల్లా పరిధిలోని పది పరీక్షా కేంద్రాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించామని వెల్లడించారు. తాగునీటి సౌకర్యం, వైద్య శిబిరం, నీడ సౌకర్యం వంటివాటిని ఏర్పాటు- చేసినట్లు తెలిపారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) కావడంతో సాంకేతికంగా ఎలాంటి ఇబ్బందులు తెలెత్తకుండా ప్రత్యేక బృందాలతో డెస్క్‌టాప్, పవర్ బ్యాకప్ వంటివాటిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పోలీసు శాఖ భాగస్వామ్యంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు- చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకున్నామన్నారు. ట్రాఫిక్ సమస్యలు ఎదురుకాకుండా ప్రణాళిక ప్రకారం చర్యలుతీసుకోవడం జరిగిందని.. తిరువూరు, మైలవరం వంటి ప్రాంతాలకు ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# చీనాబ్ బ్రిడ్జితో కాశ్మీర్‌లో కొత్త శకం

## ప్రధాని మోడీని అభినందించిన చంద్రబాబు

అమరావతి,జూన్ 6 : ప్రధాని మోదీ నాయకత్వంలో జమ్మూకశ్మీర్‌లో కొత్త పురోగతి యుగం ప్రారంభమైందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సవాళ్లతో కూడిన భూభాగంలో రెండు కీలక ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి దేశానికి అంకితం చేసిన మోదీని అభినందిస్తున్నట్లు చెప్పారు. చినాబ్ బ్రిడ్జ్.. ప్రపంచంలోనే ఎత్తయిన రైలు ఆర్చ్ వంతెన కాగా.. దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెనను నిర్మించినట్లు వెల్లడించారు. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ఆధ్యాత్మిక పర్యాటకాన్ని మెరుగుపరుస్తుందని, జీవనోపాధి అవకాశాలను సృష్టిస్తుందని అభిప్రాయపడ్డారు. వందేభారత్ రైళ్ల ద్వారా అన్ని వాతావరణ పరిస్థితుల్లో మాతా వైష్ణోదేవి కొలువైన కట్‌ఢా నుంచి శ్రీనగర్ వరకు రైలు కనెక్టివిటీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. చీనాబ్ రైల్వే బ్రిడ్జ్ ప్రారంభోత్సవంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా కొత్త రైల్వే బ్రిడ్జ్ నిర్మాణంపై ప్రధానికి సీఎం అభినందనలు తెలియజేశారు. ప్రధాని నాయకత్వంలో కొత్త దశ మొదలైందని.. చీనాబ్ రైలు వంతెన ప్రపంచంలోనే ఎత్తైనదంటూ ముఖ్యమంత్రి కొనియాడారు. జమ్మూకాశ్మీర్ అభివృద్ధిలో నూతన అధ్యాయం, ప్రధాని మోడీ నాయకత్వం లో కొత్త దశ మొదలైంది. క్లిష్టమైన భౌగోళిక పరిస్థితుల్లో నిర్మించబడిన అద్భుత నిర్మాణ శైలికి నిదర్శనంగా ఈ కట్టడం నిలుస్తుంది. ప్రపంచంలోనే ఎత్తయిన రైలు వంతెన.. చీనాబ్ రైలు వంతెన. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు ఆర్చ్ వంతెనగా గుర్తింపు. భారతదేశంలోనే తొలి కేబుల్-స్టేయిడ్ రైలు వంతెన. అంజి బ్రిడ్జ్ భారతదేశపు మొట్టమొదటి కేబుల్ స్టేయిడ్ రైలు వంతెనగా నిలుస్తుంది. ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. ఏ కాలాని-కై-నా అనుకూలమైన రవాణా వ్యవస్థతో వందే భారత్ రైలు.. మాతా వైష్ణవి దేవి కట్రా - శ్రీనగర్ మధ్య నడవనుంది. ఈ నిర్మాణాలు దేశ గౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయి' అంటూ సీఎం చంద్రబాబు ట్విట్ చేశారు.

# అయ్యా మోడీ జీ..ప్రమోషన్ ఇవ్వండి

## కాశ్మీర్ సభలో ఒమర్ ఆసక్తికర వ్యాఖ్యలు

శ్రీనగర్ : జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా అంశాన్ని సీఎం ఒమర్ అబ్దుల్లా నేరుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీసమక్షంలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చీనాబ్ బ్రిడ్జి, కత్రా-శ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సహా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానమంత్రి శుక్రవారం నాడు ప్రారంభించారు. ఆయనతోపాటు- లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఒమర్ అబ్దుల్లా వేదికను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. జమ్మూకాశ్మీర్‌లో అన్ని రైల్వే ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల్లో ప్రధానమంత్రితో తాను వేదిక పంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మొదట అనంతనాగ్ రైల్వేస్టేషన్, ఆ తర్వాత బనిహాల్ రైల్వే టన్నెల్ ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నట్లు- చెప్పారు. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా అంశాన్ని ప్రస్తావిస్తూ ఎల్జీ మనోజ్ సిన్హా జూనియర్ స్థాయి నుంచి ప్రస్తుతం ఉన్నతస్థాయికి ప్రమోట్ అయ్యారని, తాను సీఎం స్థాయి నుంచి కేంద్రపాలిత ప్రాంతానికి సీఎంగా డిమోట్ అయ్యానని చమత్కరించారు. 2014లో కాత్రా రైల్వేస్టేషన్ ప్రారంభ మైనప్పుడు ఇదే నలుగురు వ్యక్తులు హాజరయ్యారని.. రైల్వే సహాయ మంత్రి మనోజ్ సిన్హా జమ్మూకాశ్మీర్ ఎల్జీగా ప్రమోట్ అయితే, తాను ఒక రాష్ట్రం సీఎం నుంచి యూటీకి సీఎంగా డిమోట్ అయ్యానని ఒమర్ అబ్దుల్లా అన్నారు. పరిస్థితులు ఇప్పుడు సాధారణ స్థితికి చేరిన విషయం అందరికీ తెలిసిందేనని, జమ్మూకాశ్మీర్‌కు త్వరలోనే ప్రధానమంత్రి తిరిగి రాష్ట్ర హోదా ఇస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

# బనకచర్లతో తెలంగాణకు అన్యాయం

## ఆమోదయోగ్యం కాదంటూకేంద్రానికి లేఖలు

## తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

హైదరాబాద్,జూన్ 6 : బనకచర్లతో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అంతర్రాష్ట్ర జలవిధానాలకు, జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, అపెక్స్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టు ఉందని ఆక్షేపించారు. ఈ ప్రాజెక్టను తెలంగాణ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని మరోమారు స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరం తెలుపుతూ కేంద్రమంత్రులు సీఆర్‌పాటిల్, నిర్మలా సీతారామన్‌కు లేఖలు రాశామని చెప్పారు. ఏపీ నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని.. వస్తే అన్ని నిబంధనలు పరిశీలిస్తామని పాటిల్ చెప్పారు. చట్టం ప్రకారం ముందుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఏపీ ఉల్లంఘనలను పూర్తిగా లేఖల్లో వివరించాం. చట్టవిరుద్ధంగా ఏపీకి కేంద్రం సహకరిస్తుందని అనుకోవట్లేదు. తెలంగాణకు అన్యాయం జరిగితే.. ఎంత వర-కై-నా పోరాడుతాం. తెలంగాణ నీటి హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తాం.. వెనక్కి తగ్గేదేలే. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కేంద్రాన్ని ఒప్పించాలి. కృష్ణాలో అన్యాయం జరుగుతుంటే పదేళ్లు భారాస సహకరించింది. ఉమ్మడి ఏపీలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 724 టీ-ఎంసీలు ఏపీకి వెళితే భారాస హయాంలో 1,254 టీ-ఎంసీలు తరలించారు. కాళేశ్వరానికి వృథా ఖర్చు చేయకుంటే కృష్ణా ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యేవి. తుమ్మిడిహట్టి దగ్గర కాకుండా.. మేడిగడ్డ వద్ద కట్టడం వల్ల రూ.68వేల కోట్లు- కాళేశ్వరం ప్రాజెక్టుకు అదనపు ఖర్చు అయింది. ఏపీకి 512 టీ-ఎంసీలు, తెలంగాణకు 299 టీ-ఎంసీలు చాలని సంతకం చేసింది భారాస ప్రభుత్వం కాదా? కృష్ణా నీళ్లలో అప్పుడు మోసం చేసి ఇప్పుడు భారాస నేతలు నాటకాలు ఆడుతున్నారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు.

# బనకచర్ల కోసం టెండర్ల ఆహ్వానం

## ఆర్థిక వనరుల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు

## త్వరగా అటవీ,పర్యావరణ అనుమతులు, డీపీఆర్ ఆమోదం

## ఉన్నతాధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు



అమరావతి,జూన్ 6 : త్వరలో పోలవరం - బనకచర్లకు టెండర్లు ఆహ్వానిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రాజెక్టు నిర్మాణం నేపథ్యంలో ఆర్థిక వనరుల సమీకరణ కోసం కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే ఏపీ ప్రతిపాదనలు పంపించిందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అటవీ - పర్యావరణ అనుమతులు, డీపీఆర్ ఆమోదం తదితర అంశాలన్నీ అనుకున్న సమయానికి జరగాలని జలవనరుల శాఖ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణకు సైతం సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. హైబ్రీడ్ యాన్యుటీ- విధానంలో పోలవరం - బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును చేపట్టాలని ఉన్నతాధికారులకు ఆయన వివరించారు. శుక్రవారం రాజధాని అమరావతిలోని సచివాలయంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడుతోపాటు- ఆ శాఖ ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. టెండర్లకు సంబంధించిన రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీతో డ్రాఫ్ట్ డాక్యుమెంట్ రూపొందించడం, సాంకేతిక నిపుణుల పర్యవేక్షణ అనంతరం టెండర్లు పిలవడం వంటి అంశాలన్నీ జూన్ మాసాంతానికి పూర్తి కావాలని ఆ శాఖ ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. జల హారతి కార్పొరేషన్ కింద పోలవరం - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుండగా.. దీని కోసం స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఇప్పటికే ఏర్పాటు- చేశామన్నారు.మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.81,900 కోట్ల వ్యయం అవుతుందన్నారు. అందులో 50 శాతం అంటే రూ.40,950 ఈఏపీ రుణంగా పొందాలని నిర్ణయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ గ్రాంట్‌గా 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు- సమకూర్చుకోవాలని.. రాష్ట్ర ప్రభుత్వ ఈక్విటీగా 10 శాతం నిధులు రూ.8,190 కోట్లు-.. హ్యామ్ విధానంలో మరో 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు- ఖర్చు చేస్తుందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి కావాలని ఆయన ఆదేశించారు.కృష్ణా - గోదావరి డెల్టాకు తక్షణమే నీరు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తుపాన్ల ముప్పు తప్పేలా పంట కాలం ముందుకు జరగాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. 365 రోజులు భూమి పచ్చగా ఉండేలా.. అందుకోసం 3 పంటలు నిరంతరం పండించేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. బుడమేరులో పూడిక తొలగించాలని.. ఆ క్రమంలో వాగులో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా పూడిక తీత, ముళ్ల కంపలు తొలగించాలని సూచించారు. శాస్త్రీయంగా వాటర్ ఆడిటింగ్ - వాటర్ మేనేజ్‌మెంట్ జరగాలన్నారు. పిజియో మీటర్లు, సెన్సర్లు కొనుగోలుకు రూ.30 కోట్లు- కేటాయిస్తున్నట్లు- ప్రకటించారు. భూగర్భ జలాలు పెంచడం, రిజర్వాయర్లు నింపడం, జల వనరుల సమర్థ వినియోగం జరిగేలా చూడాలన్నారు. ప్రధానంగా ఈ 3 అంశాలపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. భూగర్భ జలాల వివరాలతో బులి-టె-న్లు విడుదల చేయాల్సి ఉందని అన్నారు. సీలేరు నీటిని కృష్ణా డెల్టాకు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఇక హంద్రీ నీవా మెయిన్ కెనాల్ వైడనింగ్ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. వెలిగొండ స్టేజ్ వన్ పనులు 2026 జూన్ నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ఆర్థిక సాయం కోసం సాస్కిలో పెట్టండన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు ప్లంజ్ పూల్ మరమ్మతులకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఒక్క ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసినా.. ఆ నీటితో మూడునాలుగేళ్లు కరువొచ్చినా వాటర్ మేనేజ్‌మెంట్ జరగాలని ఆయన ఆకాంక్షించారు. క్రాప్ ప్యాట్రన్ మార్చి.. తడి- ఆరుతడి పంటల సాగుకు యాక్షన్ ఎ÷-లాన్ రూపొందించాలని ఆదేశించారు. జల సంరక్షణ కోసం వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు నిర్మించాలని అధికారులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేశారు.

# చినాబ్ వంతెన కశ్మీర్ పురోగతికి ప్రతిబింబం

## బ్రిటిషర్లు కూడా చేయలేని పనిని మోడీ చేసి చూపారన్న ఒమర్

శ్రీనగర్ : చినాబ్ వంతెన ప్రారంభోత్సవం జమ్మూకశ్మీర్ పురోగతికి ప్రతిబింబమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా.. కశ్మీర్‌లో అభివృద్ధిని ఆపలేరన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత తొలిసారి కశ్మీర్ లోయలో పర్యటించిన ప్రధాని.. ప్రపంచంలోనే ఎత్తైన బ్రిడ్జిగా నిలిచిన చినాబ్ వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ.. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పామని పునరుద్ఘాటించారు. మన పొరుగు దేశం పర్యాటకానికి, మానవత్వానికి వ్యతిరేకం. మన పర్యాటకాన్ని దెబ్బతీసి పేదల పొట్టగొట్టాలని చూస్తోంది. ఆదిల్ హుస్సేన్ గుర్రం మీద పర్యాటకులను తీసుకెళ్లే పోనీవాలా. తన కుటుంబాన్ని పోషించేందుకు కష్టపడే అతడు.. ఆ రోజు ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడాడు. అతడినీ ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో వెనక్కి తగ్గేది లేదు. పాక్ కుయుక్తులను భారత్ ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉంటుందన్నారు.. ఉగ్ర కుట్రలకు దీటుగా బదులిస్తున్నాం. కశ్మీర్‌లో పర్యాటకాన్ని ధ్వంసం చేయాలని, దేశంలో అల్లర్లు సృష్టించాలని పహల్గాంలో ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. అమాయక ప్రజల ప్రాణాలు పొట్టనబెట్టుకున్నారు. దానికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో మన శక్తి ఏంటో చూపించాం. సరిగ్గా నెల రోజుల క్రితం పొరుగు దేశంలోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేశాం. పాక్ నాయకత్వానికి నిద్ర లేకుండా చేశాం. ఎన్ని కుట్రలు పన్నినా కశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోలేరని మోదీ పునరుద్ఘాటించారు. ఈఫిల్ టవర్ కన్నా ఎత్తైన వంతెనను నిర్మించుకున్నాం. భారత ఇంజినీరింగ్ నైపుణ్యానికి చినాబ్ బ్రిడ్జ్ ఓ ప్రతీక. ఈ వంతెన నిర్మాణంతో ఈ ప్రాంతం పర్యాటక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ బ్రిడ్జ్ నిర్మాణంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా.. మాతా వైష్ణోదేవి ఆశీర్వాదంతో ఇది సాధ్యమైంది. ఈ రోజుతో భారత రైల్వే నెట్‌వర్క్‌తో కశ్మీర్ కూడా అనుసంధానమైంది. ఇక కశ్మీర్ నుంచి కన్యాకుమారి అనేది వాస్తవ రూపంలోకి వచ్చినట్లయ్యింది. ఈ రోజు కోసం అనేక తరాలు ఎదురుచూశాయి. సీఎం ఒమర్ అబ్దుల్లా కూడా 8వ తరగతి నుంచే ఈ ప్రాజెక్ట్ కోసం కలలు కన్నారు. ఇప్పుడు భాజపా ప్రభుత్వం దాన్ని నెరవేర్చిందని ప్రధాని మోదీ తెలిపారు.శతాబ్దాల కలను నెరవేరుస్తూ ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ బ్రిడ్జి చీనాబ్ రైల్ బ్రిడ్జిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నాడు ప్రారంభించారు. కట్‌డా నుంచి కాశ్మీర్‌కు వెళ్లే వందేభారత్ రైలుకు జెండా ఊపడం ద్వారా వంతెన అందుబాటులోకి వచ్చింది. బ్రిటిషర్ల కాలం నాటి ప్రణాళిక ఇన్నేళ్లకు కార్యరూపం దాల్చిందంటూ ప్రధాని మోదీపై కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రశంసలు కురిపించారు. బ్రిటిషర్లు చేయలేని పని మోదీ చేశారని ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో ఒమర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ -ట్రైన్ సర్వీస్ కోసం ఎందరో కలలు కన్నారని, బ్రిటిషర్లు ఆ పని చేయలేక పోయినప్పటికీ ప్రధాని దానిని పూర్తి చేశారన్నారు. ఇప్పుడు కాశ్మీర్ లోయకు యావద్దేశంతో అనుసంధానం జరిగిందని అన్నారు.

# ఆర్‌బిఐ రెపోరేటు తగ్గింపు ప్రకటన

## స్టాక్ మార్కెట్లో భారీ ఊపు

## గరిష్ట లాభాలను అందుకున్న షేర్లు

న్యూఢిల్లీ : ఆర్‌బిఐ రెపోరేటు తగ్గింపు ప్రకటనతో భారత స్టాక్ మార్కెట్లు బ్లాక్‌బస్టర్ ఫ్రైడేని చవిచూశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటు తగ్గింపుతో నిఫ్టీ 25,000 మార్క్ దాటింది. బ్యాంక్ నిఫ్టీ అయితే, ఏకంగా రికార్డు గరిష్ట స్థాయికి చేరుకుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఊహించిన దానికంటే ఎక్కువ రెపో రేటు తగ్గింపుతో పాటు నగదు నిల్వ నిష్పత్తి తగ్గింపుతో శుక్రవారం భారత బెంచ్‌మార్క్ సూచీలు మూడవ సెషన్‌లోనూ లాభాలు మూటగట్టుకున్నాయి. ఇక, నిఫ్టీ మూడు వారాల్లో ఉత్తమ ట్రేడ్ డే ను నమోదు చేసింది. శుక్రవారం వారాంతంలో మార్కెట్లు- ముగిసే సమయానికి సెన్సెక్స్ 746.95 పాయింట్లు- లేదా 0.92 శాతం పెరిగి 82,188.99 వద్ద ఉంది. నిఫ్టీ 252.15 పాయింట్లు- లేదా 1.02 శాతం పెరిగి 25,003.05 వద్ద ఉంది. ఇక, నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.2 శాతం పెరగగా, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.8 శాతం పెరిగాయి. ఇక, బిఎస్‌ఇ-లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ నిన్నటి రూ. 447.5 లక్షల కోట్ల నుండి రూ.451 లక్షల కోట్లకు పెరగడంతో పెట్టుబడిదారుల సంపద ఒక్కరోజులో రూ. 3.5 లక్షల కోట్లకు పైగా పెరిగింది. ఆర్‌బిఐ రెపో రేటును తగ్గించాలనే నిర్ణయం ద్రవ్యోల్బణం తగ్గిస్తుందని అంచనా వేయడం, హోం లోన్స్ ఇచ్చే బ్యాంకు షేర్లకు ఊతం వచ్చింది. దీంతో బ్యాంకింగ్ స్టాక్స్ తోపాటు రియాల్టీ ఇండెక్స్ 4 శాతం పెరిగింది. దీంతోపాటు-, బంగారు రుణాలకు సంబంధించి లోన్-టు-వాల్యూ నిష్పత్తి పరిమితిని 85శాతానికిపెంచుతామని ఆర్‌బిఐ చెప్పడంతో గోల్డ్ ఫైనాన్సింగ్ కంపెనీల షేర్లు 5 నుంచి 7 శాతం వరకూ పెరిగాయి. ఆర్బీఐ తాజా నిర్ణయం.. బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.2.5 లక్షల కోట్ల లిక్విడిటీ-ని ఇంజెక్ట్ చేయడానికి దోహదపడింది. ఆర్బీఐ.. ఈని దశలవారీగా 100 బేసిస్ పాయింట్లు- తగ్గించి 3శాతానికి తీసుకురావడంతో ఇది సాధ్యమైంది. తద్వారా బ్యాంకుల దగ్గర నగదు నిల్వలు పెరిగి మరిన్ని రుణాలిచ్చేందుకు వీలవుతుంది. ఫలితంగా మార్కెట్లోకి మనీ మరింతగా వస్తుంది. ఇలా ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ ఆర్బీఐ 9.5లక్షల కోట్ల డబ్బును వ్యవస్థలోకి తీసుకువచ్చింది. ఆర్బీఐ తాజా నిర్ణయాలతో నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 1.5 శాతం పెరిగి కొత్త రికార్డు గరిష్ట స్థాయి 56,695కి చేరుకుంది. ఆటో, మెటల్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ప్రైవేట్ బ్యాంక్ ఇండెక్స్‌లు ఒక్కొక్కటి 1 శాతానికి పైగా పెరిగాయి. మరోవైపు, మీడియా ఇండెక్స్ 1 శాతం తగ్గింది. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, యాక్సిస్ బ్యాంక్, మారుతి సుజుకి ఉన్నాయి. అయితే హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, భారత్ ఎలక్ట్రానిక్స్, టాటా స్టీల్, భారతి ఎయిర్-టెల్, సన్ ఫార్మా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ లో 110 కంటే ఎక్కువ స్టాక్‌లు వాటి 52 వారాల గరిష్ట స్థాయిలను తాకాయి. వీటిలో గోద్రేజ్ ఇండస్ట్రీస్, ముత్తూట్ ఫైనాన్స్, బజాజ్ హోల్డింగ్స్, మణప్పురం ఫైనాన్స్, మహారాష్ట్ర స్కూటర్స్, ఃఈ÷ృ ఇండియా, ఆ÷ఖ స్మాల్ ఫైనాన్స్, ఐఉఎఈ ఆఃఈ, ఐఉఎఈ బ్యాంక్, ఫోర్టిస్ హెల్త్‌కేర్, ÷ూఎ, ఆర అపోలో, వెల్‌స్పన్ కార్ప్, అబాట్ ఇండియా, అనుపమ్ రసాయన్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఆస్ట్రాజెనెకా ఫార్మా, సోలార్ ఇండస్ట్రీస్, లాయిడ్స్ మెటల్స్, మొదలైన స్టాక్స్ ఉన్నాయి.

# బాల కార్మికులను గుర్తించాలి

## అలాంటి వారు ఉంటే విముక్తి చేయాలి

## పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

విజయవాడ : బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్ చాంబర్లో శుక్రవారం కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై రూపొందించిన గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జిల్లా టాస్క్ పోర్స్ కమిటీ-సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, బాల కార్మిక వ్యతిరేక మాసం సందర్భంగా ఈనెల 30వ తేదీ వరకు కార్మిక, పోలీస్, స్వచ్ఛంద సంస్థలు ,రెవెన్యూ, శాఖల అధికారులు స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించాలన్నారు. బాల, కౌమార కార్మిక నిషేధం, నియంత్రణ చట్టం మేరకు 14 సంవత్సరాల లోపు బాలలను, 14 నుంచి 18 ఏళ్ల లోపు వయస్సు వారిని ప్రమాదకర పనుల్లో పెట్టడం నేరమన్నారు. బాలల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. బాలలను, కౌమార బాలలను, బాల కార్మికులుగా పనిచేస్తున్నట్లు- గుర్తిస్తే ఫోన్:100,1098, 1800 102 7222 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.

# కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్‌కు ఊరట

## ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు

బెంగళూరు : బెంగళూరు తొక్కిసలాటకు సంబంధించి కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్‌పై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు యాజమాన్యం, ఈవెంట్ ఆర్గనైజర్ డీఎన్ఏ ఎంటర్-టైన్‌మెంట్‌తో పాటు- కేఎస్‌సీఏపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో తమపై దాఖలైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ కేఎస్‌సీఏ న్యాయస్థానాన్ని ఆశ్రయించా.. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ ఇచ్చింది.ఐపీఎల్ 2025 ఛాంపియన్ గా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు- విజయోత్సవ ర్యాలీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటతో తమకు ఎలాంటి సంబంధం లేదని కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ వెల్లడించింది. ఇది కేవలం రాష్ట్ర ప్రభుత్వం, ఆర్సీబీ యాజమాన్యం, ఈవెంట్ నిర్వాహకుల తీరు వల్లే కొనసాగిందన్నారు.




# ప్రియదర్శితో మిత్రమండలి

టాలీవుడ్ నటుడు ప్రియదర్శి మరో కొత్త ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. గీతా ఆర్ట్స్ 2 బాధ్యతల నుంచి విరామం తీసుకున్న నిర్మాత బన్నీ వాస్, తన సొంత బ్యానర్ బన్నీ వాస్ వర్క్స్‌ని ప్రారంభించి, దానిలో మొదటి సినిమాగా ఒక కొత్త ఎంటర్‌టైనర్‌ను నిర్మించబోతున్నట్లు- ప్రకటించిన విషయం తెలిసిందే. మిత్రమండలి అంటూ ఈ సినిమాను తెరకెక్కించబోతుండగా.. బన్నీ వాసు ఈ సినిమాను సమర్పిస్తున్నారు. సప్త అశ్వ మీడియా వర్క్స్ మరియు వైరా ఎంటర్-టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ప్రియదర్శి కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ నిహారిక క కథానాయికగా నటించబోతుంది. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. కామెడీ ఎంటర్-టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాతో ఎస్ విజయేంద్ర దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. ఆర్ఆర్ ధృవన్ సంగీతం అందించబోతున్నాడు. ఈ సినిమా బ్యాండ్ ట్రూప్ నేపథ్యంలో రాబోతున్నట్లు తెలుస్తుంది.



# వైవాహిక బంధంలోకి నటుడు అఖిల్

## 8న అన్నపూర్ణలో వివాహ విందు

తన బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్‌బై చెప్పేశారు నటుడు అఖిల్ అక్కినేని. శుక్రవారం తెల్లవారుజామున ఆయన వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. తన ప్రియురాలు జైనబ్ రవ్జీతో ఆయన వివాహం వేడుకగా జరిగింది. హైదరాబాద్‌లోని నాగార్జున నివాసంలో జరిగిన ఈ వివాహ వేడుకకు కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు, చిరంజీవి కుటుంబం, రాజమౌళి తనయుడు కార్తికేయ, దర్శకుడు ప్రశాంత్ నీల్, నటుడు శర్వానంద్‌తోపాటు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. జూన్ 8న రిసెప్షన్ జరగనుంది. అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరగనున్న ఈ వివాహ విందుకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. దిల్లీకి చెందిన జైనబ్ థియేటర్ ఆర్టిస్ట్ మాత్రమే కాదు, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ కూడా. ఇండియాలోనే కాదు దుబాయ్, లండన్‌లోనూ ఆర్టిస్ట్‌గా ఆమె రాణించారు. రెండేళ్ల క్రితం అఖిల్‌తో మొదలైన పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల అంగీకారంతో ఒక్కటయ్యారు. జైనబ్ తండ్రి జుల్ఫీ రవ్జీ, నాగార్జున కుటుంబాల మధ్య కొన్నేళ్లుగా స్నేహబంధం ఉంది. అంతకుముందు అఖిల్ ఎంగేజ్మెంట్ జరిగినా పెళ్లి దగ్గర ఆగిపోయింది.

# అమితాబ్ సినిమాలే మన హీరోలను నిలబెట్టాయ్

## ఆనాటి తెలుగు రీమేక్‌లపై ఆర్జీవీ సంచలన కామెంట్స్

ఆర్జీవీ ఎప్పటికప్పుడు ఏదో ఒక సంచలన కామెంట్స్ చేస్తూనే ఉంటారు. అది ఎంత పెద్ద వివాదం అయినా ఆయన పెద్దగా పట్టించుకోరు. మరోసారి అలాంటి కామెంట్స్ చేశారు. తాజాగా ఆయన ఓ పాడ్ కాస్ట్ ప్రోగ్రామ్ లో పాల్గొన్నారు. ఇందులో మాట్లాడుతూ.. ఇప్పుడు బాలీవుడ్ ఇండస్ట్రీ పడిపోయింది. మన సినిమాలను వాళ్లు కాపీ కొడుతున్నారు. కానీ ఒకప్పుడు బిగ్ బీ సినిమాలే మన సౌత్‌కు స్ఫూర్తిగా ఉండేవి. అమితాబ్ బచ్చన్ సినిమాలను మన వాళ్లు కాపీ కొట్టేవారు. అప్పట్లో చిరంజీవి, రజినీకాంత్, ఎన్టీరామారావు, ఏఎన్నార్ బిగ్ బీ సినిమాలను రీమేక్ చేసేవాళ్లు. అలా చేయడం వల్లే ఇక్కడ హిట్లు కొట్టి స్టార్ హీరోలు అయ్యారు. బిగ్ బీ వల్లే మన వాళ్లు ఇక్కడ అభిమానులకు దేవుళ్లు అయ్యారు. కానీ 1990లో అమితాబ్ కొంత బ్రేక్ తీసుకోవడం వల్ల మనవాళ్లు అదే మాస్ సినిమాలు తీస్తూ వచ్చారు. చాలా వరకు బిగ్ బీ వల్లే మన సౌత్ లో సినిమా ఇండస్ట్రీక్రి ఆదరణ పెరిగింది. కానీ ఆ విషయాన్ని ఎవరూ ఒప్పుకోరు. ఇప్పుడు బాలీవుడ్ చాలా పడిపోయింది. మన సినిమాలు అక్కడ రీమేక్ అవుతూ మంచి హిట్ కొడుతున్నాయి. పరిస్థితి ఎప్పుడూ ఒకేలా ఉండదు. ఒక్కోసారి ఒక్కో ఇండస్ట్రీ టైమ్ నడుస్తుందని వ్యాఖ్యానించాడు. జంజీర్ మొదలు ముఖద్దర్ కా సికిందర్ వరకు అనేక సినిమాలు తెలుగులో రీమేక్ చేశారు.





# హరిహర వీరమల్లు మరోమారు వాయిదా

## అధికారికంగా ప్రకటించిన చిత్ర బృందం

పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తోన్న సరికొత్త చిత్రం 'హరిహర వీరమల్లు'. అనుకున్నట్‌ఉలగానే వాయిదా పడింది. ఇప్పటికే ఈ సినిమా పలుమార్లు వాయిదా పడిన విషయం తెలిసిందే. జూన్ 12న ఇది విడుదలవుతుందని భావించిన అభిమానులకు మరోసారి నిరాశ ఎదురైంది. 'హరిహర వీరమల్లు' మరోసారి వాయిదా పడినట్లు టీమ్ మరోఆరు అధికారికంగా ప్రకటించింది. అచంచలమైన ఓపిక, నమ్మకంతో 'హరిహర వీరమల్లు' సినిమాకు తోడుగా నిలిచిన అభిమానులు, శ్రేయోభిలాషులు, సినీ ప్రేమికులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. గతంలో ప్రకటించిన విధంగా జూన్ 12వ తేదీకి ఈ చిత్రాన్ని మీ ముందుకు తీసుకురావడానికి అవిశ్రాంత ప్రయత్నాలు చేస్తున్నాం. ఎంతో శ్రమించినప్పటికీ వివిధ కారణాల వల్ల ఆ రోజు సినిమాని విడుదల చేయలేకపోతున్నాం. కష్టమైనప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. పవన్ కల్యాణ్ ఇమేజ్‌ను దృష్టిలోఉంచుకుని దీనిని మరింత గొప్పగా తీర్చిదిద్దాలనేది మా ఆలోచన. ప్రతి ఫ్రేమ్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అద్భుతమైన చిత్రంగా మలిచే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నాం. అందుకే మేము మరికొంత సమయం తీసుకుంటున్నాం. మీ ఎదురుచూపులకు బహుమతిగా గొప్ప చిత్రాన్ని అందిస్తామని హామీ ఇస్తున్నాం అని టీమ్ ప్రకటించింది. సోషల్‌మీడియా వేదికగా జరిగే ప్రచారాలను ఏమాత్రం నమ్మవద్దని కోరింది. సినిమాకు సంబంధించిన విషయాలను తామే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పింది. అంతేకాకుండా త్వరలోనే ట్రైలర్ రిలీజ్ కానుందని.. కొత్త విడుదల తేదీని కూడా ప్రకటిస్తామని టీమ్ వెల్లడించింది. హిస్టారికల్ యాక్షన్ మూవీగా ఈ సినిమా సిద్ధమవుతోంది. నిధి అగర్వాల్ కథానాయిక. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే కథ ఇది. కీరవాణి స్వరాలు అందిస్తున్నారు. రెండు భాగాల్లో దీనిని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.




# రామాయణ్ కోసం కష్టపడుతున్న రణ్‌బీర్

యానిమల్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న బాలీవుడ్ స్టార్ రణ్‌బీర్ కపూర్ తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ 'రామాయణ్' కోసం సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. దంగల్ దర్శకుడు నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కోసం రణబీర్ ఇప్పటికే చాలా కష్టపడుతున్నట్లు- తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో రణ్‌బీర్ రాముడి పాత్రను పోషిస్తున్న విషయం తెలిసిందే. దీనికోసం రణ్‌బీర్ క్లీన్ షేవ్‌తో దర్శనమిచ్చాడు. సంజయ్ లీలా భన్సాలీ 'లవ్ అండ్ వార్' సినిమా కోసం మీసాలతో కనిపించిన రణ్‌బీర్ తాజాగా రామాయణ్ కోసం క్లీన్ షేవ్‌లో కనిపించడంతో ప్రస్తుతం ఇందుకు సంబంధించిన లుక్ వైరల్‌గా మారింది. ఈ సినిమాలో సౌత్ స్టార్ యష్ రావణుడుగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్నట్లు- సమాచారం. ప్రస్తుతం ముంబైలోని ఫిలింసిటీలో 'రామాయణ్' కీలక సన్నివేశాల షూటింగ్ జరుగుతున్నట్లు- తెలుస్తుంది. ఈ సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయనున్నట్లు- చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. మొదటి భాగం 2026 దీపావళికి, రెండో భాగం 2027 దీపావళికి విడుదల చేయాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో సన్నీ డియోల్ హనుమాన్‌గా, లారా దత్తా -కై-కేయిగా, అరుణ్ గోవిల్ దశరథుడిగా కనిపించనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. అలాగే, కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో నటించనున్నట్లు- సమాచారం.



# బాలీవుడ్‌లో మారుతున్న ట్రెండ్

## హవా చాటుతున్న సౌత్ డైరెక్టర్లు

బాలీవుడ్ ఇండస్ట్రీ తీవ్ర సంక్షోభంలో ఉంది. పెద్ద హిట్ వచ్చి చాలా రోజులు అవుతోంది. ఇక స్టార్ హీరోలు భారీ హిట్ కొట్టి ఏళ్లు గడుస్తోంది. బాలీవుడ్ నుంచి బలమైన సినిమాలు రాలేకపోతున్నాయి. ఈ క్రమంలో సౌత్ సినిమాలు బాలీవుడ్‌ను దున్నేస్తున్నాయి. దీంతో బాలీవుడ్ హీరోలు సౌత్ డైరెక్టర్లతో సినిమాలు చేసేందుకు మంతనాలు జరుపుతున్నారు. ఇప్పటికే షారుక్ ఖాన్ అట్లీతో మూవీ చేసి భారీ హిట్ అందుకున్నాడు. మొన్ననే సన్నీడియోల్ కూడా తెలుగు డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో మూవీ చేసి హిట్ అందుకున్నాడు. రణ్ బీర్ కపూర్‌తో సందీప్ రెడ్డి వంగా మూవీ చేసి భారీ హిట్ ఇచ్చాడు. ఇలా సౌత్ డైరెక్టర్లు మంచి హిట్స్ ఇస్తుండటంతో బాలీవుడ్ హీరోలు సౌత్ వైపు చూస్తున్నారు. మంచి హిట్ డైరెక్టర్లను పట్టేసి మూవీలు చేస్తున్నారు. తాజాగా అమీర్ ఖాన్ కూడా లోకేష్ కనగరాజ్ తో మూవీ చేస్తున్నట్టు- ప్రకటించాడు. సల్మాన్ ఖాన్ కూడా తెలుగు డైరెక్టర్ తో మంతనాలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. అమీర్ ఖాన్ తో వంశీ పైడిపల్లి సినిమా అంటూ మొన్నటి దాకా వార్తలు వచ్చాయి. హృతిక్ రోషన్ కూడా సౌత్ డైరెక్టర్ తో తన తర్వాత సినిమా ఉంటుందని సమాచారం అందుతోంది. ఇలా బాలీవుడ్ హీరోలు అందరూ సౌత్ డైరెక్టర్ల వైపే చూస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com